12-11Pg1exHMNWJQE.qxd:12-11Pg1exHMNWJQE.qxd 01/01/01 10:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 284 పేజీలు: 12 వెల: 6.50

జార్ఖండ్ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం

పుతిన్, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకోలేదు: రష్యా

9లో

## త్వరలోనే మహిళలకు 'ఉచిత బస్సు'
### -ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ.నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు.

మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తుందని చెప్పారు. మహిళా శిశుసంక్షేమ శాఖకు ఈఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటా యించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులుకేటాయిస్తామని మంత్రి చెప్పారు.


సోమవారం అసెంబ్లీలో బడ్జెట్‌ను సమర్పిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

# సంక్షేమానికి పెద్దపీట

## 2024-25 (4 నెలలు) వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- మొత్తం పద్దు: 2,94,427.25 కోట్లు
- రెవెన్యూ వ్యయం అంచనా: రూ. 2,35,916 కోట్లు
- మూలధన వ్యయం అంచనా: రూ. 32,712.84 కోట్లు
- రెవెన్యూ లోటు: 34,743.38 కోట్లు ద్రవ్య లోటు : 68,742.65 కోట్లు
- హాజరుకాని విపక్ష వైసిపి సభ్యులు

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడడంతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంతో వార్షిక బడ్జెట్‌కు రూపకల్పన చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.సంపదను సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం పరిమితికి మించి అప్పులు చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. రాబోయే పాతికేళ్ల ఆదాయాన్ని తగ్గించిందని చెప్పారు. గత ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన విధానాల కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంగా 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు.

బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమైయ్యాయి. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2.94లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరంలో మిగి లిన నాలుగు నెలల కాలానికి బడ్జెట్‌ను ఆయన ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఉందని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌శాసన సభలో ప్రవేశపెట్టారు. మొత్తంరూ.2.94లక్షల కోట్లతో పద్దు సమర్పించారు. ఇందులో రెవెన్యూ వ్యయాన్ని 2లక్షల34 వేలకోట్లుగా, మూలధన వ్యయాన్ని 32 వేల 712 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూలోటు 34 వేల 743 కోట్లు, ద్రవ్యలోటు 68 వేల 743 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేశారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి జీఎస్‌డిపిలో రెవెన్యూలోటు 4.19 శాతం, ద్రవ్యలోటు 2.12 శాతంగా ఉండొచ్చని వివరించారు.

స్వామి వివేకానందుడి స్ఫూర్తిదాయకమైన మాటలతో తన ప్రసంగాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు. మనం ఎలా ఉన్నామో దానికి మనమే బాధ్యులం. మనం ఎలా ఉండాలనుకున్నా అలా మనల్ని మనం తయారుచేసుకునే శక్తి మనకుంది. మనం ఇప్పుడు ఉన్నది మన గత చర్యల ఫలితమైతే, భవిష్యత్తులో మనం ఏమి కావాలనుకుంటున్నామో అది మన ప్రస్తుత చర్యల ద్వారా ఖచ్చితంగా నిర్ణయించబడుతుంది. కాబట్టి ఎలా నడుచుకోవాలో మనం తెలుసుకోవాలి." ఈ మాటలతో ఆయన బడ్జెట్‌ను గౌరవసభ ఆమోదం కోసం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది.

**బడ్జెట్ కేటాయింపు ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి.**

రంగాల వారీగా చూస్తే ఉన్నత విద్యకు 2వేల 326 కోట్లు, ఆరోగ్యరంగానికి 18 వేల 421 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. పద్దులో సంక్షేమానికి, అందులో బీసీల సంక్షేమానికి అత్యధికంగా 39వేల7కోట్లు కేటాయించారు. ఎస్సీ సంక్షేమానికి 18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 7వేల 557 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 4 వేల 376 కోట్లు ప్రతిపాదించారు. మహిళా శిశుసంక్షేమ శాఖకు 4వేల285 కోట్లు దక్కాయి. ఇక కీలకమైన పాఠశాల విద్యాశాఖకు తగిన ప్రాధాన్యం ఇచ్చారు. పాఠశాల విద్యాశాఖకు 29 వేల 909 కోట్లు, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధికల్పనకు కీలకమైన నైపుణ్యాభివృద్ధి శాఖకు 12 వందల 15 కోట్లు కేటాయించారు.

సంక్షేమంతోపాటు అభివృద్ధినీ సమతూకం చేస్తూ బడ్జెట్ రూపొందించారు. జలవనరుల శాఖకు 16 వేల 705 కోట్లు ప్రకటించారు. పట్టణాభివృద్ధికి 11 వేల 490 కోట్లు, గృహ నిర్మాణానికి 4 వేల12 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 3 వేల 127 కోట్లు ప్రతిపాదించారు. ఇంధనరంగానికి 8 వేల 207 కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు 9 వేల 554 కేటాయించారు. పర్యావరణ అటవీశాఖకు 687 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు 322 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పోలీసు శాఖకు 8వేల 495 కోట్లు దక్కాయి. కూటమి ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చి ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తీర్చుకుంటామంటూ బడ్జెట్ ప్రసంగాన్ని

>>2


బడ్జెట్ పత్రాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

| వివిధ రంగాలకు కేటాయింపులు (రూ. కోట్లలో) | |
|---|---|
| ఉన్నత విద్య | 2,326 |
| ఆరోగ్యం | 18,421 |
| గ్రామీణాభివృద్ధి | 16,739 |
| పాఠశాల విద్య | 29,909 |
| నైపుణ్యాభివృద్ధి | 1,215 |
| బిసి సంక్షేమం | 39,007 |
| ఎస్సీ సంక్షేమం | 18,497 |
| ఎస్టీ సంక్షేమం | 7,557 |
| మైనార్టీ సంక్షేమం | 4,376 |
| మహిళా శిశు సంక్షేమం | 4,285 |


సోమవారం కొత్త సిజెఐ సంజీవ్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## జస్టిస్ సంజీవ్ ఖన్నా కొత్త సిజెఐగా ప్రమాణం

సుప్రీం కోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

2025 మే 13దాకా పదవీకాలం

ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, మాజీ సిజెఐ చంద్రచూడ్ హాజరు

గతంలో అనేక కీలక తీర్పులు వెలువరించిన బెంచ్‌లలో పని చేసిన జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్ సుప్రీం జడ్జి సంజీవ్‌ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారంచేసారు. దేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనచేత ప్రమాణంచేయించారు. రాష్ట్రపతి భవన్‌లో అతికొద్దిమంది ప్రముఖులు హాజరయిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్; కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్; మాజీ చీఫ్‌జస్టిస్ జెఎస్ ఖేహార్ తదితరులు హాజరయ్యారు. వారితో పాటుగా పదవీ విరమణ చేసిన

>>2

## సాగుకు భారీ కేటాయింపులు

### రూ. 43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ సమర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు

రాయితీ విత్తనాలకు రూ. 240 కోట్లు

ఎరువుల సరఫరాలకు రూ. 40 కోట్లు

వడ్డీలేని రుణాలు రూ. 628 కోట్లు


సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యంత ఆధునీక సదుపాయాలు,మౌలిక వసతులతో వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా తీర్చిదిద్దుతామని, వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధిస్తామన్నారు.రాష్ట్ర అభ్యున్నతికి సహకరించే వ్యవసాయాన్ని అత్యంత ప్రాధాన్యత రంగంగా గుర్తించి అభివృద్ధి చేసారు. అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం వ్యవసాయశాఖ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 62శాతం జనాభా వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉందని, గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హయాంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూసార పరీక్షలకు తిరిగి ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రైతుల ఆర్థికాభివృద్ధికోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఆరుగాలం ఇంటిల్లి పాది శ్రమించి ఈ ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతన్నకు మనసావాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేసుకుంటున్నా అంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సందర్భంగా అచ్చెన్ననాయుడు మంత్రి మాట్లాడారు.

రైతే రాజు కావాలని నిరంతరం ఆలోచించే, అందుకోసం నిరంతరం ప్రయత్నించే వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అచ్చెన్నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. వార్షిక బడ్జెట్‌తో పాటు రూ. 43,402 కోట్లతో ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రసంగించిన అచ్చెన్నాయుడు.. ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నెముకగా పేర్కొన్నారు. రైతు అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తామని ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని.. రైతులకు ఆధునిక పనిముట్లు, రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తామని మంత్రి అచ్చెన్న తెలిపారు.

>>2

## మైనారిటీ సంక్షేమానికి కట్టుబడిఉన్నాం
### మంత్రులు ఫరూక్, సత్యకుమార్ యాదవ్

**విజయవాడ నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. మైనార్టీల అభివృద్ధికి భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన మార్గంలో మనం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్‌డీ ఫరూక్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రత్న అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగం మరియు మైనార్టీ సంక్షేమానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.

ముస్లింల అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుల్హన్, రంజాన్ తోఫా తదితరమైన పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉర్దూను సెకండ్ లాంగ్వేజ్‌గా గుర్తించి, రోషిణీ పథకం క్రింద ఉర్దూ పాఠశాలలను ఎక్కువగా స్థాపించారన్నారు.రాబోయే రోజుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృ

>>2

## అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులు వాయిదా

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం వెంటనే వాయిదా పడ్డాయి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2024-2025 సంవత్సరాలకు గాను రూ.2.94 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టారు. అనంతరం వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రూ. 43,402 కోట్ల బడ్జెట్‌ను అసెంబ్లీలోనే ప్రవేశ పెట్టి, ఎన్డీయే ప్రభుత్వం.. రైతులకు, వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పుకొచ్చారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. రేపు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి కూటమి శాసనసభాపక్ష సమావేశం కానున్నారు.

# సంపద సృష్టికి ప్రణాళికలు

### అవకాశాల కల్పనతో సంపద సృష్టి: సిఎం చంద్రబాబు

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం


సోమవారం సచివాలయంలో టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పారిశ్రామిక దిగ్గజాలతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యం అవుతుందని.. తద్వారా వచ్చిన సంపదను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని సిఎం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని.. నేడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అసవరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని సిఎం తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సచివాలయంలో పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. విజన్ 2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విజన్

>>2


సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశం దృశ్యం

## జగన్ అసెంబ్లీకి రావాల్సిందే

### రాకపోతే చట్టప్రకారం చర్యలు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ.నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరించి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్ ఇస్తే కట్ చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే.

ఈ అంశంపై బిఎసి మీటింగ్‌లో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.

>>2



సోమవారం బడ్జెట్ సమర్పించే ముందు పూజలు చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



వ్యవసాయం బడ్జెట్‌ను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

# సంక్షేమానికి పెద్దపీట

పయ్యావుల ముగించారు. గత ప్రభుత్వ హయాంలో యువత గంజాయి వాడకం విపరీతంగా పెరిగిందన్నారు. మాదక ద్రవ్యాలు,పొగాకు వాడకుండా ఉండేందుకు విద్యార్థుల్లో,యువతలో అవగాహన పెంచే సమగ్ర కార్యక్రమాలల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు ఉన్నత విద్యాసంస్థలలో 3,172 యూనిట్‌లకుమ శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12 వ తరగతివిద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సభ ముందు ఉంచారు.ఇక శాసనమండలిలో బడ్జెట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు.శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రెండుసార్లు ఆమోదింపజేసుకొని నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న కాలం నాలుగు నెలలో. ప్రస్తుత ప్రభుత్వానికి తాను అనుకున్న లక్ష్యాలు సాధించే క్రమంలో డిసెంబర్ నుంచి మార్చి నెలాఖరు వరకు తొలి అడుగులు వేసేందుకే ఈ బడ్జెట్ ఆస్కారం కల్పిస్తుంది పూర్తిస్థాయిలో తన లక్ష్యాలకు అనుగుణంగా అడుగులు వేసేందుకు 2025-26 బడ్జెట్‌ను మాత్రమే లక్ష్యంగా ఎంచుకుందని ఆర్థికశాఖ అధికారులు ప్రభుత్వంలోని కీలక నేతలు చెబుతున్నారు. రహదారులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించనున్నారు. రాజధాని పనులకు భారీ కేటాయింపులు ఉంటాయి. ఇప్పటికే రాజధానికి అవసరమైన ఆర్థిక సాయానికి అనుమతులు లభించాయి. పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తున్నారని తెలిసింది. పోలవరానికి ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.6000 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆంగీకరించింది. మరో 5 సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి రంగానికి కేటాయింపులు ఎక్కువగానే ఉంటాయని సమాచారం . మరోవైపు సంక్షేమశాఖలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. ఇప్పటికే పింఛన్ల మొత్తం పెంచారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. కేంద్రం నుంచి వీలైనంత మేర ఎక్కువ నిధులను రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సాయంతో చేపట్టే 60 పథకాలకు నిధులు సాధించి వాటికి రాష్ట్రప్రభుత్వ వాటా నిధులను జతచేసి రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది.

కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి రూ.18వేల కోట్ల వరకు సాధించేందుకు ఏర్పాట్లు చేశారు .వాటికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా కలిపితే రూ.25వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు వీలుంటుంది. వీటికీ బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కనుంది. జగన్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రూ.286389.72 కోట్లకు ప్రతిపాదించారు. అందులో తొలి నాలుగు నెలలకు అంటే జులై వరకు రూ.109052.34 కోట్లకు ఆమోదం తీసుకున్నారు.ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఆగస్టు నుంచి నవంబరుతో ముగిసే 8 నెలల కాలానికి రూ.239025.31 కోట్లకు ఆమోదం పొందారు. ఇందులో మొదటి ఆరు నెలల్లోనే అధికారిక లెక్కల ప్రకారం రూ.127637.19 కోట్లు ఖర్చుచేశారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి రూ.2.05 లక్షల కోట్లని ఆశిస్తే తొలి ఆరునెలల్లో వచ్చింది రూ.68463 కోట్లు మాత్రమే . ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలలు గడిచిపోయాయి. ఈ ఏడు నెలల వాస్తవ ఖర్చు, మిగిలిన ఐదు నెలల అంచనాలు కలిపి బడ్జెట్ రూపొందించాల్సి ఉంది.. శాసనసభలో ఆర్థిక ప్రణాళిక ప్రవేశపెట్టి,మంత్రి పయ్యావుల కేశవ్ వివరణాత్మక ప్రసంగం చేస్తున్నప్పుడు సీఎం చంద్రబాబు అందుకు అనుగుణంగా ప్రసంగ పాఠాన్ని పరిశీలించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆర్థిక మంత్రితో ఆయన ప్రసంగం అనంతరం పక్కనే కూర్చుని పలు అంశాల గురించి ఆరా తీసారు. వ్యవసాయ బడ్జెట్‌పై మంత్రి ప్రసంగం ముగిసిన వెంటనే సభను రెండు రోజుల పాటు వాయిదా వేసారు. తొలి రోజు బడ్జెట్‌పై జరిగిన అసెంబ్లీ సమావేశానికి వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరు కాలేదు.

# జగన్ అసెంబ్లీకి రావాల్సిందే

**ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు :**

జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతారయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్ పై అధ్యయనం చేసి సభలో చర్చించాలన్నారు. దీనిపై ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు తమ వెంట అనుచరుల్నిఅసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని అన్నారు. అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినా భోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టారా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టామన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు. తనకు ఫిర్యాదులు ఎందుకొచ్చాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాంట్రాక్టర్‌పై సభాపతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చ జరపడం సభ్యుల బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. చీఫ్ విప్, విప్‌లను రేపు ఖరారు చేస్తామని చంద్రబాబు తెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జనసేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. కనీసం 15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బిజెపి పక్ష నేత విష్ణు కుమార్ రాజు ఆకాంక్షించారు.

# సాగుకు భారీ కేటాయింపులు

వడ్డీ లేని రుణాలు, భూసార పరీక్షలకు ప్రాధాన్యమిస్తామని అచ్చెన్న చెప్పారు. రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో భూసార పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అలాగే మట్టి నమూనాల కోసం ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ వేదిక వ్యవసాయ మంత్రి ప్రకటించారు. సాగుకు సూక్ష్మ పోషకాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం.. వ్యవసాయ రంగానికి నిర్దిష్ట ప్రణాళిక అవసరం అన్నారు మంత్రి. పెట్టుబడి సాయం పెంచి నెల రోజుల్లోనే అందించామని చెప్పారు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధే.. లక్ష్యంగా వ్యవసాయ బడ్జెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. వ్యవసాయం ఆధారంగా 62 మంది జీవిస్తున్నారని.. 2047 టార్గెట్‌తో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌ను సమావేశంలో ప్రవేశపెట్టే ముందు అచ్చెన్న సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లను కలుసుకున్నారు,దస్త్రంలోని అంశాలను వారికి వివరించారు.

## కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,నవంబరు 11,ప్రభాతవార్త :** 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను మండల ఛైర్మన్ మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సంక్షేమానికి పెద్దపీట వేశాలా రూపొందించిన విషయాలను మంత్రి తెలియజేశారు. బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూపకల్పన చేసినట్లు మంత్రి చదివారు. గంట పాటు కొనసాగిన ప్రసంగంలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా నిధులు కేటాయింపు జరిగినట్లు వివరించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశపెడుతూ అన్నదాతలను ఆదుకునే దిశగా గతంలో ఎన్నడూ లేనట్టుగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేసినట్లు మంత్రి ప్రసంగంలో చదివి వినిపించారు.

## 2024-25 ఆర్థిక ప్రణాళికకు కేబినెట్ ఆమోదం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శాసనసభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 2024-25 వార్షిక బడ్జెట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ ముగిసింది. అనంతరం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అంతకుముందు గుంటూరు జిల్లాలోని వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు నాయుడు నాయుడు నివాళి అర్పించారు. మంత్రులు నారా లోకేశ్, పార్థసారథి, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, సవిత, టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళి అర్పించారు. రాజధాని అమరావతి రైతులను నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. అమరావతి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారంటూ రైతులను అభినందించారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉంటుందని తెలుగుదేశం నేతలు తెలిపారు. ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్ చేశారు.

# మైనారిటీ సంక్షేమానికి కట్టుబడిఉన్నాం



అబుల్ కలాం ఆజాద్ జయంత్రి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి ఫరూక్

ద్ధికి, విద్యా పరంగా సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యా రంగంలో దేశానికి అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలు, చేసిన సేవలు మరచిపోలే మన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన త్యాగాలు ఫలితమే మనం స్వేచ్ఛగా ఊపిరి తీసుకోగలుగుతున్నామన్నారు.. అలాంటి మహనీయుని సేవలు అద్వితీయమని వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి ఆయన చూపిన బాటలో పయనించడమేనన్నారు. దేశంలో పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. మైనార్టీల్లోని పేదలకు మరింత చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ఆలోచించే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అని అన్నారు. భారత దేశంలో ముస్లిం మైనార్టీ హక్కుల కోసం పనిచేసిన వ్యక్తి, దేశానికి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అవిరళ కృషి చేసిన వ్యక్తి ఆజాద్ అని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తొలుత ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా ముస్తాక్ అహ్మద్, నాయకులు, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్షవర్ధన్, కమిషనర్ సిహెచ్. శ్రీధర్, మైనార్టీ వర్గాల మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సిజెఐగా ప్రమాణం

జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. అయితే సంజీవ్‌ఖన్నాకు 2025 మే 13వ తేదీవరకూ మాత్రమే పదవీకాలం ఉంది. అంటే కేవలం ఆరునెలలపైచిలుకు కాలానికిమాత్రమే ఆయన ప్రధాన న్యాయ మూర్తిగా వ్యవహరిస్తారు. సుప్రీంకోర్టులో అనేకకీలక తీర్పులు వెలువరించిన బెంచ్‌లపై న్యాయమూర్తిగా కూడా పనిచేసారు. ఎలక్టోరల్ బాండ్లు, 370వ అధికరణం రద్దు వంటివి వాటిలో కొన్ని మాత్రమే. ఆదివారం పదవీవిరమణచేసిన జస్టిస్ డివై చంద్రచూడ్ స్థానంలో ఆయన పదోన్నతిపై నియమితులయ్యారు. గతనెల 17వ తేదీనే చంద్రచూడ్ ఆనాడు సంజీవ్‌ఖన్నాపేరును ప్రభుత్వానికి సిఫారసుచేసారు. సోమవారం నుంచే ఆయన తన పదవీబాధ్యతలను ప్రారంభించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఆయన అభివందనాలు తెలిపారు. కోర్టురూమ్ హాలులో ఆయన్ను అభినందించేందుకు ఇతర న్యాయమూర్తులతో పాటు సీనియర్ న్యాయవాదులు, బార్‌కౌన్సిల్, బార్ అసోసియేషన్ సభ్యులు అనేకమంది వచ్చారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మాట్లాడుతూ ఆయన పదవీకాలం సంతృప్తికరంగా సాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఒకరోజుకు సంబంధించి లిస్ట్ అవుతున్న కేసుల విషయమై బార్ ప్రతినిధి ఒకరు లేవనెత్తగా సిజెఐమాట్లాడుతూ తనదృష్టికిసైతం వచ్చిందని, కచ్చితంగా పరిశీలనచేసి న్యాయం చేస్తానన్నారు.

బార్‌కౌన్సిల్‌లో జస్టిస్ ఖన్నా 1983లో ఎన్‌రోల్ అయ్యారు. ఢిల్లీ జిల్లాకోర్టుల్లోప్రాక్టీసు అనంతరం హైకోర్టు, ట్రిబ్యునళ్ల కేసులకు కూడా హాజరయ్యారు. రాజ్యాంగ న్యాయసూత్రాలు, ప్రత్యక్ష పన్నులు, మధ్యవర్తిత్వం, వాణిజ్యపరమైన కేసులు, కంపెనీ లా, భూసంబంధిత చట్టాలపై ఆయన ఎక్కువ కేసులు వాదించారు. అలాగే వాతావరణ కాలుష్య చట్టాలు, వైద్య నిర్లక్ష్యానికి సంబంధించిన కేసుల్లోను న్యాయవాదిగా వ్యవహరించారు. ఢిల్లీహైకోర్టులో అదనపు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా అనేక క్రిమినల్‌కేసులు వాదించారు. కొన్ని కేసులకు కోర్టు నియమించిన అమికస్ క్యూరీగా కూడా పనిచేసారు. ఆదాయపు పన్నుశాఖకు ఢిల్లీ హైకోర్టులో సీనియర్ స్థాయీ సంఘ కౌన్సెల్‌గాపనిచేసారు. 2004లో నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ సివిల్‌కేసులకు స్థాయిసంఘ ప్రతినిధిగా వ్యవహరించారు. ఢిల్లీహైకోర్టుకు అదనపు జడ్జిగా 2005లో పనిచేసారు. ఆ తర్వాత పర్మనెంట్ న్యాయమూర్తి అయ్యారు. ఢిల్లీ జుడిషియల్ అకాడమీ, ఢిల్లీ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం, జిల్లా కోర్టు మధ్యవర్తిత్వ కేంద్రాల్లో అనేక కేసుల్లో వాదించారు. జస్టిస్ ఖన్నా సర్వోన్నత న్యాయ స్థానంలో కూడా అనేక కీలక తీర్పులు వెలువరించారు. అరవింద్‌కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్‌మంజూరులో ఆయన జారీచేసిన ఉత్తర్వులు సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు కూడా హర్షం ప్రకటించారు. 1960 మే 14వ తేదీ జన్మించిన ఖన్నా ఢిల్లీయూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో చదివారు. పట్టభద్రుడయిన తర్వాత బార్ కౌన్సిల్ ఢిల్లీలో 1983లో ఎన్‌రోల్ అయ్యారు. సుప్రీంకోర్టుకు ఆనాడు జస్టిస్ రంజన్‌గగోయ్ సిఫారసులతో న్యాయమూఐర్తిగా 2019లో నియమితులయ్యారు. అలాగే ఖన్నా మొత్తం 117 తీర్పులు వెలువరించారు. 456 బెంచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించారు. క్రిమినల్‌కేసుల్లోనే ఎక్కువ తీర్పులు ఇచ్చారు.

# సంపద సృష్టికి ప్రణాళికలు

2047పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్‌గా సిఎం చంద్రబాబు, కో ఛైర్మన్‌గా టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఉన్నారు. సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రులు టిజి భరత్, నారా లోకేష్, బిసి జనార్ధన్‌రెడ్డి,కొండపల్లి శ్రీనివాస్, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు హాజరయ్యారు. విజన్ 2047పై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను చంద్రబాబు వారితో పంచుకున్నారు. వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తమ పాలసీలపై తన ఆలోచనలు, అనుభవాలు చెప్పారు. 'ఇప్పుడు టెక్నాలజీ మరింత అడ్వాన్స్‌గా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయి. ఏపిలో సహజ వనరులు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, హైవేలు, ఎయిర్ పోర్టులు ఉన్నాయి.

కొత్త ఆవిష్కరణలకు, కొత్త ఆలోచనలకు మేం వేదికగా ఉండాలి అనుకుంటున్నాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాం....ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం" అని సిఎం అన్నారు. నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో పని చేశామని....నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుడులుకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని...వీటికి తోడు బెస్ట్ పాలసీలు కూడా ప్రకటించామని సిఎం తెలిపారు. వీటి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జిఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జి.ఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్, టీవీఎస్ కంపెనీ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమల్ గ్రూప్ ఛైర్మన్ అజయ్ పిరమల్, రెడ్డీ ల్యాబరేటరీస్ ఛైర్మన్ సతీష్ రెడ్డితో పాటు పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 11/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 934390
2nd Prize Rs.7000/- 73948
3rd Prize Rs.3500/-
13672 26084 32606 41388 50622
61697 65735 72322 72947 89936
4th Prize Rs.200/-
1424 1658 1891 2972 3941
4011 4205 7996 8147 8575
5th Prize Rs.100/-
1794 1799 2304 3298 4816
6503 6840 8458 8774 9188
6th Prize Rs.50/-
0091 2058 3495 4854 6590 8661
0125 2226 3585 4864 6766 8812
0172 2342 3602 4969 6931 8867
0656 2423 3636 5159 6945 9062
0699 2443 3854 5197 7058 9157
0784 2494 3880 5203 7290 9225
0893 2568 3922 5349 7363 9291
0994 2576 3937 5427 7416 9296
1084 2608 4012 5435 7465 9311
1088 2685 4305 5455 7729 9320
1224 2763 4393 5717 7738 9322
1453 2798 4419 5897 7967 9517
1663 2906 4467 5952 8104 9539
1682 3217 4643 6101 8195 9824
1803 3236 4661 6129 8276 9945
1839 3386 4696 6423 8306
2030 3393 4850 6449 8652

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 383902
2nd Prize Rs.7000/- 16769
3rd Prize Rs.3500/-
30405 34717 35170 64161 71033
74271 75977 84876 88765 95956
4th Prize Rs.200/-
2586 2950 2985 3357 3519
3946 5934 7603 7749 9692
5th Prize Rs.100/-
0051 3030 4258 5615 5999
6577 6724 7205 7803 8231
6th Prize Rs.50/-
0298 2668 4016 5842 6896 8418
0635 2848 4074 5911 6903 8469
0745 2925 4152 5933 6921 8481
0917 3008 4253 5969 6961 8592
1207 3084 4296 6140 7163 8635
1418 3151 4377 6279 7236 8659
1437 3156 4850 6379 7314 8948
1480 3256 4921 6427 7588 8974
1542 3347 5051 6430 7632 8981
1713 3416 5169 6461 7659 9095
1881 3528 5193 6527 7762 9211
1931 3582 5251 6590 7771 9387
2035 3595 5299 6631 7795 9399
2069 3754 5470 6640 8072 9729
2163 3920 5542 6660 8193 9784
2457 3998 5549 6822 8304
2488 4002 5811 6867 8402

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 675716
2nd Prize Rs.7000/- 08635
3rd Prize Rs.3500/-
06880 10196 12434 56316 63696
66756 77523 88712 94365 97443
4th Prize Rs.200/-
0177 0303 4004 6030 6188
6835 7215 7339 7959 8933
5th Prize Rs.100/-
1344 1799 3427 3644 3838
5272 5372 8489 8688 8965
6th Prize Rs.50/-
0065 1165 2965 4794 5522 7117
0070 1188 3014 4799 5635 7230
0075 1232 3175 4802 5685 7407
0115 1245 3203 4972 5911 7760
0116 1369 3508 4981 5921 7875
0129 1454 3640 5022 5963 7919
0134 1916 3670 5026 6020 7949
0374 1943 3795 5063 6268 8143
0377 2023 3891 5070 6314 8447
0429 2114 4048 5073 6393 8524
0530 2212 4062 5236 6648 8738
0594 2273 4172 5402 6809 8755
0636 2306 4254 5432 6815 8878
0647 2661 4587 5445 6869 9243
0663 2763 4595 5488 6889 9278
1133 2775 4612 5494 6915
1164 2816 4689 5521 6984

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 291332
2nd Prize Rs.7000/- 81801
3rd Prize Rs.3500/-
08321 30607 40541 42372 57352
59582 73379 80262 82110 90342
4th Prize Rs.200/-
0245 0600 1522 3044 3743
4133 5927 6590 8155 8932
5th Prize Rs.100/-
0008 0443 2170 3058 3463
4250 5259 8160 8264 8942
6th Prize Rs.50/-
0138 1498 3096 4082 6654 8485
0225 1597 3140 4294 6668 8522
0265 1747 3174 4891 6742 8535
0353 1823 3252 4911 6787 8662
0453 1854 3455 4959 7147 8683
0498 1899 3473 5119 7183 8756
0596 2066 3496 5230 7205 9060
0694 2125 3544 5336 7237 9082
0706 2207 3572 5383 7421 9093
0712 2251 3603 5474 7439 9141
0928 2422 3665 5611 7574 9515
0953 2461 3707 5682 7641 9842
0980 2470 3799 5683 7821 9849
1292 2502 3917 5763 7857 9883
1346 2720 3954 6119 8136 9978
1357 2802 3998 6352 8318
1370 2949 4027 6459 8425

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 799550
2nd Prize Rs.7000/- 09584
3rd Prize Rs.3500/-
32289 40163 40261 55988 87018
92966 93009 94650 97712 99803
4th Prize Rs.200/-
0531 1956 2394 3904 4159
6166 6219 6602 6701 8042
5th Prize Rs.100/-
1065 2300 2565 4281 5293
6518 7498 7567 7705 9758
6th Prize Rs.50/-
0103 1898 4507 5894 6948 8716
0376 1935 4513 5930 7027 8722
0429 2202 4618 5964 7112 8801
0541 2220 4638 6045 7209 8882
0738 2487 4822 6162 7637 9010
0745 2514 4841 6178 7700 9055
0837 2569 4929 6321 7727 9214
1031 3064 4972 6400 7767 9284
1038 3075 5010 6402 7925 9529
1042 3577 5051 6408 7953 9546
1143 3609 5238 6443 8022 9580
1298 3864 5507 6513 8068 9619
1487 4009 5555 6638 8086 9665
1583 4086 5654 6764 8298 9714
1673 4088 5703 6779 8419 9798
1694 4137 5771 6821 8449
1729 4140 5840 6891 8702

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 361426
2nd Prize Rs.7000/- 51859
3rd Prize Rs.3500/-
06286 08938 19138 37518 47440
58898 59772 61614 69246 94945
4th Prize Rs.200/-
2476 3823 5214 5588 8105
8328 9527 9603 9780 9832
5th Prize Rs.100/-
3932 3969 4553 5078 5187
7082 7228 8681 8683 9975
6th Prize Rs.50/-
0060 1884 3836 5691 7530 8721
0258 2026 3851 5786 7618 8742
0333 2709 4253 5846 7626 8923
0468 2903 4288 5918 7753 9008
0597 2948 4620 6016 7821 9034
0827 3017 4670 6384 7886 9080
0987 3061 4786 6400 7911 9285
1037 3122 4862 6417 7963 9368
1077 3143 5084 6450 7966 9378
1082 3219 5123 6488 7968 9410
1188 3248 5256 6524 8040 9508
1191 3289 5382 6758 8260 9695
1283 3291 5390 6907 8295 9723
1287 3307 5429 6920 8510 9777
1540 3318 5539 7338 8625 9977
1706 3449 5583 7426 8660
1719 3818 5613 7459 8684

## THE GOVERNMENT OF BODOLAND

Results of 11/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 775251
2nd Prize Rs.7000/- 99155
3rd Prize Rs.3500/-
00152 02639 20881 38951 46177
51668 52458 55110 57476 84837
4th Prize Rs.200/-
0705 1903 2510 3674 5541
5543 5623 6559 7426 9082
5th Prize Rs.100/-
0349 1761 2383 3679 6133
6384 7139 7775 8365 9989
6th Prize Rs.50/-
0328 2005 3113 4046 6558 8336
0340 2092 3144 4086 6652 8537
0601 2112 3146 4232 6762 8602
0813 2134 3206 4592 6907 8645
0903 2202 3223 4872 6978 8726
1110 2230 3259 4908 7171 8737
1157 2237 3369 5013 7451 8842
1239 2278 3378 5305 7481 8894
1297 2499 3409 5335 7658 8958
1329 2609 3527 5545 7892 9211
1467 2630 3648 5642 7993 9218
1521 2683 3730 5864 8066 9557
1561 2734 3872 6007 8119 9637
1744 2838 3895 6188 8129 9810
1768 2864 3940 6232 8162 9910
1782 2971 3958 6335 8208
1941 3078 3969 6372 8284

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 862298
2nd Prize Rs.7000/- 39651
3rd Prize Rs.3500/-
08777 22131 24644 24739 25840
46642 60856 63787 64894 98062
4th Prize Rs.200/-
0807 3060 3476 3968 4646
4800 6879 8084 8137 9344
5th Prize Rs.100/-
3611 4030 4276 4848 5870
6378 6948 8409 9049 9290
6th Prize Rs.50/-
0299 1778 2716 4839 6919 8874
0720 1820 2811 4908 6937 8878
0782 1875 2989 5128 7015 8894
0835 1936 3034 5348 7046 8955
1073 1946 3103 5374 7151 8984
1079 1977 3377 5569 7211 9095
1096 2053 3404 5638 7423 9207
1114 2061 3676 5706 7769 9214
1348 2074 3687 5719 8107 9217
1350 2101 3770 5814 8120 9281
1384 2147 3881 5827 8193 9571
1583 2270 4011 5958 8218 9578
1624 2383 4088 6300 8519 9684
1633 2399 4340 6316 8611 9795
1715 2405 4367 6713 8657 9874
1735 2541 4651 6750 8808
1756 2605 4802 6826 8856

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 632323
2nd Prize Rs.7000/- 26375
3rd Prize Rs.3500/-
02476 22202 30265 31388 46988
51119 52743 94583 94623 96570
4th Prize Rs.200/-
3507 4444 4575 4617 5550
5995 7130 7773 8870 9335
5th Prize Rs.100/-
1606 2808 3720 5214 6957
8740 8983 9281 9647 9777
6th Prize Rs.50/-
0056 1949 3250 4942 6428 8694
0125 2158 3376 4962 6447 8907
0391 2210 3514 4972 6615 9071
0417 2299 3560 5013 6655 9213
0481 2321 3617 5162 6779 9290
0590 2327 3651 5163 6960 9301
0653 2352 3895 5247 7112 9312
0759 2386 4076 5281 7379 9354
0925 2537 4107 5316 7486 9443
1113 2790 4116 5344 7507 9503
1183 2886 4138 5395 7685 9518
1184 2894 4152 5519 8126 9695
1453 2995 4225 5566 8471 9815
1469 3008 4414 5733 8477 9896
1539 3047 4513 5737 8547 9912
1559 3069 4640 6213 8549
1709 3176 4807 6225 8599

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 745904
2nd Prize Rs.7000/- 34154
3rd Prize Rs.3500/-
13070 21261 22875 25246 42060
47591 63375 80033 96167 96913
4th Prize Rs.200/-
0311 1252 1620 2261 3067
5095 5511 6296 6870 8760
5th Prize Rs.100/-
0569 1117 3505 3564 4251
6023 6624 6924 7483 9694
6th Prize Rs.50/-
0287 1643 3443 4552 7081 9050
0313 1753 3481 4646 7092 9172
0322 1787 3506 4665 7140 9175
0342 2009 3634 4814 7163 9186
0408 2196 3716 4854 7213 9226
0487 2654 3745 5099 7467 9233
0539 2787 3801 6251 7769 9381
0580 2922 3807 6313 8008 9486
0586 2999 3870 6381 8030 9524
0659 3005 3896 6450 8064 9617
0688 3044 3970 6485 8223 9628
1189 3055 4194 6537 8595 9704
1220 3122 4217 6642 8609 9803
1482 3128 4233 6818 8656 9868
1540 3232 4327 6937 8676 9893
1566 3282 4513 7002 8919
1583 3412 4542 7068 9039

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 237418
2nd Prize Rs.7000/- 72218
3rd Prize Rs.3500/-
15640 26801 37900 48475 59804
61747 72776 83120 83677 94494
4th Prize Rs.200/-
0848 2673 2860 2923 3212
4101 5055 6667 6900 7557
5th Prize Rs.100/-
0354 3032 6010 6117 7222
8181 8204 8404 9063 9130
6th Prize Rs.50/-
0002 1624 3133 4827 6461 8815
0018 1656 3168 5054 6748 8818
0035 1685 3179 5140 6773 8850
0038 1740 3186 5142 6996 8880
0157 1804 3241 5207 7159 9010
0178 1841 3279 5272 7606 9293
0260 1898 3299 5412 7625 9312
0500 1950 3389 5552 7659 9421
0544 1961 3401 5632 7749 9458
0564 2052 3644 5684 7804 9506
0671 2249 3888 5779 7910 9634
1101 2427 3911 5950 7918 9670
1236 2451 4031 5965 8190 9726
1424 2626 4168 6034 8266 9761
1435 2678 4397 6053 8377 9914
1588 2840 4554 6156 8479
1608 2940 4758 6366 8710

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 647239
2nd Prize Rs.7000/- 93539
3rd Prize Rs.3500/-
14191 14582 25541 25773 36879
58181 58694 69640 82621 93682
4th Prize Rs.200/-
0004 0342 0900 2169 3100
4224 6497 7299 8473 9124
5th Prize Rs.100/-
0819 0972 1290 2066 3092
3632 6637 8204 8329 9670
6th Prize Rs.50/-
0090 1878 3675 5570 6592 8358
0203 1963 3717 5597 6699 8454
0277 1984 3916 5644 6824 8665
0360 2037 4032 5700 7092 8743
0437 2289 4287 5721 7105 8760
0534 2342 4391 6024 7178 8827
0673 2394 4466 6094 7227 8982
0975 2410 4600 6152 7561 9010
1012 2539 4718 6157 7745 9249
1039 2603 4768 6223 7756 9374
1129 2823 4778 6224 7781 9463
1196 2866 4823 6319 7875 9661
1213 3057 4887 6336 7936 9700
1313 3104 5105 6366 7981 9803
1444 3108 5116 6392 8027 9922
1508 3144 5162 6553 8278
1725 3169 5569 6560 8289

## వారం - వర్జ్యం

తేది : 12-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ఏకాదశి సా.4.05
పూర్వాభాద్ర ఉ.7.51,ఉత్తరభాద్ర తె.5.40
వర్జ్యం : సా.4.35-6.02
దు.ఉ.8.35-9.20, 2) రా.10.14-10.59
శుభసమయం : ఉ.7.00-8.00,
2) సా.6.20-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులనుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** రుణాలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మిథునం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాలనుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం:**పట్టుదలతో ముందుకు సాగుతారు. ఎంతటివారినైనా ఆకట్టు కొని ముందుకుసాగుతారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పెట్టుబడులకు అనుకూల మైన కాలం, వస్తులాభం.

**ధనుస్సు:** సంతానానికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు.

**కుంభం:** అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్దిపొందుతారు. ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-11Pg3exHMNWJQEVRSLT.qxd:12-11Pg3exHMNWJQEVRSLT.qxd 01/01/01 10:21 AM Page 1



# ప్రతి పక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం జగన్ అవివేకం: వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ సభకు హాజరుకాలేదు. ఈ వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుందని ఘాటుగా విమర్శించారు. జనం మీకు ఓట్లేసి మిమ్మల్ని గెలిపించింది ఎందుకు? అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికా? అంటూ మండిపడ్డారు. ప్రజలు మీకు ఓట్లేసింది... అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే సభకు పోతానని మారాం చేయడానికో కాదు! మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది... ఇంట్లో కూర్చుని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు! మీ స్వయంకృతాపరాధమే మిమ్మల్ని ప్రతిపక్షానికి దూరం చేసింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనం" అంటూ జగన్ ను దుయ్యబట్టారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం అని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం అని షర్మిల వివరించారు. "కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు కావడంలేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగడంలేదు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందా అరికట్టడంలేదు. ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశాన్ని ప్రజలు వైసీపీకి ఇస్తే , ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సిగ్గుచేటు. 1994లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లే వచ్చాయి. అయినప్పటికీ విపక్ష హోదా కావాలని మారాం చేయలేదు.

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ నవంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం విద్యావ్యవస్ధ అత్యంత శక్తివంతంగా చేసిన ఘనత దివంగత విద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్‌దని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా అసెంబ్లీలో దివంగత మౌలానా అబుల్ కలామ్ అజాద్ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు,. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రులు అజాద్‌కు నివాళి అర్పించారు.,
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అజాద్ జయంతిని విద్యాదినంగా జరుపుకుంటున్నామన్నారు. అజాద్ ఆశయాలకు అంతర్జాతీయంగా విద్యారంగంలో మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

# ఇది ప్రజా రంజక బడ్జెట్

## - గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల మంత్రి కె.పార్థసారథి


అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి

**సచివాలయం,నవంబర్ 11, ప్రభాతవార్త :** ఆర్థిక సంవత్సరానికి గాను కూటమి ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి తెలిపారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఎన్ని ఇబ్బందులున్నా,రాష్ట్రం ఆర్థికంగా చిధ్రమైనా కూడా ఎంతో అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో,పూర్తిగా చిద్రమైన రాష్ట్రాన్ని పట్టాలెక్కిస్తారనే నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఘనవిజయం అందించారు. గత ప్రభుత్వం పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా వ్యవస్థలన్నింటిని నాశనం చేసింది. గత ఐదేళ్ళలో వ్యక్తికోసం పరిపాలనా? ప్రజల కోసం పరిపాలన? అన్నట్లు పరిస్థితులు కనిపించిన వైనం. రాష్ట్ర ఆర్థిక వనరులను, కేంద్ర ప్రభుత్వ నిధులను,సహజ వనరులను దారి మళ్లించారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్,ఇసుక పాలసీలు పూర్తిగా లోపభూయిష్టం,గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినవి,ఇవ్వనివి కూడా ఈ ఐదు నెలల్లోనే అమలు చేసి చూపిస్తుంది. ఎన్టీఆర్ భరోసా పధకం కింద రూ.3వేల పెన్షన్ రూ.4వేలకు పెంచడం జరిగింది. వికలాంగుల పెన్షన్ కూడా రూ.10వేల దాకా పెంచడం జరిగింది. పెనష్న్ పెంచడానికి గత ప్రభుత్వం నాలుగున్నరేళ్ళు తీసుకుంటే కూటమి ప్రభుత్వం ఒక నెలలో పెంచి చూపించింది. పెన్షన్ల కోసం ప్రస్తుతం నెలకు రూ.4400కోట్లు ఖర్చు చేస్తున్నారు. రూ.840కోట్లతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రైతులకు గత ప్రభుత్వం రూ.1647కోట్లు ఎగ్గొడితే ఈ ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్లో 2లక్షల 94వేల కోట్ల ఆదాయాన్ని చూపించడం జరిగింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పధకానికి రూ.6000కోట్లకు పైగా,అన్నదాత సుఖీభవ కు రూ.1000కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ ఏడాదిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేయడం జరుగుతుంది. సబ్‌ప్లాన్‌లో భాగంగా ఈ బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలు, తెగలకు, వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాక వర్గాలకు కూడా నిధులు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందే.

# తిరుమల సమాచారం

## భక్తులకు సేవచేయడం అదృష్టం

### -టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియోసభ్యుడు సత్యనారాయణ



**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు తనవంతుగా సేవలందించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్రదేవాదాయశాఖ కార్యదర్శి, కమిషనర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. స్వామిచెంత సేవకుడిగా సేవచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. దేవాదాయశాఖ కార్యదర్శి హోదాలో ఉన్న సత్యనారాయణ టిటిడి ధర్మకర్తలమండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా సోమవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ పండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్‌విభాగంలో ఆయుధపూజలు



**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం తిరుమలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు ఇతోధిక సేవలం దించంలో విద్యుత్ విభాగం ఒకటని, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందిపై స్వామివారి ఆశీస్సులుండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని టిటిడి విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆయుధపూజ జరిగింది. తిరుమలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరాలో సిబ్బంది పనితీరు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, డిఇ చంద్రశేఖర్, డిఇ వాణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల రంగంలో పోటీ చేస్తున్న కార్మిక సంఘాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 11,ప్రభాతవార్త** రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో సోమవారం నామినేషన్‌ల పరిశీలన ప్రక్రియ అనంతరం పోటీ చేసేందుకు అర్హత సాధించిన కార్మిక సంఘాల వివరాలను దక్షిణ మధ్య రైల్వే ఎన్నికల అధికారి ఆర్ మోహన్‌రాజా ప్రకటించారు. ఈ ఎన్నికల నామినేషన్ల గడువు అక్టోబరు 25తో ముగిసింది. సోమవారం(11-11-2024) నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం పోటీ చేసేందుకు అర్హత సాధించిన కార్మిక సంఘాల వివరాలు వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్(డిఎంఆర్‌కెఎస్), ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఐఆర్‌ఎంయు),రైల్ మజ్దూర్ యూనియన్(ఆర్‌ఎంయు) దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సిఆర్‌ఇఎస్) దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సిఆర్‌ఎంయు)లు పోటీ చేసేందుకు అర్హత సాధించాయి.

# అంకెల గారడీతో ప్రజలను పూర్తిగా మభ్యపెట్టారు

## - శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి


అసెంబ్లీ పాయింట్ లో మాట్లాడుతున్న ఎంఎస్సార్సీ సభ్యురాలు కళ్యాణి

**సచివాలయం, నవంబర్ 11, ప్రభాత వార్త :** ఏడు నెలల పాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో గడిపేశారు. మరో 5 నెలలు మాత్రమే మిగిలి ఉండగా ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఏడు నెలలపాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో గడిపిన దేశ చరిత్రలోనే కూటమి ప్రభుత్వం చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు కూటమి ప్రభుత్వం తీరు. ఎన్నికల సమయంలో కురిపించిన హామీలను చూసేప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. అయితే ఎన్నికల హామీలకు,బడ్జెట్లో చూపించిన లెక్కలకు పొంతనలేదు. ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశారు. రైతులకు ఏడాదికి రూ.20,000 చొప్పున ఇస్తామన్నారు. రాష్ట్రంలో 50లక్షల కు పైగా రైతులున్నారు. ఇందుకు రూ.10 వేల కోట్లకు పైగా కావాలి. కానీ బడ్జెట్లో ఇందుకు రూ.5000కోట్లు మాత్రమే కేటాయించారు. మహిళలను కూడా నిట్లనిలువునా మోసం చేశారు. తల్లికి వందనం పేరుతో అమ్మఒడిని కాపి కొట్టారు. పాఠశాలలు ఎప్పుడో మొదలైపోయినా కూడా ఇప్పటివరకు తల్లికి వందనం అమలు చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం తన హామీని అమలు చేయాలంటే 80లక్షల మంది పిల్లలకు రూ.10వేల కోట్లకు పైగా కావాలి. కానీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సగం సగం కేటాయింపులు చేశారు. చేయూత పథకం పేరు మార్చి మహాశక్తి పెట్టారు కానీ దానికి కూడా నిధులు కేటాయించలేదు. విద్యాదీవెన,వసతి దీవెన,వాలంటీర్లకు గౌరవ వేతనం వంటి ఊసే లేదు. రూ.5000కోట్లతో ఆదరణ పథకం అన్నారు అది ఎక్కడ? ధరల స్థిరీకరణ నిధికి కూడా కేటాయింపులు లేవు. ప్రజల్ని మభ్యపెట్టే ఓట్లు వేయించుకొని..ఇప్పుడు ప్రజల రక్షణను గాలికి వదిలేశారు. కూటమి ప్రభుత్వ తీరును,నిధుల కేటాయింపును సభ సాక్షిగా నిలదీస్తాం..ప్రశ్నిస్తాం...

# వర్రా రవీందర్‌రెడ్డి, మరో ఇద్దరి అరెస్టు

## సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టుల వ్యవహారం, అవినాష్‌రెడ్డి పిఎ రాఘవరెడ్డి పాత్రపై ఆరా, త్వరలో మరికొందరిపై చర్యలు: కర్నూలు డిఐజి డా.కోయా ప్రవీణ్



**కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రారెడ్డితో పాటు అతనికి ఆశ్రయం కల్పించిన సుబ్బారెడ్డి, ఉదయ్ అనే మరో ఇద్దరిని అరెస్టు చేసి కర్నూలు రేంజి డీఐజీ డా.కోయా ప్రవీణ్ తెలిపారు. సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో మీడియాకు వివరాలు వెల్లడించారు. వర్రా రవీంద్రారెడ్డి వేముల మండలం కొండ్రెడ్డిపల్లెకు చెందిన వాడు. ఇతను గత ఆరేడు సంవత్సరాలుగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా ద్వారా వైసీపీకి వ్యతిరేకులైన వివిధ పార్టీ నాయకులపై, మహిళలపై అపద్దపు, అశ్లీల మార్ఫింగ్ ఫొటోల కంటెంట్ పెట్టి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కొంటవ్రారితంగా వ్యవహరించేవాడన్నారు. గతంలో భారతి సిమెంటులో 2012లో ఉద్యోగంలో చేరి 2019లో అక్కడ ఉద్యోగం మానేసి 2019 నుంచి వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారన్నారు. ఈ అసభ్యకర పోస్టులు పెట్టడం వలన వివిధ కులాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కల్పిసఉన్నాడన్నారు. కొందరు ప్రముఖులు వ్యవస్థగా ఏర్పడి అసాంఘిక శక్తులతో పనిచేస్తూ ధన సాయం చేస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 8న పులివెందుల అర్బన్ పీఎస్‌లో ఎస్సీ వర్గానికి చెందిన మల్లప్పగారి హరి సింహాద్రిపురానికి చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నెం 409/2024 సెక్షన్ 386, 196, 351(3), 353(1) సి, 112(2), బి రెడ్ విత్ బి(5), 2023, సెక్షన్ 31 ఆర్‌ఎస్ 3, క్లాస్2, (వి), విఎ ఎస్సీ ఎస్టీ చట్టం 2015 67 ఐటీ చట్టాల కింద ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని అందులో భాగంగా డీఎస్పీ ఉత్తర్వుల మేరకు ఈ కేసులో ముద్దాయి అయిన వర్రా ఆచూకి కోసం గాలిస్తుండగా ప్రకాశం జిల్లాలోని కుంట, ఆత్మకూరుకు వెళ్లే దారిలో ఆదివారం జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప బృందం వాహనాల తనిఖీలో రవీంద్రారెడ్డి అతనికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల సున్నపురాళ్లమిట్టకు చెందిన ఉదయ్‌కుమార్‌రెడ్డిలను వారు ప్రయాణిస్తున్న కారుతో పాటు అరెస్టు చేయడం జరిగిందన్నారు. విచారణ నిమిత్తం సి.కె.దిన్నె పీఎస్‌లో హాజరు పరచగా డీఎస్పీ ముద్దాయిలను విచారించి వారి ఒప్పుదల స్టేట్‌మెంట్‌ను నమోదు చేశామన్నారు. ఈ ఒప్పుదల స్టేట్‌మెంట్‌లో రవీంద్రారెడ్డి కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి సూచనల మేరకు వైఎస్.షర్మిల, విజయమ్మ, సునీతలపై కూడా అసభ్యకర పోస్టులు పెట్టినట్లు ఒప్పుకున్నట్లు డీఐజీ తెలిపారు.

## ఆగిఉన్న బస్సుడ్రైవర్‌ను ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి

**కావలి, నవంబర్ 11 ప్రభాతవార్త** కావలి గౌరవరం రోడ్డుమార్జిన్‌లో సోమవారం తెల్లవారుజామున బస్సును ఆపి డ్రైవర్‌సీటు దగ్గర ఉన్న వాటర్‌బాటిల్‌ను తీసుకుంటుండగా ఒంగోలునుంచి వెళుతున్న కారు లోకేష్‌ను గుద్దడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కావలి రూరల్ పోలీసులకు మృతుడి భార్య ఫిర్యాదు చేశారు. రూరల్ సిఐ రాజేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తికమాసం శివయ్యకు ప్రీతి పాత్రం దీపాలతో దేదీప్యమానం

**శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త** కార్తీకమాసం శివయ్యకు ఎంతో ప్రీతిపాత్రమని, ఈమాసంలో మహిళలు ఎంతో భక్తిశ్రద్దలతో శివయ్యను, అమ్మవారిని ఆరాధిస్తూ దీపాలు వెలిగించి తమ మొక్కులుతీర్చుకుంటారని ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అన్నారు. కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండో సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఏర్పాటు చేసిన దీపాల మండపంలో రాత్రి దీపాలను వెలిగించుటకు ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. అయితే శాసనసభ్యుడు, సుధీర్‌రెడ్డి సూచనలతో కొత్తగాబాధ్యతలు స్వీకరించిన ఇఒ టి.బాపిరెడ్డి వారి సిబ్బంది,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డికి ఈ ఆలయంలోని ఉత్సవాలపై అవగాహన ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. దాంతో జయరామారావు వీధిలోని వైష్ణవకోనేరుకు దీపాలు వెలిగించేందుకు వచ్చిన మహిళలు ఏలాంటి ఇబ్బంది పడకుండా దీపాలను వెలిగించారు. ముఖ్యంగా మొదటి గేటు బిక్షాల గాలిగోపురం నుంచి అడుగువేయటానికి కూడా స్థలం లేకుండా మారింది. కార్తీక మాసం రెండవ సోమవారం కావటంతో భక్తులు తండోపతండాలుగా వచ్చారు. ఓ వైపు దీపాలు వెలిగించుట మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు విపరీతమైన రద్దీ చోటు చేసుకుంది. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు. ఏర్పాట్లును ఇఒ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఆలయాధికారులు ఏసి కస్తూరి, డెప్యూటి ఇఒ టి.బాపిరెడ్డి టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,లు పర్యవేక్షించారు.

# పెంచిన కరెంట్ ఛార్జీలను రద్దు చేయాలి

## - ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ప్రజాగ్రహం

## - తిరుపతిలో కాంగ్రెస్ నిరసన



**తిరుపతి,నవంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రజల ప్రభుత్వం,పేదల ప్రభుత్వం...మంచి ప్రభుత్వం అని చెబుతున్న ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ప్రజలపై కరెంట్ ఛార్జీల భారం మోపడం మంచిదికాదని, పెంచిన కరెంట్ ఛార్జీలను వెంటనే రద్దుచేయాలని కాంగ్రెస్‌పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, కరెంట్ ఛార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ప్రజాగ్రహం తప్పదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల ప్రభుత్వం అధికారం చేబట్టి నాలుగునెలలకే విపరీతంగా కరెంట్ ఛార్జీలు పెంచిందిన్నారు. ఈ భారం ప్రజలు మోయలేక అవస్థలు పడుతారన్నారు. గత ఐదేళ్ళలో ఉన్న వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఈ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు నిరసన తెలిపారు. తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల గురవంబాబు, తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసిసి బిసిసెల్ కో ఆర్డినేటర్ మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్‌రెడ్డి,శ్రీకాళహస్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి,మల్లికార్జున, స్వరూప్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల గురవంబాబు, తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ 2024లో ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఓట్లకోసం ఆచరణ కాని హామీలను ప్రజలకు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా ప్రమాణం చేశాక తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలిసి ధన్యవాదాలు తెలియజేసి స్వామి వారి ప్రసాదాలు, పుష్పగుచ్ఛం అందించారు. భక్తులకు స్వామి వారి దర్శనం, అన్నప్రసా దాలు, వసతి సౌకర్యాలపై రాజీ లేకుండా సేవలు అందించాలని ముఖ్య మంత్రి టీటీడీ ఛైర్మన్‌కు సూచించారు. అనంతరం బీఆర్ నాయుడు ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ కె.పవన్ కళ్యాణ్ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, లోకేష్ గారిని కలిసి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

# కేసులకు, అరెస్టులకు, జైలుకు భయపడే ప్రసక్తే లేదు

## జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**వెంకటాచలం నవంబర్ 11 ప్రభాతవార్త** ఎన్ని అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసి జైలకు పంపినా బయపడే ప్రసక్తే లేదని, జిల్లాలోని ప్రతి వైసిపి కార్యకర్తకు అండగా నిలుస్తామని జిల్లా వైసిపి అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరుయ్యారు. ఐదు నెలలు కూటమి ప్రభుత్వ కాలంలో నా మీద నాలుగు కేసులు నమోదు చేశారన్నారు. వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో రెండు,ముత్తుకూరులో ఒకటి,నెల్లూరులో ఒకటి కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. బాజపా కార్యదర్శి పెంచలయ్య ఉపాది హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు మూడు లక్షలు రూపాయలు సోమిరెడ్డి డిమాండ్ చేశారని అనేదానిపై పెంచలయ్య పత్రిక సమావేశము ఏర్పాటు చేశారన్నారు. పెంచలయ్య మాట్లడిన విషయాలను ఫార్వర్డ్ చేసినందుకు నామీద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు ఎన్ని ప్రశ్నలు అడిగినా అన్నింటికి సమాదనం చెప్పడం జరిగిందన్నారు. వ్యవస్దలు మీద గౌరవంతో నమ్మకంతోవిచారణకు రావడం జరిగిందన్నారు. ఇప్పటికే వైసిపి కార్యకర్తలు మీద అనేక అక్రమ కేసులు బనాయించారని అదికారం ఎవ్వరికి శాశ్వతం కాదని తిరిగి మళ్లీ అన్యాయం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సోమిరెడ్డి పెట్టే కేసులు బయపడేదిలేదని ఎన్ని కేసులు పెట్టినా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కయ్యూరి బాలసుబ్రమణ్యం

## - సిఎం చేతులమీదుగా రాష్ట్ర అవార్డు ప్రదానం



**తొట్టంబేడు, నవంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కయ్యూరి బాలసుబ్రమణ్యం నేడు విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా విద్యాశాఖకు కయ్యూరిబాలసుబ్రమణ్యం చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు అవార్డు అందించింది. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందించాల్సిన అవార్డులను వరదలు రావడంతో నేడు లిటరసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్ధాయి అవార్డును అందించనున్నారు. ఈసందర్భంగా మండలంలోని దిగువసాంబయ్యపాళెం గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం అవార్డు దక్కించుకోవడం అభినందనీయం అని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. కళాసేవకుడిగా భాషా సేవకుడిగా రాణించిన ఆయనకు బాలలే ఆయనకు లోకం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రావీణ్యం సాధిస్తూ విద్యాబోధనలే కాకుండా తనకున్న వెంట్రిలాక్విజం ప్రతిభతో విద్యార్థులను అలరిస్తూన్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం సాహిత్యంతో తెలుగుభాషా సేవ చేస్తున్నారు. అలతి పద్యాలతో సరళంగా అబాలగోపాలానికి అర్థమయ్యే భాషతో తన దైన శైలిలో అక్షరాలతో తెలుగుతల్లికి నీరాజనం చేస్తున్నారు. ఆయన రాసిన 'బాలకిరణాలు' 'మనో కెరటాలు' 'అక్షర సమరం' కవితాసంపుటిలు అందరి మన్ననలు పొందాయి. దిగువ సాంబయ్య పాళెంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాలు వివిధ కార్యక్రమాల్లో పిల్లలచే తెలుగుతల్లి, కవుల వేషధారణలతో తెలుగుభాషా ప్రభావాన్ని విద్యార్థుల్లో కల్పిస్తున్నారు. బాలు వివిధ కార్యక్రమాల్లో పిల్లలచే తెలుగుతల్లి, కవుల వేషధారణలతో తెలుగుభాషా నైపుణ్యాన్ని పిల్లల్లో కల్పిస్తున్నారు. ఆకాశవాణి రేడియో కార్యక్రమంలో అనేక సార్లు కవితలను పఠనం చేసి అందరి ప్రశంసలను కవితలను పఠనం చేసి అందరి ప్రశంసలను పొందాడు. అనేక కవి సమ్మేళనాల్లో పాల్గొంటూ తెలుగుభాషాపై మమకారాన్ని చాటిచెప్తున్నాడు. ఎంఎ తెలుగు లిటరేచర్ చేసిన ఆయన పిల్లల్లోతెలుగు భాష మరియు కళలపట్ల మక్కువ పెంచుకున్నారు.

వార్త

అదృష్టం తనంత తానుగా వచ్చి తలుపు తడుతుందని అందరూ చెప్తుంటారు. కాని అది అవకాశం రూపంలో ఉంటుంది, దాన్ని వెంటాడు. సొంతం చేసుకో. అదే అదృష్టం అంటే.

-జాన్ వాట్సన్

# ఆదాయం మూరెడు.. వ్యయం బారెడు!


శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయ లేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసంవస్తుం దనే విషయం జగద్వితమే. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు, సమర్థించవచ్చు.కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థంచేసుకోకుండా అందిన కాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికికానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఏదో ఒక నాటికి చేతులెత్తక తప్పదు.దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతుంది. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు.అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశ ఆర్థికపరిస్థితి ఏమైందో ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. దేశంలోనే ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థికనిపుణులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం ఊహించని స్థాయిలో పెరుగుతున్నది. దాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు.అప్పు పుట్టని పరిస్థితే వస్తే ఏం చేస్తారు? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కొంతలో కొంత కేంద్రప్రభుత్వం చేయూతనిస్తున్నది. తెలంగాణలో ఆదాయం కొంతమేరకు మెరుగైనా అప్పులు చేయని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. పేద, బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. అందులోమరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయసహకారాలు అందించగలుగుతాం, ఎంతకాలం అందిస్తాం, వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి.ఇచ్చిన హామీలు అమలుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ అలాంటి ప్రయత్నాలు జరుగుతున్నట్లు కన్పించడం లేదు. తాము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టారు. కొంతవరకు చేశారు. కానీ ఖజానా పరిస్థితి చూస్తే ఎలా పూర్తి చేయాలి? ఇచ్చిన హామీలన్నీ ఎలా అమలు చేయాలనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక ఏడు లక్షలకోట్ల రూపాయలకుపైగా అప్పులు విధించిందని విమర్శలు సంధించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నరయేళ్లల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబరులోనే శ్వేత పత్రం విడుదలచేసింది.వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతో పోలిస్తే ఆదాయవనరుల పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. ఆ లోటును పూడ్చడానికి అప్పుల బాటపట్టారు. ఈ రుణాలు గత పదేళ్లల్లో యేటా సగటున ఇరవైనాలుగున్నర శాతం పెరిగాయి. మొత్తం అప్పులు దాదాపు ఏడులక్షల కోట్లకుపైగా చేరుకున్నాయి. యేడాది యేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. ఈ అప్పులతో యేటా రుణాలుచెల్లించేభారం 2014-15లో ఆరువేల తొమ్మిదివందల యాభై నాలుగు కోట్లుకాగా,గత యేడాది నాటికి అది ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పై తొమ్మిది కోట్లకు చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలన్నీ పూర్తి చేయడానికి ఎన్నివేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయో అంచనాలకే అందడం లేదు. ఇప్పటికే తీసుకున్న అప్పులకు యేటావడ్డీరూపేణా వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు.ఇందుకోసం కొత్త అప్పులు చేయడం,లేక ఉన్నపథకాల్లో కోతవిధించి హామీలు అమలుచేస్తారో? కోతలు విధించడం ఆరంభమైంది. రైతులకు ఇస్తున్న సహాయాల్లో కోతలు పడుతూనే ఉన్నాయి. కొన్నిపథకాల అమలుకు జాప్యంచేస్తున్నారు. వ కాంట్రాక్టర్లకు డబ్బు చెల్లించలేకపోతున్నారు. అంతెందుకు సర్పంచులు తమతమ గ్రామాల్లో అభివృద్ధి పనులకు వెచ్చించిన నిధులను ఇవ్వలేకపోవడంతో వారురోడ్లెక్కారు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు.మొన్న గురుకుల పాఠశాలకు సంబంధించి నెలలతరబడి అద్దె చెల్లించలేకపోవడంతో ఆ భవనాల యజమాని ఏకంగా తాళాలు వేశారు. మరొకపక్క అటు ప్రాజెక్టులు,ఇటు పేదలసంక్షేమ కార్యక్రమాలతోపాటు పథకాలు అమలు చేయాలంటే లక్షలాది కోట్లు అవసరం. ఆస్థాయిలో నిధులు సమకూర్చడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు. అప్పులు తేవడమో పన్నులు వేయడమోతప్ప మరో మార్గంలేదు.ఇప్పటికే పన్నులు వేయడంలో అగ్రస్థానంలో ఉన్నారు. పెంచిన పన్నులు ప్రజా జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి.ఏరకంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇప్పటికైనా పాలకులు ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూరాబడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు పొదుపు గురించి అన్ని స్థాయిల్లో ఆలోచించాలి. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. అలాగే వేలాది కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా ప్రజాధనం చెల్లిస్తూ తీసుకువస్తున్న అప్పులు అవినీతిపరులు పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ప్రతి పైసా ప్రజాధనానికి తాము కాపలాదారులమనే విషయం విస్మరించరాదు.

ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నిన్ను గురించి మంచిగా మాట్లాడుకున్నట్లే.



సిసిరో

చిన్నప్పుడు వేసిన తప్పటడుగులు ఆనందాన్ని స్తాయి. జీవితంలో వేసిన తప్పటడుగులు దుఃఖాన్ని, కష్టాల్ని తెస్తాయి.



ఐ.జాన్సన్

# ప్రజావాక్కు



## సిబ్బందికి వెయిటేజీ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్రశిక్ష పథకం కింద పనిచేస్తున్న సీఆర్ఎంటి, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీఆర్టిలకు మెగా డీఎస్సీ లో వెయిటేజీ మార్కులు ఇవ్వాలి.గతంలో 2019 డీఎస్సీ లోనూ వెయిటేజ్ మార్కులుఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షలో నేటికీ పదిసంవత్సరాలు పైగావిధులు నిర్వహిస్తున్న సిఆర్ఎంటి, ఎంఐఎస్, సిఆర్టిలకు ఈ మెగా డీఎస్సీ లో వెయిటేజి మార్కులు ఇవ్వాలన్న డిమాండు సమగ్ర శిక్షసిబ్బంది నుంచి ఎప్పటినుంచో ఉంది. 2019 డీఎస్సీ లో ఐఈఆర్టి కాంట్రాక్ట్ టీచర్స్ కి వెయిటేజి ఇచ్చారు. కానీ ఉన్నత విద్యార్హతలతో బిఈడిలు వున్న సిఆర్ఎంటి,ఎంఐఎస్, సిఆర్టిలకు వెయిటేజి ఇవ్వలేదు. కాబట్టి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారికి డీఎస్సీ లో వెయిటేజి మార్కులు ఇవ్వాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిదాయకం

దశాబ్ద కాలంగా కృష్ణాజిల్లా, చల్లపల్లి గ్రామ పరిశుభ్రత, పచ్చదనంకోసం తెల్లవారుజామున నిద్రలేచి శ్రమించడం, అందుకు గ్రామస్తులందరినీ సన్నద్ధం చేసి ఉద్యమస్ఫూర్తితో కొనసాగిస్తున్న డాక్టర్ దంపతులు అభినందనీయులు. రాష్ట్ర పాలకులు చల్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని పది వేల పైచిలుకు గ్రామాల్లో చల్లపల్లి తరహాలో కార్యక్రమాలు కొనసాగేలా కృషి చేయాలి. ఆయా గ్రామాల సర్పంచ్‌లను చల్లపల్లి సందర్శనకు మండలాలవారీగా తీసుకు వచ్చివారిలో చైతన్యం తీసుకురావాలి.కనీసం పది శాతం మంది ముందుకు వచ్చినా అది పెద్దమార్పుకి బీజం వేస్తుంది.అలాగే గ్రామాల్లో బహిరంగ మల,మూత్ర విసర్జనకి వ్యతిరేకంగా గట్టి కృషి జరగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఉపకారవేతనాలు అందించాలి

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల అందించే ఉపకార వేతనాలుమంజూరు కావడంలేదు.విద్యార్థులు వాటిని నమ్ముకొని మిగతా వనరులు అప్పులు చేసి కొనసాగిస్తున్నారు. ఫీజు సకాలంలో మంజూరుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ఇతర అంశాల కన్నా ఇది ప్రాధాన్యత. దీనిపై ప్రభుత్వం స్పందించి ఒక నిర్ణయాన్ని తీసుకోవడం అత్యవసరం. ప్రతిపక్షాలు వారి బాధ్యతగా నిలదీశారు. విద్యార్థుల వేదన తీర్చే నిర్ణయం అమలు చేయాలి.

-బొల్లోజు మేఘనాధ్,విశాఖపట్నం

## పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

పిల్లలు చెడు అలవాట్లకు బానిసలవడానికి ముఖ్య కారణం గారాబమే! పిల్లలను గారాబంగానే పెంచాలి,కాని అది హద్దు మీరినట్లయితే కొంప మునుగుతుంది. ఎవరిమీదైతే గంపెడాశ పెట్టుకొని గారాబంగా పెంచుతారో తుదకు వాళ్లే ఎందుకు పనికిరాని శుంఠలుగా తయారవుతారు. చిన్నతనంలోనే పిల్లలు చేసే తప్పులను వెంటనే సరిదిద్దాలి. పసిపిల్లలు వాళ్లకేం తెలుసు అని అశ్రద్ధచేస్తే, అవేక్రమంగా పెద్దవైవారి జీవిత పతనానికి కారణం అవుతాయి. తల్లిదండ్రులు కాస్త తీరిక చేసుకొని రోజుకు కనీసం ఒక గంటసేపయినా పిల్లల వద్ద కూర్చుని చదివించాలి. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అంతేకాని పిల్లల ముందర తల్లిదండ్రులు సెల్ ఫోన్లో మునిగిపోతే, పిల్లలకు కూడా అదే అలవాటు అవుతుంది. ఇంట్లో పెద్దలు పుస్తకాలు చదువుతుంటే, పిల్లలు కూడా పుస్తకాలు చదవటం అలవాటవుతుంది. పిల్లలను ప్రయోజకులను చేయాలంటే చేతిలో సెల్ ఫోన్ ఉండకూడదు. అవసరమైతే తప్ప సెల్ ఫోన్ వాడకం తగ్గించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## తస్మాత్ జాగ్రత్త

ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు వాట్సాప్‌లో లింకులు పంపుతూ అవి వివిధ ప్రభుత్వ పథకాల గురించి అని నమ్మిస్తూ ఆయా లింకులు తెరచి తమ వివరాలు పొందుపరచమని అప్పుడే మీకు ప్రభుత్వ సబ్సిడీలు, భృతి, మరి ఇతర ఫలాలు అందుతాయని ప్రజలను మోసం చేస్తున్నారు. ఎవరైనా ఆ లింకులు ఓపెన్ చెయ్యగానే వారి ఖాతాలలో డబ్బులని సైబర్ కేటుగాళ్లు కొట్టేస్తున్నారు. కాబట్టి ప్రజలు ఇటువంటి మాయగాళ్ల వలలో పడకుండా, ఏ లింకులని క్లిక్ చెయ్యకుండా తగు జాగరూకతతో ఉండాలి.లేకపోతే ఆ తరువాత బాధపడి ప్రయోజనం ఉండదు అని గ్రహించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## చెత్త చెదారంతో బస్ స్టాండ్

ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన తిరుపతి వేంకటేశ్వర స్వామి సన్నిధికి నిత్యం లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. రైల్వే స్టేషన్ ముందు తిరుమలకి బస్‌లు వెళ్లే బస్‌స్టాండ్‌లో ఎక్కడ చూసినా దుమ్ముధూళితో నిండిఅపరిశుభ్ర వాతావరణం వుంది. భక్తులు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉంది. తిరుపతి పవిత్రతను కాపాడాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.

-కామిడి సతీశ్ రెడ్డి,తిరుపతి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భారత్‌కు ట్రంప్ సానుకూలమేనా?

**భారత్,అమెరికాల మధ్య దౌత్యపరమైనటువంటి సంబంధాలకు ఎలాంటి అంతరాయం లేకున్నా కూడా వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైన ప్రభావం చూపే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ అనే పరిశోధన సంస్థ విశ్లేషించింది. భారత ఎగుమతులపై పరస్పర సుంకాల ప్రభావంతో పాటు, ఆటోమొబైల్స్ వైన్స్,వస్త్రాలు, ఫార్మసిటికల్స్ వంటి భారతీయ ఎగుమతుల పైనకూడా ట్రంప్ ప్రభావంఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదేకాకుండా వీసా నిబంధనలను ప్రతిష్టచేస్తూ, కఠిన నిర్ణయాలు తీసుకునేటువంటి అవకాశం కూడా ఉంది.దీంతో భారత్‌లో ఉన్నటువంటి ఐటీ ప్రొఫెషనల్స్‌కు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందనేటువంటి విషయాన్ని కూడా చెప్పవచ్చు. ఇదిలా ఉంటే చైనాతో ట్రంప్ కున్నటువంటి విభేదాలు కారణంగా భారత్‌కు మేలుజరిగే అవకాశాలున్నాయి. అమెరికా అధ్యక్షుడుగా జనవరి 20వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్న ట్రంప్ ముందు అనేక సవాళ్లుకూడా ఉన్నాయి.**

డాక్టర్ మోటె చిరంజీవి

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉత్కంఠ పోరుకు తెర పడింది. అమెరికా ఓటర్లు ట్రంప్ కే జై కొట్టారు. ప్రత్యర్థి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్‌కు మధ్య జరిగిన ఉత్కంఠ నువ్వా నేనా అన్నట్లు సాగినటువంటి పోరులో డొనాల్డ్ ట్రంపుకు 292 స్థానాలు కమలాహారిస్ కు224 స్థానాలు దక్కాయి. 538 ఎలక్ట్రోలక్ కాలేజీ ఓట్లకుగాను అధ్యక్ష పదవిని చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 270 ఉంటే చాలు. దాన్ని సునాయాసంగా ట్రంప్ దాటేసి 292 చోట్ల విజయాన్ని నమోదు చేసుకున్నారు.ఎవరు ఊహించని విధంగా విజయం సాధించి, అరుదైన రికార్డును సాధించారు. మొదట అమెరికా అధ్యక్షుడిగా పనిచేసి, తదుపరి ఎన్నికల్లో ఓడిపోయి అనంతరం మరో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. విజయానికి వివాదాలు అడ్డుకాదని మరొకసారి రుజువు చేశారు ట్రంప్. 1884ఎన్నికల్లో క్లీవ్ లాండ్ గెలిచి తొలిసారి అధ్యక్ష పీఠం ఎక్కారు. ఆ తర్వాత నాలుగేళ్లకు 1888లో పోటీ చేసి ఓడారు. మళ్లీ 1892లో మూడోసారి పోటీ చేసే ఆయన విజయం సాధించి రెండోసారి శ్వేత సౌధంలోకి అడుగు పెట్టారు. అలాగే 2016 ఎన్నికల్లో ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడు అయ్యారు. రెండోసారి 2021 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తాజాగా కమలహారిసును ఓడించి భారీ మెజారిటీ దక్కించుకొని 2024 లో మరోసారి అధ్యక్ష పీఠం అధిష్టించారు.అమెరికా రాజకీయాల్లో మహిళల స్థానం ప్రశ్నార్థకంగానే మారింది. హిల్లరి క్లింటన్ నిరాదరించిన తరహాలోనే కమలాహారిస్‌ను కూడా అమెరికా పౌరులు తిరస్కరించారు. చట్టాలు ఉల్లంఘించారని, పలువురు మహిళలతో వివాహేతర సంబంధాలు కూడా పెట్టుకున్నారని, ఓటమిని అంగీకరించకుండా ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారనేటువంటి ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇన్ని వివాదాలున్న కూడా మొక్కవోని దీక్షతో కేసులు వెంటాడుతున్నా, ప్రచారంలో హత్యాయత్నాలు జరిగినా కూడా వ్యూహాత్మకంగా ముందుకు సాగి, గమ్యాన్ని ముద్దాడాడు. ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఎక్కువగా స్వింగ్ రాష్ట్రాలపైనే ఆధారపడింది. కీలకమైనటువంటి స్వింగ్ రాష్ట్రాల్లో అనూహ్యంగా ఈసారి ట్రంప్‌కే మద్దతు తెలుపగా, ఎన్నికల్లో విజయం సాధించి అధ్యక్ష పదవిని తిరిగి పొందినటువంటి ట్రంప్ అంతర్జాతీయ రాజకీయాల పైన ప్రభావం చూపగలరు. ఎందుకనగా మొదటి నుండి అక్రమ వలసలను గట్టిగా వ్యతిరేకిస్తూ, మేక్ ఇన్ అమెరికా విధానాలను సమర్థించే




టువంటి వ్యక్తి డోనాల్డ్ ట్రంప్. అంతేకాకుండా విదేశీయులు అమెరికాల నుండి ఉద్యోగాలు తీసుకుంటున్నారు అనే అంశాన్ని ప్రచారహస్తంగా వినియోగించుకోవడం వల్లయువతపై అది ప్రభావం చూపింది. యువ ఓటర్లు అందుకే ట్రంప్‌కు మద్దతు పలికారు. ఇలా వలసలపై కఠినమైనటువంటి నిర్ణయాలను తీసుకుంటాడని, అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేటువంటి మేధస్సుకలిగినటువంటి వ్యక్తిగా ఓటర్లు నమ్మారు కాబట్టే అంత మెజారిటీని ఇచ్చారు. 26 లక్షల దాకా ఇండియన్ ఓటర్లలో మెజారిటీ ఓటర్లు ట్రంప్ కే ఓట్లు వేశారని చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గాజాపై, 13 నెలలుగా ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం, ఇరాన్, లెబనాన్ మీద ఇజ్రాయిల్, ఇజ్రాయిల్ మీద పరస్పర దాడులు ఈ విషయంలో ట్రంప్ ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి. అమెరికాలో పెరిగినటువంటి ధరలు, ఆర్థిక పరిస్థితి కొంత దెబ్బతినడం, నిరుద్యోగం పైన ట్రంప్‌ప్రచారం నిర్వహించి సక్సెస్ అయ్యారు.అమెరికాలో ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని 62 శాతం మంది ప్రజలు విశ్వసించారు. అధికారపక్షం పైన వ్యతిరేకత తీవ్రంగా ఏర్పడిన నేపథ్యంలో దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు ట్రంప్‌కు లభించాయి. కమలాహారిస్ 47 శాతం వద్ద ఆగిపోయారు. ఇలా మరోసారి 47వ అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎలాంటి సంస్కరణలు చేస్తారు, అంతర్జాతీయ పరిస్థితులపై ఏ విధంగా స్పందిస్తాడు అనేది వేచి చూడాలి. మన దేశం పైన కూడా ట్రంపు ప్రభావం ఎలా ఉంటుంది. భారత్,అమెరికాల మధ్య దౌత్యపరమైనటువంటి సంబంధాలకు ఎలాంటి అంతరాయం లేకున్నా కూడా వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైన ప్రభావం చూపే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ అనే పరిశోధన సంస్థ విశ్లేషించింది. భారత ఎగుమతులపై పరస్పర సుంకాల ప్రభావంతో పాటు, ఆటోమొబైల్స్ వైన్స్,వస్త్రాలు, ఫార్మసిటికల్స్ వంటి భారతీయ ఎగుమతుల పైన కూడా ట్రంప్ ప్రభావం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదేకాకుండా వీసా నిబంధనలను ప్రతిష్టచేస్తూ,కఠిన నిర్ణయాలు తీసుకునేటువంటి అవకాశం కూడా ఉంది.దీంతో భారత్‌లో ఉన్నటువంటి ఐటీ ప్రొఫెషనల్స్‌కు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందనేటువంటి విషయాన్ని కూడా చెప్పవచ్చు. ఇదిలా ఉంటే చైనాతో ట్రంప్ కున్నటువంటి విభేదాలు కారణంగా భారత్‌కు మేలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడుగా జనవరి 20వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్న ట్రంప్ ముందు అనేక సవాళ్లుకూడా ఉన్నాయి. అమెరికా జాతీయులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి గతంలో ట్రంప్ ప్రభుత్వం వీసాల జారీలో కూడా కఠినంగా వ్యవహరించింది.ప్రస్తుతం ఇండియన్ ఓటర్లు ఎక్కువగా మద్దతు నిలిచారు కాబట్టి వారిపట్ల సానుకూలంగా వ్యవహరిస్తారనే నమ్మకం ఉంది. భవిష్యత్తులో ఎలా ఉంటుందో వేచి చూడాలి. ●

# స్వార్థంతోనే కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

ఆర్. కిష్టయ్య

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహంతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. "రక్త సంబంధం, సహచరత్వం, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను,సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద దినోత్సవంగా జరుపుకుంటారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందుపరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగిపోయేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టిపడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవరాండ్లతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నప్పుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్లిళ్లు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశ వృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబాన్ని అల్లుకునే ఉంటాయి.అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసుకోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవ నాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థమీదా తీవ్రప్రభావాన్ని చూపింది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరి నొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలెన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తికాదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనంరోజూచూస్తూ ఉన్నదే.అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు.డబ్బుసంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడంలేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్నమయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసిమెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరైపోతున్నారు.దీంతో సలహాలిచ్చే పెద్దదిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరంకావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటిసమాజంలోమనకు నిత్యం కనిపించేదృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498 ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులుబనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్నకేసులు బనాయించడం ద్వారా దేశ వ్యాప్తంగా 57వేలమంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజవేసే పరిస్థితివస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించుకోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 న జాతీయ కుటుంబ సౌహార్ద దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. ●

# ఇక రౌడీషీట్ ఓపెన్ చేస్తే చెల్లదు!

ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష

సమాజంలో మనం చాలా సందర్భాల్లో ముఖ్యంగా పోలీస్ వ్యవస్థలో, కోర్టుల్లో, పలుకేసుల్లో, రాజకీయంగా రౌడీషీట్ అనే పదం వింటూనే ఉంటాం. రౌడీ షీట్ అనగానే చాలా మందికి సాధారణ ప్రజలకి ఒకరకమైన భయం, అభద్రత భావం. రౌడీ షీటర్ అనీ ఒక వ్యక్తికి ముద్రపడగానే కొంతవరకు సమాజం ఆ వ్యక్తి పట్ల చిన్న చూపు చూపిస్తుంది. కొందరు సాధారణ పౌరజీవనం నుండి గతితప్పిన యువకులు చెడు వ్యసనాలకు పాల్పడి నేరాలు చేసి కేసులు నమోదు కావటం వలన పలు పోలీస్ స్టేషన్ లలో రౌడీలుగా నమోదు అవుతున్నారు. మరి కొందరు స్థానిక పరిస్థితుల ఆధారంగా రాజకీయ క్రీడలో కక్ష పూరితంగా రౌడీలుగా బలవంతంగా నమోదు అవుతున్నారు. నేటి కాలంలో అయితే రాజకీయనాయకులే కొందరు పోలీస్ అధికారుల సహాయంతో కక్ష పూరితంగా రౌడీ షీటర్‌లను ఉత్పత్తి చేస్తున్నారు ముద్రవేస్తున్నారు. స్థానికంగా ఎదుటి వ్యక్తి అంటే గిట్టనివారు ఇతర ప్రత్యర్థుల మీదా పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు చేయించి ఎదుటి వ్యక్తి వినాశనాన్ని కోరుకుంటున్నారు. ఇది ఒక రకమైన విద్వేషంగా చెప్పవచ్చు. ఒక వ్యక్తి పదేపదే అలవాటుగా నేరాలకు పాల్పడితే అతనిపై పోలీసులు రౌడీషీట్‌నూ నమోదు చేయటాన్ని రౌడీ షీట్ అంటారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్అభ్యర్థన మేరకు సిపి,ఎసిపి, డిఎస్పీ, లాంటి ఉన్నత పోలీసు అధికారులు రెండూ,లేదా మూడు కంటే ఎక్కువ కేసులూనమోదు కాబడిన వ్యక్తుల మీద రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నచిన్న నేరాలకు కాకుండా పబ్లిక్ ఆర్డర్‌కూభంగం కలిగిన సందర్భాల్లో జడ్జిగారి అనుమతితో ఓపెన్ చేయాలి. అది కూడా హిస్టరీ షీట్ మాత్రమే రౌడీషీట్ ఎంత మాత్రం కాదు అని అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 2500 పైగా రౌడీషీట్స్ ఓపెన్ చేశారని గణాంకాలు చెప్తున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పిఎస్ఓలు పోలీస్ పరిపాలన మార్గదర్శకాలు తెలంగాణలో కూడా దత్తతకు తీసుకున్నాము. వాటి ఆధారంగానే రౌడీషీట్‌లు నమోదు చేస్తున్నారు. రౌడీషీట్లు ముఖ్యంగా భూ మాఫియా చేసే వారిపై, సెటిల్మెంట్‌లు చేసేవారిపై, హత్యా కేసులు ఉన్న వారిపై, ఇవ్ టీజర్స్ పై, దోపిడీలు చేసే వారిపై రౌడీషీట్లు నమోదు చేస్తున్నారు పోలీస్‌లు. భూ సమస్యలు ఉన్నవారిపై, చిన్నచిన్న నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని పోలీస్ స్థానిక రాజకీయాలకు తలొగ్గి సామాన్యుల మీద రౌడీషీట్లు నమోదు చేసినా సంఘటనలుకోకొల్లలు. ఇంటి పక్కవాళ్లతో విభేదాలు, ద్వేషం, అసూయ, రాజకీయ కక్షలు లాంటి కారణాల చేత కూడా రౌడీషీట్లు నమోదు చేస్తున్నారు పోలీస్ అధికారులు. రాజకీయ జోక్యంతోనే రౌడీషీట్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. రౌడీషీట్‌కు ఎఫ్ఐఆర్ ఉండదు, కేసు ఉండదు. పోలీస్ స్టేషనులో పలు కేసులూ నమోదు అయినప్పటికీ చట్టం ప్రకారం రౌడీషీట్ ఓపెన్ చేయటంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ జస్టిస్ ఇవిఎస్ సోమయాజులు సంచలనమైన తీర్పునూ వెలువరించారు. ఆ తీర్పు ప్రకారం వ్యక్తిగత వివరాలను, చిరునామాలను పలు పోలీస్ స్టేషన్లో ప్రదర్శించటం చెయ్యరాదు. అలాగే నిందితుడి తలపై ముసుగు వేసి, లేదా బహిరంగంగా ప్రెస్‌మీట్ పెట్టి వీరు రౌడీలు అనీ చెప్పటానికి కూడా వీలు లేదనీ, ఫోటోస్, వేలి ముద్రలు కూడా తీసుకోవటానికి పోలీసులకు లేదని, వ్యక్తిగత గోప్యతా హక్కులను బంగపరచటానికి



పోలీస్‌లకు అధికారం లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు కెఎస్ పుట్టుస్వామి కేసులో ఇచ్చిన తీర్పును ఉల్లంఘించరాదని పేర్కొంది. కాబట్టి నిందితులను రౌడీలు అని చెప్పటానికి పోలీసులకు ఎంత మాత్రం అధికారం లేదు. రౌడీ షీట్ ఓపెన్ చేస్తే పోలీస్‌ల పై క్రిమినల్ అండ్ సివిల్ కేసులు వేయొచ్చు. పోలీస్‌లు చట్టబద్ధత లేని రౌడీ షీట్ ఓపెన్ చేస్తే సదర్ పోలీస్ అధికారిపై క్రిమినల్‌కేసులు, సివిల్ కేసులు, పరువు నష్టం దావా కేసులు వేయొచ్చు. అలాగే కోర్టు ధిక్కరణ కేసులు కూడా నమోదు చేయవచ్చు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కె.యస్.పుట్టుస్వామీ కేసులో, ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ ఈవీఎస్ సోమయాజులు ఇచ్చిన తీర్పులో పేర్కొన్న అంశాలను బేస్ చేసుకోవచ్చును. స్వయంగా హైకోర్ట్ రౌడీషీట్ ఓపెన్ చేస్తే కోర్ట్ ధిక్కరణ కేసులు నమోదు చేయాలని పేర్కొనటం గమనార్హం. చాలా మంది రౌడీషీట్ నమోదు అయిన వ్యక్తులూ, సామాన్యులు రౌడీషీట్ ఓపెన్ కాగానే ఇక వారి జీవితం ముగిసిందని జీవితం ప్రమాదంలో పడింది అనీ ఆత్మనున్యత భావంలో వెళ్తున్నారు. ఈ సమస్య నుండి ఎలా బయటపడాలో చాలా మందికి తెలియదు. ఒక రౌడీ షీట్ క్లోజ్ చేయాలంటే ఒకటీ పోలీస్ అధికారులు చేస్తారు. రెండోది కోర్టు చేస్తుంది. పోలీస్ అధికారుల దృష్టిలో సదరు రౌడీ షీట్ నమోదు కాబడిన వ్యక్తి ప్రవర్తనలో మార్పు వచ్చిందని భావించి అతనిపై ఎలాంటి క్రిమినల్ కేసులో లేకుంటే జిల్లా స్థాయి పోలీస్ ఉన్నత అధికారి ఎస్.ఎచ్.ఓ సూచన మేరకు తొలగించవచ్చు కానీ ఎలాంటికేసులు లేకున్నా,కేసులు కోర్టులలో కొట్టుకుపోయినా రౌడీ షీట్‌నూ పోలీస్‌లు కొనసాగిస్తున్నారు. రెండోది రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హై కోర్టులో నమోదు అయిన రౌడీషీట్‌ను సవాల్ చేస్తూ వాజ్యం వేయొచ్చు. రౌడీషీట్లకు చట్టబద్ధత లేదు కాబట్టి కచ్చితంగా కొట్టివేయబడుతుంది. **తీర్పులో ముఖ్యమైన అంశాలు :** పోలీస్ స్టాండింగ్ ఆర్డర్స్ కేవలం పరిపాలన మార్గదర్శకాలు మాత్రమే అని స్పష్టంచేసింది. రౌడీషీట్ నమోదు, కొనసాగింపు తరచూ ఠాణాల్లోకి పిలవటం, వేలిముద్రల, ఫోటోలసేకరణ, ప్రదర్శన, వ్యక్తుల గోప్యతా హక్కులను ఉల్లంగించటమేనని స్పష్టం చేసింది. పోలీస్ మార్గదర్శకాల ఆధారంగా రౌడీషీట్ నమోదుచేస్తే కోర్ట్ ధిక్కరణ కేసు నమోదు చేయాలనిస్పష్టం చేసింది. చట్టం అనుమతి లేకుండా రౌడీషీట్ నమోదు కొనసాగింపు, వ్యక్తిగత సమాచారం సేకరించవద్దని పోలీస్‌లకు తేల్చిచెప్పింది. పోలీస్ మార్గదర్శకాల పేరు చెప్పినిందితుల, అనుమానితుల ఇండ్లకు రాత్రిళ్లు వెళ్ల వద్దని చెప్పింది. వారాంతపు సెలవుల్లో నిందితుల, అనుమానితులను పోలీస్ స్టేషన్లకు పిలువ వద్దని, ఠాణాల్లో వారిని వేచిఉండేలా చెయ్యొద్దనిపేర్కొంది. స్టేషన్ దాటి వెళ్లాలంటే అనుమతి తీసుకోవాలనే షరతులు పెట్టొద్దని పోలీస్‌లకు స్పష్టం చేసింది. సుప్రీం కోర్ట్, హైకోర్ట్ గతంలో ఇచ్చిన తీర్పులను ఉల్లంఘిస్తూ రౌడీషీట్‌లు నమోదు చేస్తున్నారని పేర్కొంది. తగిన కారణాలు, విశ్వసనీయ సమాచారం లేకుండా చాలా మంది పై రౌడీషీటర్‌లుగా ముద్రా వేస్తున్నారని అంది. 1960 లో ఎపి.పిఎస్.వో ప్రవేశపెట్టినప్పుడు అవి మార్గదర్శకాలేనని ఆ జి.ఓలనే స్పష్టంగా పేర్కొన్నారు అని తెలిపింది. ఏపీ.పి.ఎస్.ఓ కు చట్టబద్ధత లెని ఏపీ.పి.ఎస్.ఓ ఆధారంగా రౌడీషీట్ నమోదు, నిఘాపెట్టడం, ఫొటోల ప్రదర్శన చేయటం కె.ఎస్ పుట్టుస్వామీ కేసులో సుప్రీం కోర్టులో ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడమే. ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రజలకు, చట్టాలపైన అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరు చట్టాలగురించి తెలుసుకోవాలి. వివిధరకాల కేసుల్లో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుల గురించి తెలుసు కొని మంచి నడవడికతో ముందుకు సాగిపోవాలి. ●

# చోరీ కేసులో నిందితుడు అరెస్టు

-రూ.10 లక్షల విలువైన 20 బైకుల స్వాధీనం

**విజయవాడ(కృష్ణలంక),నవంబరు 11,(ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు నగరంలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయాలని సిపి రాజశేఖరబాబు జారీ చేసిన ఆదేశాల మేరకు డిసిపి గౌతమిషాలి,దక్షిణ ఏసిపి యు.బంగార్రాజు పర్యవేక్షణలో కృష్ణలంక సిఐ ఎస్ఎస్ వి నాగరాజు వారి సిబ్బందితో కలిసి ఆధునిక సాంకేతికతతో ఆధారాలను సేకరించి,విస్తృత పద్ధతిలో బైకులను చోరీ చేసిన నిందితుడిని వల వేసి పట్టుకున్నారు.ఎసిపి బంగార్రాజు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కృష్ణలంక క్రైం ఎస్ఐ సిబ్బందితో కలిసి కృష్ణలంక,నల్లగేటు సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో తనిఖీలను గుర్తించి పరారవుతున్న పశ్చిమ గోదావరి జిల్లా,భీమవరం,రాయలం గ్రామానికి చెందిన సందాల్గా రామకృష్ణ రాజును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సదరు రామకృష్ణరాజు సిసి రోడ్ల కాంట్రాక్టు పనులు చేస్తూ, చెడు వ్యసనాలకు బానిసై,వ్యసనాలకు,జల్సాలకు అలవాటు పడి తన



వద్ద ఉన్న మూడు స్వంత బైకులను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసి,డబ్బులు సరిపోక బైకులను చోరీ చేసి వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామని నిర్ణయించుకొని తన ఊరిలో చోరీ చేస్తే దొరికిపోతాడని వేరే చోట చోరీలు చేద్దామని నిర్ణయించుకున్నాడు. మార్చిలో భీమవరం నుండి విజయవాడకు వచ్చి బస్టాండ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న బైకును మారు తాళాలతో తీసి దానిని చోరీ చేశాడు. ఇదే విధంగా నగరంలోని కృష్ణలంక,సూర్యారావుపేట,సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీ చేసి వాటిని దాచిపెట్టాడు. ఎనిమిది నెలల కాలంలో మొత్తం 20 బూకులను చోరీ చేసి వాటిని భీమవరం దగ్గర వున్న ఒక పాడుబడిన భవనంలో దాచిపెట్టాడు. ఈ నెల 10వ తేదీ సాయంత్రం సిటీ బస్టాండు,మాధురిపుడ్ కోర్ట్ సమీపంలో పార్క్ చేసి ఉన్న వాహనాన్ని కూడ చోరీ చేసి దానిని కూడ సదరు ప్రదేశంలో దాచడానికి తీసుకెళ్తున్న సమయంలో కృష్ణలంక క్రైం పోలీసు వారికి రాబడిన సమాచారం మేరకు నల్లగేటు సమీపంలో నిందితుడిని పట్టుకున్నారు. అతని నుండి గతంలో చోరీకి గురైన బైకులను కూడ స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన కృష్ణలంక ఎస్ఐ ఎ.సూర్యనారాయణ,క్రైం హెడ్ కానిస్టేబుల్ జి.సాంబయ్య, జి.ప్రవీణ్‌కుమార్,కానిస్టేబుల్ బాబూరావులను ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు,ఇతర పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# కిడ్నీ మరణ మృదంగాలతో మరో ఉద్దానం స్టేజ్ దాటిన ఎకొండూరు మండలం

## డిసిఎం పవన్ పర్యటించాలని బాధితుల ఆశ

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు గిరిజన మెట్ట మండలంలో కిడ్నీ మహమ్మారి వ్యాధి గత 20 సంవత్సరాల నుండి తీవ్ర ఉధృతరూపం దాల్చుతుండటంతో శ్రీకాకుళం జిల్లా మరో ఉద్దానం కంటే దారుణంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు వ్యాధి మహమ్మారితో ప్రాణాలు గాలిలో కలిసిపోతుండటంతో




శ్రీకాకుళం జిల్లా మరో ఉద్దానం కంటే దారుణంగా కిడ్నీవ్యాధిగ్రస్తులు వ్యాధి మహమ్మారితో ప్రాణాలు గాలిలో కలిసిపోతుండటంతో హడలిపోతున్నారు. ముఖ్యంగా ఈ మండలంలో గిరిజన తండా గ్రామాల్లో ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధిక సంఖ్యలో బాధపడుతున్నారు. గిరిజనులు తాగే నీటిలో సిలికాన్ ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండటంతో వీరు ఎక్కువ మంది ఈ వ్యాధి బారిన పడి మంచాల్లో మూలుగుతూ లక్షలాది రూపాయలు ఉన్న కొద్దిపాటి ఆస్తులను అమ్ముకుని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ కిడ్నీ డయాలసిస్ వ్యాధితో మృత్యు ఘంటికలు మోగిస్తున్నారు. మండలంలోని చైతన్యనగర్ తండాకు చెందిన బానావతు రామ్‌జీ గత కొన్నేళ్లుగా ఈ వ్యాధితో బాధపడుతుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఈ నెల 10వ కన్నుమూశాడు. ఈ గిరిజన మెట్ట మండలం మరో ఉద్దానం స్టేజీ దాటి మరణ మృదంగం మోగిస్తున్నా ఈ మండలంలో డిసిఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తే తప్ప ఈ ప్రాంతానికి కృష్ణాజలాల పైప్‌లైన్ ద్వారా సరఫరా డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, రోగులకు సరైన మందులు పౌష్టికాహారం అందుతుందని గిరిజన బాధితులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఒక్క రూ.10వేలు నెల పింఛన్ తప్ప వీరికి ఏ మాత్రం ప్రభుత్వ సౌకర్యాలు అందడం లేదు. గిరిజనేతరులు ఈ వ్యాధితో మృతి చెందితే రూ.10వేలు మట్టి ఖర్చులు అందించడం లేదు. ఇకనైనా డిసిఎం పవన్‌కళ్యాణ్ ఈ మండలంలో పర్యటించి మరో ఉద్దానం స్టేజీ దాటిన పరిస్థితిని అదుపు చేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అమరుడు

**తిరువూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ డే సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి



వేడుకల్లో పాల్గొన్న తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మైనార్టీ వెల్ఫేర్ డే యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రసంగిస్తూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గొప్పదనం వివరించారు.

# హైదరాబాద్‌లో అపర కన్‌స్ట్రక్షన్స్ అపర డెక్కన్‌టౌన్ ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** దక్షిణభారతంలో ప్రముఖ రియల్‌ఎస్టేట్ డెవలపర్ అపర కన్‌స్ట్రక్షన్స్ టౌన్తో అల్తాటా లగ్జరీ లివింగ్‌కు సంబంధించిన నూతన శ్రేణి వ్యూహాన్ని అనుసరిస్తూ ప్రతిష్టాత్మక టౌన్‌షిప్ అపర లగ్జరి రెసిడెన్షియల్ ను ప్రారంభించినట్లు అపర కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు ప్రకటించారు. రు.2,851 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో హైఎండ్ రెసిడెన్షియల్ విభాగం యొక్క సకైలైను పునర్వ్యవచిస్తుందని నగర అధునాతన విలాసాన్ని మిళితం చేస్తుందన్నారు.

# అక్రమ పొగాకు వ్యాపార నిర్మూలనకు పిఎంఐ బలోపేతం

**విజయవాడ, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** చట్టవిరుద్ధమైన పొగాకు వర్తక నివారణపై తన నిబద్ధతను బలపరుస్తూ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ పిఎంఐ భారతదేశ అనుబంధ సంస్థ మరో ముందడుగు వేసింది. ఇటీవల ఏడాది భారతదేశంలో పెరుగుతున్న అక్రమ పొగాకు వ్యాపారాన్ని నిరోధించడానికి వీలుగా అంతర్జాతీయ నెట్వర్క్‌పై ఇంటెలిజెన్సు ను పంచుకోవాలని పేర్కొనట్లు సంస్థప్రతినిధులు ప్రకటించారు. భారతదేశంలోని సిగరెట్ పరిశ్రమలో నాలుగింట ఒకవంతు వాటాను అక్రమ పొగాకు వ్యాపారం కలిగి వుందని పొగాకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా టిఐఐ తెలిపిందన్నారు.

# మారుతినుండి సరికొత్త డిజైర్ ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, 360 హెచ్‌డియు కెమేరా, సుజుకి కనక్ మరియు సరికొత్త ఎల్ఈడీ క్రిస్టల్ విజన్ హెడ్ ల్యాంప్స్ వంటి శ్రేణిలో మొదటి ఫీచర్లతో సరికొత్త డిజైర్‌ను మార్కెట్లో ఆవిష్కరించినట్లు మారుతి సుజుకి ప్రతినిధులు ప్రకటించారు. ప్రపంచంలోనే ఉత్తమమైన థర్మల్ సామర్థ్యంలో ఒకటిగా నిలిచిన జడ్‌సిరీస్ 1.2 లీ ఇంజన్‌తో, పెట్రోల్ ఎంటిలో 24.79 కిమి/లీ సామర్థ్యంతో, ఎస్-సిఎన్‌జి పవర్‌ట్రైన్స్‌లో 33.73 కిమి/కెజి యొక్క ఇంధన సామర్థ్యంతో భారతదేశంలోనే అత్యంత సామర్థ్యం గల సిడాన్‌గా నిలిచిందన్నారు.

# ఫినో బ్యాంక్ సేవింగ్ అకౌంట్ గుల్లక్ ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** ఖాతాదారులతో పొదుపే చేయించడమే లక్ష్యంగా సేవింగ్ ఎకౌంట్ గుల్లక్‌ను ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయాతుల్లా తెలిపారు. విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ప్రక్రియను సులువుగా, సరళంగా, సౌకర్యవంతంగా మార్చామన్నారు. ఇపుడు ఖాతాదారులు తమసేవింగ్స్‌ను ఆదా చేయడంపై దృష్టిపెట్టామన్నారు. ఖాతాదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో భాగంగా అనేక ప్రయోజనాలు అందించేందుకు ఈ అకౌంట్ ప్రారంభించామన్నారు. ఫినోబ్యాంక్ 25000 మర్చంట్ పాయింట్లలో దీనిలోనైనా గుల్లక్ ఖాతా తెరవవచ్చన్నారు. రు.వెయ్యి కనిష్ట ఖాతా బ్యాలెన్స్‌తో ఎటువంటి చార్జీలులేకుండా నగదు డిపాజిట్లు చేయవచ్చన్నారు. మెట్రోయేతర ప్రదేశాల్లో ఏడు ఉచిత ఎటిఎం లావాదేవీలను పొందవచ్చన్నారు. రూపే డెబిట్ కార్డ్స్‌పై ఆఫర్లను ఆస్వాదించవచ్చన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా వుందన్నారు. ఇందులో భాగంగా ఖాతాదారులు నెలలో కనీసం రు.500 విలువైన ఐదు యుపిఐ లావాదేవీలు ఫినోపే మొబైల్ యాప్‌ద్వారా చేయడం గానీ, ఫినో భాగస్వామ్య బ్యాంకు ద్వారా కనీసం రు.5వేలు ఒక సంవత్సరం ఫిక్స్ డిపాజిట్ చేయడంగానీ, ఖాతాలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకం క్రెడిట్ కావడం గానీ వుండాలన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటి వున్నా ఖాతాలో వెయ్యి కన్నా తక్కువ బ్యాలెన్స్ వున్నా కనీస బ్యాలెన్స్ రుసుములుండవన్నారు. గుల్లక్ (పిగ్గిబ్యాంక్) ప్రాముఖ్యత కలిగిందన్నారు.

# విజయవాడ వార్త



# ఫిర్యాదును శాఖాధిపతులే స్వయంగా పరిశీలించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 11,ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును శాఖాధిపతులే స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్ళి పరిశీలించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాంయలోని కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం ప్రజా పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ ప్రజల ననుండి వచ్చిన సమస్యలకు శాఖాధిపతులు స్వయంగా తామే ఫీల్డ్‌లో పరిశీలించి సమస్యను సత్వరంగా పరిష్కరించాలన్నారు. సోమవారం జరిగిన ఈ వేదికలో అత్యధికంగా ఇంజనీరింగ్,టౌన్‌ప్లానింగ్ విభాగంలో నాలుగు ఫిర్యాదులు అందాయి. ప్రజారోగ్యంలో-3,రెవిన్యూ-2 మొత్తం మీద 13



ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ వేదికలో అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్)డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,డిప్యూటీ కమీషనర్(రెడిన్యూ) జి.సృజన,ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ,కుమారి, జాయింట్ డైరెక్టర్,ఇన్చార్జి పిఓ(యుసిడి) డాక్టర్ లత,ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్,డిఎఫ్ఓ మాల్యాద్రి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు చట్టాలపై అవగాహన

**కంచికచర్ల నవంబర్ 11 ప్రభాతవార్త:** బాలల చట్టాలపై అవగాహన సదస్సును ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల జిల్లాలోని పరిషత్ హై స్కూల్ నందు సోమవారం ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కిషోరీ వికాసం బేటి బబచావో -భేటీ బడావో అనగా 11 సంవత్సరాలు నుంచి 18 సంవత్సరా నిండిన బాల బాలికలకు బాలల చట్టాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భాగ్యరేణుక ఎంపీడీవో లక్ష్మీ కుమారి ఎంఈవో బాలాజీ ఏపిఎం శ్రీనివాస్ లతో



పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎన్ఎం, సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్ దొడ్డక వాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు క్రీడలో రాణించాలి

**వీరులపాడు నవంబర్ 11 ప్రభాతవార్త:** వీరులపాడు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థి దశనుంచే మంచి



క్రమశిక్షణ కలిగి ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఎస్సై విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీషా పీటర్ సుపీరియర్ సిస్టర్ జెస్సీ, ఉపాధ్యాయులు సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జుజ్జూరు రోడ్డుకు మరమ్మతులు

**కంచికచర్ల నవంబర్ 11 ప్రభాతవార్త:** జుజ్జూరు రోడ్డునందు ప్రజల ప్రయాణం సాగించాలంటే పలు రకాల ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, నందిగామ నియోజకవకర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాను సారం తాత్కాలిక మరమ్మత్తులు గావిస్తున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సోమవారం పేర్కొన్నారు. తాత్కాలిక పనులు చేపట్టిన జుజ్జూర్ రోడ్డు పనులను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ ఈ జుజ్జూరు రోడ్డు నందు ప్రతిరోజు వందలాదిమంది వాహనాలతో పాటు పలు గ్రామాల ప్రజలు, పలు ద్విచక్ర వాహనదారులు ప్రయాణం సాగించాలంటే నాన్నరకాల ఇబ్బందులు పడుతున్నారని



ఎమ్మెల్యే దృష్టికి వెళ్లగా అర్జెంటుగా ఆ రోడ్డును మరమ్మత్తులు వెంటనే చేయించాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగం బాబుకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కోగంటి వెనువెంటనే రోడ్డు మరమ్మత్తులను జెసిబి ద్వారా తాత్కాలిక రోడ్డు మరమత్తు పనులను చేపట్టడం జరిగిందని కోగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్, నన్నపనేని సీతారామరాజు దాసరి రాము, ఐటిడిపి ప్రదీప్ బూత్ కన్వీనర్ జంపాని రాజేంద్రప్రసాద్ గ్రంధి దుర్గారావు కొండూరు శరత్ నాదెండ్ల కృష్ణ దివ్వెల కోటి.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**నందిగామ నవంబర్ 11 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట్లాడాయి. కార్తీకమాసం రెండో సోమవారం కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం గోళ్ళమూడి శంభు లింగేశ్వరస్వామి దేవాలయం, దాములూరు పల్లగిరి, నందిగామలోని రామలింగేశ్వరస్వామి దేవాలయాలు భక్తుల పోటెత్తారు. తెల్లవారుజామున పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు ఆలయాల వద్ద బారులుతీరి స్వామివారని దర్శించుకున్నారు. ఆదిదేవులకు మహన్యాస పూర్వక ఏకదాశి రుద్రాభిషేకాలు బిల్వ పుష్ప అర్చన పూజలు జరిగాయి, ఆలయాల ప్రాంగణంలో భక్తులు కార్తీక జ్యోతులు వెలిగించి దీపలక్ష్మికి పూజలు చేశారు.



## లింగాల శివాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు నిర్వహణ

**వత్సవాయి నవంబర్ 11 ప్రభాతవార్త:** మండలంలోని లింగాల గ్రామంలో మునేటి ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం నందు కార్తీక మాస రెండవ సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ ధర్మకర్తగా



ఉన్న ఈ ఆలయంలో కమిటీ సభ్యులు సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలకు కావలసిన అన్ని ఏర్పాట్లను భక్తులకు సమకూర్చారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కార్తీకమాస రెండవ సోమవారం ను పురస్కరించుకొని ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కృష్ణావాటర్ పైప్‌లైన్ నిర్మాణంలో డొల్లతనం

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కృష్ణాజలాల సరఫరా కొరకు గుత్తేదార్ నిర్వహిస్తున్న పైప్‌లైన్ పనుల్లో డొల్లతనం కనబడుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఈ పైప్‌లైన్ ఏర్పాటు కోసం తవ్వుతున్న గోతులను సరిగా తవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా పైప్‌లైన్ గుమాస్తాల ద్వారా నాసిరకం పనులు చేయిస్తున్నాడని గుత్తేదార్ కనీసం పనుల వద్ద ఉండకుండా గుమాస్తాలకు అప్పగించడం



అలాగే సంబంధిత ఆర్‌డబ్లుఎస్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే గుత్తేదార్ లక్షలాది రూపాయల పైప్‌లైన్ పనులు చేయించడం గుత్తేదార్ లేకపోవడంపై ప్రజలు ఆక్షేపించారు. ఈ పైప్‌లైన్ కోసం తవ్విన గోతులను పూడ్చడానికి సరిగా మట్టి తోలించకుండా ఆ మట్టిలోనే గోతులు పూడ్చడం వల్ల ఇటీవల భారీ వర్షాలకు పైప్‌లైన్ గోతులు ఏర్పడి ప్రమాదాలకు నెలవుగా మారిందని పలువురు వాహనదారులు గుత్తేదార్ వైఖరిని విమర్శించారు. గ్రామాల్లో ఈ పైప్‌లైన్‌ను డ్రైన్లలో కచ్చా డ్రైన్లలో తవ్వి పైపులు వేయడం వల్ల అవి లీకేజీ అయ్యే పక్షంలో డ్రైన్ల నీరు కృష్ణా శుద్ధి జలాలతో సరఫరా అయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ మండలంలోని చీమలపాడు, కృష్ణారావుపాలెం, గొల్లమందల గ్రామాల్లో జరిగే నాసిరకం పైప్‌లైన్ నిర్మాణంపై పనుల్లో డొల్లతనంపై గుత్తేదార్‌పై చర్యలు తీసుకుని నాణ్యతగల పనులు చేయించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వాలంటీర్ల వ్యవస్థ రద్దుతో సచివాలయ ఉద్యోగుల హైరానా

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తొలగించడంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు పంపినీ చేయడం కోసం సచివాలయాల ఉద్యోగులు ఒక్కో లబ్దిదారుడి ఇంటికి ఉదయం నుండి సాయంత్రం వరకు 4,5 సార్లు ఇళ్లకు వెళ్లాల్సి రావడంతో సచివాలయాల ఉద్యోగులు తీవ్ర హైరాన చెందుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నియమించిన వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయమని వారికి నెలకు రూ.10వేలు గౌరవ వేతనం చెల్లిస్తామని కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం అమలు కాకపోవడంతో వివిధ వర్గాల లబ్దిదారులు వివిధ పనులపై వెళ్లే ప్రజలు తిరిగి సచివాలయాలకు తహశీల్దార్ కార్యాలయాలకు తదితర కార్యాలయాలకు వెళ్లాల్సి రావడంతో గత వాలంటీర్ల వ్యవస్థే బాగుందని ఈ కూటమి ప్రభుత్వ విధానంతో లబ్దిదారులు బేజారెతుతతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు కావస్తున్నా సూపర్ 6 పథకాల్లో ఒక ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ తప్ప ఏదీ అమలు కాలేదని దీపం-2 పథకంతో ముందుగా సిలెండర్‌కు డబ్బులు చెల్లించే విధానంతో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అంటే ఈ విధానమేనా అని మహిళలు పలువురు లబ్దిదారులు నిట్టూరుస్తున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500/- అమ్మదీవెన నగదు మంజూరు లేక కూటమి ప్రభుత్వ విదానాన్ని విమర్శిస్తున్నారు. ఇకనైనా కొత్తగా వాలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి సకాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకొని తమ కష్టాలను తొలగించాలని తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల ప్రజలు మహిళలు కోరుతున్నారు.

# సీసీఐ ద్వారా వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలి ఏపీరైతు సంఘం డిమాండ్

**నందిగామ నవంబర్ 11ప్రభాతవార్త :** నందిగామ మార్కెట్ యార్డ్ నందు సిసిఐ ద్వారా వెంటనే పత్తి కొనుగోలు ప్రారంభించాలని ఏపీ



రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం పత్తికొనుగోలు జరపాలని ఏఎంసీ కార్యదర్శి కి వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పత్తి రైతులు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. బయట వ్యాపారస్తులు క్వింటాకు 5 వేలకు మించి ధర ఇవ్వటం లేదని అన్నారు. అసలే చీడపీడలతో దిగుబడి లేక ఇబ్బంది పడుతుంటే వచ్చిన కొద్దిపాటి పత్తికి కూడా ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్తికి క్వింటాకు 12000/- పలుకుతుంటే మనదేశంలో క్వింటా మద్దతు ధర 7510/- నిర్ణయించడం శోచనీయం అన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నందిగామ శాసనసభ్యురాలు మార్కెటింగ్ యార్డు నందు ఆర్భాటంగా ప్రారంభించిన సీసీఐ కొనుగోలు కేంద్రం పనిచేయకపోవడం శోచనీయమన్నారు. సీసీఐ గుమస్తాలు గ్రామాలలో తిరిగి రైతులను ప్రతి అమ్ముకోవాలంటే గుంటూరు పత్తి మిల్లుకు తీసుకురమ్మని అడుగుతున్నారు. దానివల్ల రైతులకు ట్రాన్స్‌ఫర్ట్ అదనపు భారం పడుతుందని నందిగామ మార్కెట్ ద్వారానే సిసిఐ పత్తి కొనుగోలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాయుడి. వెంకటేశ్వరరావు, తుమ్మల నాగేశ్వరరావు , కొండ , లక్కి శెట్టి కృష్ణ కౌలు రైతులు సంఘం నాయకులు గుమ్మల ఏడుకొండలు సిఐటియు నాయకులు కె గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కూలి రేట్లను వెంటనే పెంచాలి సిఐటి నాయకుల డిమాండ్

**నందిగామ నవంబర్ 11 ప్రభాతవార్త:** నందిగామ రైతుబజార్ ముఠా కార్మికులకు కూలి రేట్లు తక్షణమే పెంచాలని రైతు బజార్లో నెలొకన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రైతు బజార్ ఎస్టేట్ అధికారికి సిఐటియు నాయకులతో పాటు కూలీలు విన్నవించుకోవడం జరిగినది. అనంతరం రైతు బజార్ కూలి రేట్లుపెంచాలని ఎస్టేట్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ రైతు బజార్లో గత 15 సంవత్సరాలనుండి హమాలీ/ముఠా



కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నాము. మాకు గత 5 సంవత్సరాల క్రితం నిర్ణయించిన కూలి రేట్టే ఇప్పటికి అమలవుతున్నాయి. ఈ కాలంలో అన్ని నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు , కరెంట్ బిల్లులు, విద్య, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. పెరిగిన ధరలు ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లతో పోల్చితే జీవనం గడపటం కష్టతరంగా మారింది. ఆర్థికంగాఅనేక ఇబ్బందులు పడుతూ అప్పులపాలవుతున్నాము. ఈ నేపథ్యంలో ఈ క్రింది విధంగా కూలి రేట్లు పెంచవలసినదిగా తమకు విజ్ఞప్తి చేయుచున్నాము. కూరగాయల బస్తా 1కి 15/- రూపాయలు ఇవ్వాలని కోరాము. ప్రతి సంవత్సరం జనవరిలో ఐదు రూపాయలు చొప్పున కూలి రేటు పెంచాలని కోరుతున్నాము. నందిగామ రైతు బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ నందిగామ కమిటీ ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్, షేక్ రఫీ ,గెడిసె. దేవరాజు దామాల ముక్కంటి, యాదవుల మరియన్న, సాయిగోపి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం రెండవ సోమవారం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**కంచికచర్ల నవంబర్ 11 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణంలో మరియు మండల పరిధిలోని శివాలయాలు భక్తులో కిటకిటలాడాయి కార్తీక మాసంలో రెండవ సోమవారం కావడంతో తెల్లవారుజామున నుండే భక్తులు తలస్నానం చేసి శివాలయంలో దీపారాధన చేసి, తులసి పూజ గావించి, స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకాటాక్షలకు పాత్రులైనారు. తెల్లవారుజాము నుండే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కంచికచర్ల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి పాత శివాలయంలో ప్రధాన అర్చకులు కాకాని పవన్ శర్మ బాబి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు గోత్రనామాలతో



పూజలు నిర్వహించడం జరిగినది. బైపాస్ రోడ్డు నందు గల శ్రీ శివసాయి క్షేత్రంలో కార్తీకమాసం అభిషేకాలు అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు కాకాని హనుమంతు సుమన్ శర్మ తెలిపారు. అదేవిధంగా శ్రీ శివ సాయి క్షేత్రంలో అయ్యప్పస్వామి మహోత్సవం జరుగుతుందని, ప్రతి రోజూ దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు నంబూద్రి పద్మభూషణ్ పప్పస్వామి తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో గొట్టుముక్కల పరిటాల చెవిటికల్లు , కునికినపాడు, మున్నలూరు, కొత్తపేట గనిఆత్కూరు, కీసర గ్రామాలలో శివాలయాలు కార్తీక మాసం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# తిరువూరు నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సులు

ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఏపిఎస్ఆర్‌టిసి డిపో నుండి ఈ నెల 13న బుధవారం సాయంత్రం అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు ప్రవేశపెడుతున్నట్లు డిపో మేనేజర్ ఎ సుబ్రహ్మణ్యం సోమవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 13న సాయంత్రం తిరువూరు నుండి బయలుదేరి 14 గురువారం ఉదయం కాణిపాకం చేరుకుని దర్శనానంతరం శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని గురువారం రాత్రి పౌర్ణమి సమయానికి అరుణాచల క్షేత్రం చేరుకుని గిరి ప్రదక్షిణ, దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం 15న శుక్రవారం నాడు కంచి తిరుత్తణి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి దర్శనానంతరం 16న శనివారం రాత్రికి తిరువూరు చేరుకుంటుందని డిఎం సుబ్రహ్మణ్యం తెలిపారు. 2+2 పుష్‌బ్యాక్ సీట్లు కల్గి ఉన్న బస్సు అప్ అండ్ డౌన్ ధర తిరువూరు నుండి రూ.2800/- విజయవాడ నుండి రూ.2500. ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ నెంబర్ 95184లో భక్తప్రయాణీకులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవడం గాని లేదా ఏపిఎస్ఆర్‌టిసి రిజర్వేషన్ కౌంటర్ నుండి టికెట్లు పొందవచ్చని డిఎం తెలిపారు. ఈ సదావకాశాన్ని భక్త ప్రయాణీకులు వినియోగించుకుని సంస్థ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా డిఎం కోరారు. ఇంకా ఇతర వివరాలకు 9885661835 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని వసతి భోజన ఖర్చులు ఎవరికి వారే భరించాలని డిఎం సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాలకు మేలు చేసేలా రాష్ట్ర బడ్జెట్ : ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, నవంబరు 11 ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచక ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి చేరిందని, రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా, ఉపాధి లేకుండా, కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేని స్థితికి చేర్చారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, నీరుదలకు, పంచాయతీ రోడ్లకు ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు. రాష్ట్రం మున్ముందు రోజుల్లో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశ్రావి



ఒకంగా పురోగతి చెందితే యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతా యన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా బడ్జెట్ ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యం వహించబడ్డ రాష్ట్ర రైతాంగానికి ఊరటనిచ్చే బడ్జెట్ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అందించే బడ్జెట్ అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు.

## షరీఫ్, అహ్మద్‌లకు ఘన సన్మానం

**పిడుగురాళ్ల, నవంబరు 11 ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన మాజీ శాసనమండలి చైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్‌లను మైనార్టీ నేతలు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. సోమవారం జాతీయ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలీ, ఉపాధ్యక్షుడు షేక్ సైదావలి, అధికార ప్రతినిధి గుత్తికొండ సుభాని, మీడియా కోఆర్డినేటర్ షేక్ ఖలీల్, గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు షేక అబ్దుల్లా ఆఫీసాబ్, ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబ్, పిడుగురాళ్ల పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ సైదా, దాచేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు నాయబ్ అబ్దుల్లా, పిడుగురాళ్ల పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షుడు మస్తాన్‌వలి, గురజాల నియోజకవర్గ మైనార్టీ నేత జానీబాషా, బీసీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, బ్రాహ్మణపల్లి మైనార్టీ నేత షేక్ ఆర్‌టీఏ సైదా తదితరులు పాల్గొన్నారు.



## కండ్లకుంటలో ఉచిత మెగా వైద్యశిబిరం

**మాచర్ల, నవంబరు 11 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని శ్రీకృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి ముఖ్యఅతిథులుగా శ్రీకృష్ణ జనరల్ హాస్పటల్ వైద్యులు గుర్రం రాజశేఖం రెడ్డి హాజరయ్యారు. ఈ శిబిరంలో 360 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన వైద్యశిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడంతోపాటు ఆహారపదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజిస్తే మంచిదన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామపెద్దలు, నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## నిత్యావసరాల ధరలను నియంత్రించాలి: సీపీఎం

**మాచర్ల, నవంబరు 11 ప్రభాతవార్త:** నిత్యావసరాల ధరలను నియంత్రించాలని సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయ న్నారు. సామాన్యులు కొనలేని స్థితిలో ధరలు ఉన్నాయన్నారు. బియ్యంతోపాటు కందిపప్పు, నూనె, గోధుమలు, ఉప్పు, పప్పుదినుసులు, ఉల్లిగడ్డలు వంటి 18 రకాల నిత్యావసర వస్తువులను చౌక ధరలకు దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలన్నారు. బస్టాండ్ కూడలి, అంబేద్కర్ సెంటర్, మున్సిపల్ సెంటర్, రింగురోడ్డు వరకు సాగిన ఈ ర్యాలీలో నిత్యావసరాల ధరలు తగ్గించాలంటూ పలు నినాదాలు చేశారు. అంతేకాకుండా జమిలి ఎన్నికలను తిరస్కరించాలని, రాష్ట్ర హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పలు కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ వెంటనే ప్రారంభించాలి


**మంగళగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి.ఎస్.ఆర్.శర్మ, ప్రధాన కార్యదర్శి బిజె గాంధీలు మంగళగిరి శివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 114ను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ అధికారులను అనేకసార్లు కలసి విన్నవించినా క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. విధిలేని పరిస్థితిలో వినూత్న రీతిలో దశల వారీ కార్యక్రమానికి అసోసియేషన్ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ పిలుపులో భాగంగా గతనెల 14నుంచి 19వరకు పసుపు రిబ్బన్లతో విధులకు హాజరవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులను, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలసి విన్నవించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4వేల మంది లెక్చర్లు కాంట్రాక్టు బేసిక్ లతో పనిచేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో జీవితం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 114ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డిగ్రీ కళాశాల ప్రధాన కార్యదర్శి డి.రాజు, గుంటూరు జిల్లా అధ్యక్షులు వై రమేష్‌బాబు, కార్యదర్శి ఎం.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇసుకపై అన్ని పన్నులు ఎత్తివేసి ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నడపాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు డిమాండ్

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** ఇసుకపై అన్ని పన్నులు ఎత్తివేసి ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నిర్వహించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో బాగంగా సోమవారం పట్టణం నుంచి భవననిర్మాణ కార్మికులతో కలసి సిపిఐ, ఏఐటియుసి అనుబంధ సంస్థల నాయకులు నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుకు చేరుకొని పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా సిపిఐ చిలకలూరిపేట ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ



రాష్ట్రంలో భవననిర్మాణ కార్మికుల పరిస్థితి దార ుణంగా ఉందని, ఇసుక తవ్వకం ప్రైవేటు ఏజెన్సీ లకు ఇవ్వడం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నడపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, భవననిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తూబాటి సుభాని మేస్త్రి, నాయకులు గోపి, శ్రీను, సింగ్, సుభాని, శివకృష్ణ, జాను, రాడ్ బెండింగ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జిపిడిపి, బిపిడిపిలపై శిక్షణ

**నిజాంపట్నం, నవంబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులకు, కార్యదర్శులకు విఓ ప్రెసిడెంట్‌లకు, డిజిటల్ అసిస్టెంట్లకు జిపిడిపి, బిపిడిపి 2025-26 తయారు చేయుటకు ఈనెల 13న శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే అందరూ ఆధార్‌కార్డు జిరాక్స్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నెంబరు తీసుకురావాలన్నారు.




## గురుదేవ్ మహాసత్సంగమం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** విజయవాడ బబ్బూరి గ్రౌండ్స్ పున్నమిఘాట్‌లో ఈనెల 13వతేదిన శ్రీ రవిశంకర్ గురూజీ ఆధ్వర్యంలో గురుదేవ్ మహోత్సవం గానం-జ్ఞానం-ధ్యానం కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమ ఆహ్వానపత్రికను వారి శిష్యులు సోమవారం పట్టణంలోని మర్రి రాజశేఖర్ నివాసానికి వచ్చి ఆయనను ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆహ్వానించి అందచేశారు. అనంతరం సత్సంగమం పోస్టర్‌ను మర్రి రాజశేఖర్ ఆవిష్కరించారు.



## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా యం రాధాకృష్ణ నియామకం

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రస్తుత ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న యం రాధాకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని వైఎస్ షర్మిలారెడ్డి సోమవారం రాధాకృష్ణకు అందచేశారు. సమన్వయకర్తగా నియమితులైన రాధాకృష్ణ 2019,2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతరుపున నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా పోటీచేశారు. రాష్ట్రంలో 50 నియోజకవర్గాలకు సమన్వకర్తలను పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నియమించారు. అందులో బాగంగా చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా యం రాధాకృష్ణ నియమితులయ్యారు.




## 9వ జాతీయస్థాయి కరాటేపోటీలలో చౌదరయ్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**చిలకలూరిపేటటౌన్, నవంబర్11, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి కరాటేపోటీలలో చౌదరయ్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదివారం మంగళగిరి షాదీఖానా వేదికగా జరిగిన9వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ పోటీలలో స్కూల్ విద్యార్థులు కటా విభాగంలో యండి షాజియా (బంగారు పతకాన్ని), యం అగ్నిక, సిహెచ్ బేబి త్రిపుర, కె వైష్ణవి, యం పుర్విలు (వెండి పతకాలను), పి ప్రణీత, కె స్వాతి, జి నరేంద్ర, జి రోహిణిలు (కాంస్య పతకాలను) సాధించారు. కాగా సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి వీరనారాయణ, పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ ఎస్‌కెఎం భాషా, కరాటే మాష్టర్ రాజా తదితర ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు అభినందించారు.



## వేమారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త:** నరసరావుపేటలో నివసిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు డి వేమారెడ్డి ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో మరణించారు. కాగా ఆయన దశదిన కర్మల కార్యక్రమం సందర్బంగా సోమవారం శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నరసరావుపేటలోని వేమారెడ్డి స్వగృహానికి వెళ్లి వేమారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్తీక వనసమారాధనలతో ఆధ్యాత్మిక సమిష్టి భావన

**గుంటూరు విద్య, నవంబర్ 11, ప్రభాతవార్త :** కార్తీక వన సమారాధనలతో ఆధ్యాత్మికతతో పాటు సమిష్టిగా ముందుకు వెళ్లాలనే భావన , విష్ణుసహస్రనామ పారాయణం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు పెద్దలకు ఆటలు, తంబోలా తదితర పోటీలు పెట్టారు.




కలుగుతాయని ముఖ్యఅతిథి ప్రముఖ రచయిత ఆంధ్రభూమి పూర్వ ఎడిటర్ మార్తి వెంకట రామచంద్రశాస్త్రి అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. వెంకట రామచంద్రశాస్త్రి మాట్లాడుతూ సమితి చేపడు తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు రంగావఝ్జల లక్ష్మీపతి మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థు లకు విద్యా పారితోషికాలు అందజేయడంతో పాటు పిల్లలకు ఉచితంగా ఉపనయనాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భవన పునర్నిర్మాణ ప్రత్యేక సంచిక ముఖ్యఅతిథిచే ప్రారంభించారు. కార్తీక దామోదర పూజ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన స్వరరాగ సుధ కె.వి.సాయిబాబా శర్మ, ఆర్‌పిఎల్ నరసింహారావు గాత్రకచేరి జరిగింది. కార్యక్రమంలో 2వేల మంది బ్రాహ్మణ బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి తుళూ్ళరు ప్రకాష్, ఉపాధ్యక్షులు ఆదిరాజు శ్రీధర్, గొల్లపూడి రామ కృష్ణారావు, కర్లపాలెం బాలకృష్ణ ప్రోగ్రాం కన్వీనర్ నందిరాజు పాండురంగారావు, కార్యవర్గ సభ్యులు జివిఎల్ఎన్ సంజీవరావు, ఎం.కోదండ రామారావు, కె.సీతా రమేష్, ఎం.వెంకట కృష్ణ, మురళీమోహన్, బి.కృష్ణప్రసాద్, పి. శ్రీనాథ్, ఎం.మారుతీ రామ్ గోపాల్, ఎం.రామకృష్ణ పరమహంస, కె.సాయి బాబా శర్మ, ఎస్. రవికుమార్, ఎం.దివాకర్ శర్మ, బి. ప్రసాద్, కె.పాంచజన్య శర్మ, ఏ.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ విద్యావ్యవస్థకు మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**గుంటూరు విద్య, నవంబర్ 11, ప్రభాతవార్త :** భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ మున్నా అన్నారు. సోమవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలోఏరా ్పటుచేసిన కార్యక్రమంలో మౌలానా అబ్దుల్‌కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నా మాట్లాడుతూ భారతదేశంలో సాంకేతిక విద్యను గ్రామ గ్రామాన వ్యాప్తించే విధంగా కృషిచేసిన ఘనత మౌలానా అబ్దుల్ కలాం కు చెందుతుందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర సంగ్రామంలో పోరాటం చేసిన తన కలం ద్వారా జనాన్ని జాగృతం చేశారన్నారు. యుజిసి ఐఐఎం ల స్థాపనలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. భారతదేశంలో మతసామరస్యాన్ని చాటి చెప్పారన్నారు. అలాంటి మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచా ్చరు. కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు అనూష, అఖిల సరోజిని, రహిమా, షబీనా, గాయత్రి, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరం : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, నవంబర్11, ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో రాష్ట్రంలో ఆర్థిక కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ



నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సోమవారం నిర్వహించారు. 24 మందికి గాను రూ.13.30లక్షలు చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. గత వైకాపా పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి పూర్తిగా నిర్వీర్యం అయిందని ఆదుకునే వారు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. తెదేపా హయాంలో గతంలోనూ, ప్రస్తుతం సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలా పని చేస్తుందని పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ సతీమణి గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన, తెదేపా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదులు వేసేలా రాష్ట్ర బడ్జెట్ : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, నవంబర్11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజలకు సానుకూల నమ్మకం కలిగించేలా ఉందని ఎమ్మెల్యే జీ.వీ అన్నారు. సోమవారం కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్‌పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ళ జగన్ విధ్వంస పాలన వల్ల అతలాకూతలం అయిన ఆర్థిక వ్యవస్థకు, రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదులు వేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని రంగాలకు నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వంపై ప్రజలకు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బడ్జెట్ రూపకల్పన ఉందని పేర్కొన్నారు.



## భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం

**నూజెండ్ల, నవంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని పవిత్రమైన మనస్సుతో ఆ పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ, మండల స్థాయి ప్రముఖులు, రాజకీయ, వ్యాపారస్తులు, విద్యా వేత్తలు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**నూజెండ్ల, నవంబర్11, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్లకు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఎంపిడివో ఉమాదేవి సమీక్ష, సమావేశం సోమవారం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. 2019-24 లో మొదలు పెట్టి పెండింగ్‌లో ఉన్న గృహాలకు ఉపాధిహామీ పథకం ద్వారా రావలసిన పని దినాలకు సంబంధించి మస్టర్ రోల్స్‌ను జనరేట్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, ఏపీవో ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.



## కోతులు,కుక్కల బెడద తొలగించాలని మునిసిపల్ కమిషనర్‌కు వినతి

**వినుకొండ, నవంబర్11, ప్రభాతవార్త:** పురపాలక సంఘం పరిధిలో కోతులు, కుక్కలు, పందుల బెడద అధికంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కరించాలని కోరుతూ ఏఐవైఎఫ్ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సోమవారం అందజేశారు. కోతులు, కుక్కలు అధికమై పలు ప్రాంతాల్లో విద్యార్థులు, ప్రజలపై దాడి చేసి గాయపర్చడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దండిబోయిన వెంకటఅజయ్‌కుమార్, రమేష్, రాజు, సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ఘాటితండాలో మిరప పంటలు పరిశీలించిన ఉద్యాన అధికారి నబిరసూల్

**బొల్లాపల్లి, నవంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని ఘాటితండా నందు మిరప పంటలను ఉద్యాన శాఖ అధికారి షేక్ నబిరసూల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట తెగుళ్ళు, చీడపీడల నిరారణకు చేపటాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. వేరుకుళ్ల తెగులు నివారణకు కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొదళ్ళను బాగా తడపాలన్నారు. అలాగే తెల్లదొమ, తామర పురుగు, వైరస్ తెగులు, ఆకుమచ్చ తెగులు, పోషక లోప నివారణకు చేపటాల్సిన చర్యలను విపులంగా తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యసాయ సహాయకులు మూడావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు డైసిస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కృష్ణా వరద ముంపు ప్రాంతాలలో కిట్ల పంపిణీ

**కొల్లూరు, నవంబరు 11 (ప్రభాతవార్త) :** ఇటీవల కృష్ణానది వరద ముంపుకు గురైన ప్రాంతాలలో ముంబైకి చెందిన అమెరికాన్ హనీ వెల్ వారి సహకారంతో గుంటూరు డైసీస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 2334కిట్లను వివిధ గ్రామాలలో పంపిణీ చేయడం జరిగింది. అన్నవరపు లంక, ఆవులవారిపాలెం, క్రీస్తులంక, పెదలంక, కొత్తగూడెం వంటి వివిధ గ్రామాలలో షుమారు రూ.6వేలు విలువ చేసే అత్యవసర కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు డైసిస్ డైరెక్టర్ జైరాజ్ మాట్లాడుతూ కృష్ణానది వరద ముంపుకు గురైన గ్రామాలలో ఏదో చేయాలనే తపనతో సహాయం కోరగా ముంబైకి చెందిన అమెరికాస్ హనీవెల్ వారు ముందుకొచ్చి బాధితులకు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ముంబైకి చెందిన అమెరికాస్ హనీ వెల్ సంస్థ తరపున వచ్చిన బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్‌పర్సన్‌గా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదును నియమించాలి

### -నేషనల్ కో ఆర్డినేటర్ మాదిగ ఎంప్లాయిస్ ఇన్ఫర్మేషన్ సెల్ వ్యవస్థాపకులు ఆళ్ళమూడి ప్రభాకర్‌రావు

**కొల్లూరు, నవంబరు 11 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్‌పర్సన్‌గా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదును నియమించాలని నేషనల్ కో ఆర్డినేటర్ మాదిగ ఎంప్లాయిస్ ఇన్ఫర్మేషన్ సెల్ వ్యవస్థాపకులు యాక్టు మాజీ ఇన్‌చార్జి ఎమ్మార్పీఎస్ తెనాలి డివిజన్ మాజీ జాయింట్ కార్యదర్శి ఆళ్ళమూడి ప్రభాకర్‌రావు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి ఉన్నపుడు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేసినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మొట్టమొదటి కమీషన్‌కు మాల సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ కె.పున్నయ్య ఛైర్మన్‌గా నియమించారు. తరువాత అధికారం పొందిన అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి మాల సామాజిక వర్గానికి చెందిన మేరుగ నాగార్జున ఛైర్మన్ నియమించారు. 2014సంవత్సరంలో మీరు మరలా అధికార పొంది మాల సామాజిక వర్గానికి చెందిన కారం శివాజీ ఛైర్మన్‌గా నియమించారు. 2019సంవత్సరంలో అధికార చేపట్టిన వైఎస్ జగన్మోహనరెడ్డి ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమీషన్ విడదీసి ఎస్సీ కమీషన్‌కు మరలా మాల సామాజిక వర్గానికి చెందిన మురుడుమూడి విక్టర్ ప్రసాద్‌ను ఛైర్మన్‌గా నియమించారు. ఈ విధంగా ఎస్సీ కమీషన్ ఏర్పాటు చేసిన దగ్గర నుండి మాల సామాజిక వర్గానికి చెందిన నలుగురిని ఛైర్మన్‌గా నియమించారు. ఇప్పటి వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం రాలేదు. ఇప్పుడు 2024సంవత్సరంలో మీరు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు మీకు మా హృదయ పూర్వక అభినందనలు. త్వరలో ఏర్పాటు చేయనున్న ఎస్సీ కమీషన్‌కు ఛైర్మన్‌గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్ట్‌గా హైకోర్టు అడ్వకేట్‌గా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు నియమించి మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు.

## బాధితుడు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లిపర, నవంబరు 11 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని బొమ్మువానిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తూమాటి రాజేంద్రప్రసాద్‌పై కొందరు వ్యక్తులు దాడి చేయడంతో అతనికి గాయాలు అయిన విషయం విధితమే. ఆదివారం రాత్రి రాజేంద్రప్రసాద్ మెరుగైన వైద్యం నిమిత్తం కుటుంబ సభ్యులు గుంటూరు జిజిహెచ్‌లో చేర్పించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాస్పటల్‌కు వెళ్ళి రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్దితి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.



రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగాసాంబిరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టిడిపి నాయకులు ఆళ్ళ సురేష్‌రెడ్డి, గోవతోటి పొలేష్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయురాలుకు ఘన సత్కారం

**తెనాలి, నవంబరు 11 (ప్రభాతవార్త) :** పట్టణంలోని కెఎస్‌ఎం హైస్కూల్ నందు నాగరైతు హేమలత భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ప్రధానోపాధ్యాయులుగా నిడుబ్రోలులోని హైస్కూల్‌కు బదిలీపై వెళ్ళటం జరిగిందని కెఎస్‌ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధన హేమలత అందించారని ఆయన తెలియజేశారు. అనంతరం బదిలీపై నిడుబ్రోలు వెళుతున్న ప్రధానోపాధ్యాయురాలు హేమలతను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.



కార్యక్రమంలో స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రటరీ పద్మజ, సీనియర్ ఉపాధ్యాయులు అంబరీషుడు, శైలజ, సుభాష్, చంద్రబోస్, రమేష్, మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగపై కొందరు కాంట్రాక్టర్ల అలసత్వం

**చెరుకుపల్లి, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో నత్తనడకగా నిర్వహిస్తుండటంపట్ల ఆయా గ్రామాలలోని ప్రజలు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. రాబోవు 2 సంవత్సరాలలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుంటే కొందరు రోడ్డు నిర్మాణదారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో శంఖుస్థాపనలు చేసిన అనంతరం కొందరు కాంట్రాక్టర్లు ఇప్పటికే రోడ్లు నిర్మించటం, మరికొందరు నిర్మాణాలు చేపట్టటం జరిగింది. కానీ కొందరు కాంట్రాక్టర్లు ప్రభుత్వ లక్ష్యాలకు దూరంగా నేటికి నిర్మాణపనులను చేపట్టకపోవటంపట్ల ఆయా గ్రామాలలోని ప్రజలు నిర్వాహకులతీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో కనీస రోడ్డు సౌకర్యాలులేక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నామని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలలకే రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ కొందరు రోడ్డు నిర్మాణదారులు అలసత్వంగా ఉండటం పట్ల నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయా ప్రాంతాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో నిబంధనలకు అనుగుణంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టకపోయినా , నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా అటువంటి వారిని నిర్మాణ నిర్వహణ నుంచి తప్పించి ఔత్సాహికులకు అవకాశం కలి ్పంచాలని తద్వారా గ్రామాల్లో త్వరితగతిన అభివృద్ధి జరుగుతుందని ఆయా ప్రాంతాలలోని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## మహనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :** దేశానికి సేవ చేసిన మహనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్దానిక పార్టీ కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అడుగుజాడల్లో వారు నడిచారని తెలిపారు. తొలి విద్యాశాఖామంత్రిగా అనేక ప్రాంతాలలో ఐఐటి విద్యాసంస్ధలు, యూనివర్సిటీలను ఏర్పాటు చేశారన్నారు. ప్రపంచ దేశాలలో భారతీయులు గొప్ప



స్ధానాలలో ఉండేందుకు ఆనాడు అబుల్ కలాం విద్యా వ్యవస్ధలో వేసిన పునాదులే కారణం అన్నారు. వారి బాటలో యువత నడవాలని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్.ఖాజావలి, ఖాదర్‌బాషా, జిలానీ, రజాక్, పంగులూరి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**కార్తీకమాస పూజల్లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి...**

కార్తీక సోమవారం సందర్భంగా పట్టణంలోని శివునిబొమ్మ వద్ద ఆర్యవైశ్య కుటుంబాలు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా వల్లపుచెరువులోని గంగమ్మతల్లి గుడి వద్ద నిర్వహించిన కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రకాష్‌నగర్‌లోని నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలోనూ, దుగ్గెంపూడి వేమారెడ్డి దశదిన కార్యక్రమంలోనూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా ఎస్పీకి అర్జీదారుల నుండి 51 ఫిర్యాదులు

**నరసరావుపేట క్రైం, నవంబర్ 11 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు



ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి అర్జీదారుల నుండి 51 ఫిర్యాదులు వచ్చాయి. దీనిలో జొన్నలగడ్డ గ్రామానికి చెందిన వెంకట్రావు వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి రూ.23 లక్షలు నగదును సబ్ కాంట్రాక్టర్ కొరకు ఇవ్వడం జరిగిందని అవి తిరిగి ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాతులూరు గ్రామానికి చెందిన సుబ్బాయమ్మ ఇంటి స్థలాన్ని తాకట్టుపెట్టగా రాజశేఖర్ ఆమెను మోసం చేశారని బాధితురాలు ఫిర్యాదు చేశారు. కేసానుపల్లి గ్రామానికి చెందిన రాంబాబు ఖాతా నుండి కుమార్ సింగ్ రూ.11లక్షల 50 వేలు కాజేశారని తెలిపారు. శావల్యాపురం గ్రామానికి చెందిన యోగయ్య కుమారులు ఆస్థిని వ్రాయించుకొని అన్నం పెట్టడం లేదని వాపోయారు. గారపాడు గ్రామానికి చెందిన ఉదయ్‌లక్ష్మి ని భర్త శ్రీను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి రామకృష్ణారెడ్డి అనే వ్యక్తికి స్థలం అమ్మమని చెప్పగా అమ్ముకొని డబ్బులు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా దుర్గారావు అనే వ్యక్తి పిఈటి ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2.50 లక్షలు నగదు తీసుకొని మోసం చేశాడని బాధితుడు తెలిపారు. ఆయా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

## సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణ

**నకరికల్లు, నవంబర్ 11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నైపుణ్య గణన సర్వే ప్రారంభమవుతున్న తరుణంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కాశయ్య ఆధ్వర్యంలో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు జరిగాయి. కార్యక్రమంలో ఎంపిడిఓ కాశయ్య మాట్లాడుతూ సిబ్బందికి మొబైల్ అప్లికేషన్స్‌పై అవగాహన కల్పించామన్నారు. 15-59 మధ్య వయస్సు ఉన్న వారికి నైపుణ్యగణన సర్వే



నిర్వహించడం శిక్షణలో అందుకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేశామని ఎంపిడిఓ జి.కాశయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి కె.వి.ఎస్.ప్రసాద్, అధికారులు రామకృష్ణారెడ్డి, జేసిఓ వై.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఈసి కళాశాలలో జాతీయ విద్య దినోత్సవ వేడుకలు

**రొంపిచర్ల, నవంబర్ 11 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ విద్య దినోత్సవ వేడుకలు జరిగాయి. బేసిక్ సైన్సెస్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. దేశాభివృద్ధిలో విద్య యొక్క ప్రాధాన్యతను ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌తో పాటు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, డాక్టర్ కె.లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలి

**బాపట్ల, నవంబర్11, ప్రభాతవార్త:** అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్దానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల వారి సమస్యలు పరిష్కరించండి అంటూ అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజలు 150అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులకు మేలు జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు. వారిని తరచూ కార్యాలయాల చుట్టు తిప్పించుకోవడం మంచి పద్దతి కాదన్నారు. అన్ని మండలాలలో ల్యాండ్ బ్యాంక్, ఖాళీ భూముల వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని తాహాశీల్దార్‌లను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లిప్తత ఉండరాదన్నారు. గడువు తీరినప్పటికీ అర్జీలు పెండింగ్‌లో ఉంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నీటి తీరువా పన్నులు వసూలు చేసే బాధ్యత తహాశీల్దార్లపై ఉందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో పన్నుల వసూలు చేయకపోవడంపై ఆరా తీశారు. నిబద్దతతో పనిచేయాలని సూచించారు.

**గ్రాడ్యుయేషన్ దివ్యాంగులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ:** ఏపి విభిన్న ప్రతిభావంతుల వయోవృద్దుల సహాయ సంస్థ ద్వారా గ్రాడ్యుయేషన్ దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఉచితంగా అందజేశారు. ఏపిడిఎస్‌సిఏసి జివోవిఇన్‌వెబ్ సైట్‌లో ధరఖాస్తులు చేసుకున్న ఐటిఐ, పాలిటెక్నిక్, గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులందరికీ ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఆరుగురు దివ్యాంగులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా రూ.35వేల విలువచేసే ల్యాప్ టాప్‌లు మంజూరు చేశామన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్తకలెక్టర్ ప్రఖర్ జైన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్బన్ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి బిసీ సంక్షేమ శాఖ వసతి




గృహనికి ఆరు ఫ్యాన్లను దాతలు విరాళంగా ఇవ్వగా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఇంఛార్జ్ బిసీ సంక్షేమ శాఖ అధికారి రాజేష్ దాసు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓపి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రీవెన్స్‌కు 7 అర్జీలు

తెనాలి, నవంబరు 11 (ప్రభాతవార్త) : ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి ఏడు అర్జీలు వచ్చినట్లు మండల తహాశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తహాశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ ప్రజా సమస్యల పరిష్కార దిశగా గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం తహాశీల్దార్ గోపాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ మండల గ్రీవెన్స్‌కు మొత్తం ఏడు అర్జీలు వచ్చినట్లు వివరించారు.



ఇందులో రెవెన్యూ విభాగంలో అడంగల్‌తో పాట్లు సవరణకు 4, సర్వే కొరకు 2 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. మరొక అర్జీ ఆర్ డబ్ల్యూఎస్, చెరువు పూడికతీత విషయమై వచ్చినట్లు తెలిపారు. మండల పరిధిలోని వివిధ స్థాయి అధికారులు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యల పరిష్కారం ఎపియుడబ్ల్యూజే విధానం : జిల్లా అధ్యక్షులు నాగుల్‌మీర

**తెనాలి, నవంబరు 11 (ప్రభాతవార్త) :** పాత్రికేయ మిత్రుల సమస్యల పరిష్కారం కోసం డివిజన్ స్థాయి నుండి ఢిల్లీ స్దాయి వరకు



ఏపయూడబ్ల్యూజే పటిష్టమైన కార్యచరణతో ముందుకు వెళుతుందని జిల్లా నాయకులు పాత్రికేయులు భరోసా కల్పించారు. తెనాలి నియోజకవర్గ ఏపీయుడబ్లూ ్యజే కార్యవర్గం ఆధ్వర్యంలో కార్తీక మాస ప్రాధాన్యతను చాటుతూ సోమవారం మండలంలోని అంగలకుదురు గ్రామశివారులో గల నిమ్మ తోటలలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆహ్లాదభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్లూ ్యజే జిల్లా నాయకులు ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు. తొలుత ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు. తొలుత ఏపీయూడబ్ల్యూజే తెనాలి అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా పాత్రికేయుల కోసం కొన్ని నిర్దిష్టమైన కార్యక్రమాలను నిర్వహించే కారా ్యచరణను వివరించారు. తెనాలిలో జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు, ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ వివరించారు. జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు నాగుల్ మీరా మాట్లాడుతూ యూనియన్ తరపున పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తీసుకునే నిర్ణయాలను సంఘ సభ్యులు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు భక్త వత్సలం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏల్చూరి శివ, ఐజేయు నాయకులు ఓ.మార్కండేయులు, జిల్లా నాయకులు చొప్పర సుధాకర్, బోడపాటి మురళీకృష్ణ, నియోజకవర్గ పాత్రికేయులు బొల్లిముంత కృష్ణ, ఎన్.వెంకటేశ్వరరావు, అబ్దుల్ హకీంజాని, దీపాలతారక్ సాయినాధ్, గోపిచంద్, సిద్దెల సాయి, శరత్, ఆర్.వి.కిరణ్, కమలాకర్, సురేష్, తన్నీరు కళ్యాణ్, కంకిపాటి రమేష్, ఆలపాటి సుధీర్, సాక్షి శ్రీను, తదితర పాత్రికేయు మిత్రులతో వనసమారాధన ఆహ్లాదాన్ని పంచింది.

## ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 5 అర్జీలు

రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 11, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 5 అర్జీలు వచ్చాయని ఆర్‌డిఓ రామలక్ష్మీ తెలిపారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన సమస్యలను ఆయా మండల స్థాయి అధికారులకు పంపి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



## ఎక్సైజ్ నిబంధనలు తప్పక పాటించాలి

**నగరం(నిజాంపట్నం), నవంబరు 11, ప్రభాతవార్త :** మద్యం దుకాణలీజ్‌దారులందరూ ఎక్సైజ్ శాఖ నిబంధనలను తప్పకపాటించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ నగరం సిఐ శ్రీరామ్‌ప్రసాద్ సూచించారు. సోమవారం నగరం కార్యాలయంలో లీజుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయపాలన పాటించి మద్యం విక్రయాలు జరపాలన్నారు. ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించాలని, ఏ వ్యక్తికైనా పరిమాణంతో సంబంధంలేకుండా 3 బాటిల్స్‌లోపు



మాత్రమే విక్రయించాలన్నారు. బెల్టు షాపులు నిర్వహించటం, ప్రోత్సహించటం, సప్లై చేయటం నిషిద్ధమన్నారు. 21 సంవత్సరాలలోపు వారికి మద్యం విక్రయించరాదన్నారు. పాపులర్ బ్రాండ్ల, ఎంఆర్‌పి రేట్ల పట్టిక ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్యం దుకాణాల లీజుదారులు పాల్గొన్నారు.

## సంగీత మొబైల్స్ మేనేజర్‌పై కేసు నమోదు

**రేపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** పట్టణంలోని సంగీత మొబైల్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న వరిగంచి కమలాకర్ మొబైల్స్ విక్రయించి వచ్చిన సొమ్మును కంపెనీకి జమ చేయకుండా దుర్వినియోగం చేశాడని పట్టణ సిఐ మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంగీత మొబైల్స్ రేపల్లె శాఖలో కమలాకర్ మేనేజర్‌గా పనిచేస్తూ మొబైల్స్ విక్రయించగా వచ్చిన సొమ్ము రూ.13,42,671లు కంపెనీకి జమ చేయకుండా సొంతానికి వాడుకున్నాడని, నగదు దుర్వినియోగం చేశాడని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల మేనేజర్ పులిగా నరేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

## కార్తీక సోమవారం సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

కొల్లిపర, నవంబరు 11 (ప్రభాతవార్త) : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తెల్లవారు ఝూమున కృష్ణానదిలో స్నానాలు చేసి పసుపుతో వినాయకుడిని చేసి దీపారాధన చేసి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణానది సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు. ఉదయం 6గంటలలోపే మహిళలు శివాలయాలకు చేరుకుని 365ఒత్తులను వెలిగించారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీ గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అదే విధంగా శ్రీ జనార్ధనస్వామి దేవస్దానంలో శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో పండితులు నాగరాజుశర్మ, వెంకటేశ్వరశర్మ, కుమారస్వామి, జగన్నాధాచార్యులు, ప్రత్యేక పూజలు జరిపారు. పార్వతీ పరమేశ్వర్లకు పూజలు చేయడం వలన భక్తులకు కోరిన కోరి ్కలు తీరుతాయని వేద పండితులు వివరించారు.

## మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**బాపట్ల రూరల్, నవంబర్11, ప్రభాతవార్త:** మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయమని పఠాన్ రాజేష్ అన్నారు. సోమవారం జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్



ఆదేశాలనుసారం ఎంపి కార్యాలయంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ చిత్రపటానికి కూటమి పార్టీల నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో విద్యా వ్యాప్తికి నిర్బంధ ప్రాధమిక విద్య నీ ప్రవేశపెట్టి ఈనాటి ఐఐటి లకి ఆనాడే అంకురార్పణ చేశారని, ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ, లేదర్ టెక్నాలజీ, ఇన్సిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ వంటి ఎన్నో విప్లవతమైన విద్యా సంస్కరణలు చెపట్టిన అక్షరశిల్పి మౌలానా ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమా లీలా కృష్ణ, శీలం శ్రీను, తోట నాగేశ్వరరావు, జి దుర్గ ప్రసాద్, బోగిరి రామారావు, చింత కిషోర్, జనసేన నాయకులు కృష్ణ, కె అంజనేష్, సాయి ఇతర టిడిపి, బిజేపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టాఫీసులో పాస్‌పుస్తకాలు కరువు

**దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త :** పోస్టాఫీసులో పాసుపుస్తకాలు అందుబాటులో లేక ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు నెలల నుంచి పోస్టాఫీసులో పాస్‌పుస్తకాలు అందుబాటులో లేకపోవటంతో కొత్త ఖాతాలు తెరవటానికి గానీ, పుస్తకం అయిపోయిన పాత ఖాతాదారులు నగదు పొదుపు చేసుకోవటానికి అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పుస్తకాల కోసం గత మూడు నెలలుగా దుర్గి మెయిన్ పోస్టాఫీసులోనే కాక చుట్టు ప్రక్కల గ్రామాలలోని సబ్ పోస్టాఫీసులలో కూడా పుస్తకాలు లేకపోవటంతో ఖాతాదారులు పొదుపు చేసుకునేందుకు అవకాశం లేక నిరాశ చెందుతున్నారు. సిబ్బంది మాత్రం అదిగో వస్తాయి...ఇదిగో వస్తాయి చెబుతూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప పుస్తకాలు వచ్చే దాఖలాలు కనబడటం లేదని ఖాతాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోస్టాఫీసులలో పాస్‌పుస్తకాలు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భార్యభర్తల పై దాడి


**దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త :** బాకీ డబ్బుల విషయంలో ఇరువురు మధ్య నెలకొన్న వివాదం భార్యభర్తలపై దాడికి దారితీసింది. ముటుకూరుకు చెందిన గోపవరపు రాజేష్ తేరాలకు చెందిన చవకాల సాయికృష్ణ కందులు కొనుగోలు చేశాడు. డబ్బులు చెల్లింపు విషయంలో ఇరువురిమధ్య వివాదం చోటు చేసుకుంది. చవకాల సాయికృష్ణ, ఈశ్వరమ్మలు రాజేష్ ఇంటికెళ్ళి తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని అడగటంతో ఇరువురి మధ్య మాటమాట పెరిగి వివాదానికి దారితీసింది. ఆ సమయంలో రాజేష్ తమను కొట్టాడని దుర్గి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మాచర్ల ప్రభుత్వ వైద ్యశాలకు



చికిత్సకు వెళ్ళారు. ఈ విషయం తెలుసుకున్న సాయికృష్ణ సోదరులు సాయిబాబ, నాగబ్రహ్మ ంలు రాజేష్ ఇంటికెళ్ళి దాడి చేశారు. ఈ సంఘటనలో రాజేష్‌కు అతని భార ్య మానసకు గాయాలయా ్యయి. చికిత్స కొరకు మాచర్లకు తరలిచంగా ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు వైద్యశాలకు తరలించారు. దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**గుంటూరు విద్య, నవంబర్ 11, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ ఎంసిఏ, ఎంబిఏ తదితర ఉన్నత చదువులు విద్యాభ్యాసం చేసిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు సంవత్సరాల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ దయచేసి బకాయిలు విడుదల చేయాలని, పేద ఎసీ ్స, ఎస్టీ విద్యార్థులకు చేయూతనందించాలని స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ కోరారు. పార్టీ నగర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏసుబాబు మాదిగ మాట్లాడారు. ఇంజనీరింగ్ చదివిన చాలామంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు చివరి ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉండడంతో కళాశాల యాజమాన్యాలు బిటెక్ సర్టిఫికేట్లతో పాటు టెన్ ్త ఇంటర్ సర్టిఫికేట్లు కూడా వారి వద్ద పెట్టుకొని ఫీజు మొత్తం చెల్లిస్తే తప్ప సర్టిఫికేట్లు ఇచ్చేది లేదని చెప్పడంతో విద్యారు ్థల తల్లిదండ్రులు




ఆవేదనకు గురవుతున్నారన్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఎంతో సహృదయంతో పెండింగ్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పారని, కొంతమంది విద్యార్థులకు 2017నుంచి బకాయిలు ఉన్నాయని, ఆయా పెండింగ్ నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. సర్టిఫికేట్లు కళాశాల యాజమాన్యాల వద్ద ఉండడం వల్ల ఆయా విద్యార్థులకు ఉన్నత చదువులు అభ ్యసించడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందటానికి ఆటంకం ఏర్పడిందన్నారు. రా ష్ట్రంలో ఉన్న వందలాది మంది ఎస్సీ, ఎస్టీ పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఏసుబాబు కోరారు. సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జీ మక్కెన ప్రభాకర్ మాదిగ, గుంటూరు నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాక్షరి మంత్రంతో ప్రతిధ్వనించిన శైవాలయాలు

తెనాలి, నవంబరు 11 (ప్రభాతవార్త) : శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాస ప్రాధాన్యత క్రమంలో పట్టణములోని శైవాలయాలు సోమవారం తెల్లవారు జూము నుండి భక్తజన సందోహంతో పోటెత్తాయి.



హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశివాయ అంటూ భక్తి పారవశ్యంతో భక్తులు, కార్తీక దీపాలు వెలిగించి విశేష పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గంగానమ్మపేటలోని శ్రీ పర్వత వర్ధని సమేత రామేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు ఝూము నుండి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, అభిషేక పూజలు నిర్వహించారు. ఓం నమశివాయ పంచాక్షరి మంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రతిధ్వనించింది. ఆలయ ఇఓ రమణకుమారి మాట్లాడుతూ కార్తీక మాస విశిష్టతను దృష్టిలో ఉంచుకుని, ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన, కార్తీకదీప జ్వాలాతోరణం ఉంటుందన్నారు. అదే విధంగా మారీసుపేటలోని శ్రీబాలత్రిపుర సుందరి సమేత శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఆలయంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని చంద్రమౌళీశ్వర స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిశంకర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేక పూజలు విశేషంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిశంకర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేక పూజలు విశేషంగా నిర్వహించారు. కార్తీక మాస విశిష్టతను, అర్చక స్వామిభక్తులకు వివరించారు. పాలక మండలి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా రామలింగేశ్వరపేటలోని శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి సన్నిధానంలో కార్తీక సోమవారం ప్రాధాన్యతను చాటుతూ మహిళా భక్తులు విశేషంగా కార్తీక దీపాలు వెలిగించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. శివ కేశవులకు ప్రీతిగా ఆలయాల్లో కార్తీక దీప కాంతులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# 'ఫిలిం ఛాంబర్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం'

తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగాజరిగింది. సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ సంస్థల అధినేత రమేష్ ప్రసాద్ మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గురురాజ్ మాట్లాడుతూ, మంచితనానికి మారుపేరు మా మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆయన మా ఈవెంట్‌కు రావడం సంతోషంగా ఉంది. ఈ వేదిక మీద నుంచి మంత్రికి ఒక విన్నపం చేస్తున్నాం. చిత్ర పురి కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. వాటిపై మీరు దృష్టి సారించాలి. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా ఎంతోమందికి హెల్ప్ చేస్తున్న రామకృష్ణ గౌడ్‌తో మేము జర్నీ



టీఎఫ్ సీసీ ఛైర్మన్ ప్రతాని రామ కృష్ణగౌడ్ మాట్లాడుతూ, మా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మానుంచు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాం. తెలంగాణ సినీ కార్మికులు సభ్యులుగా ఉన్న తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం రెంట్ తీసుకుని నిర్వహిస్తున్నాం. ఫిలింనగర్‌లో 800 గజాల స్థలం ఇప్పించగలరని కోరుతున్నాం. ఆ స్థలంలో సొంత కార్యాలయం నిర్మించుకుంటాం. నేను ఫిలిం ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 30సంవత్సరాలపైన అవుతుంది. 40 సినిమాల వరకు ప్రొడ్యూస్ చేయడం జరిగింది. ఒక ఎనిమిది సినిమాలో డైరెక్షన్ చేయడం జరిగింది. అలాగే 250 సినిమాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం చేశాను. అన్నారు. టీఎఫ్ సీసీ వైస్ చేస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు. టీఎఫ్ సీసీ సెక్రటరీ జేవీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్‌కామర్స్‌కు ఎన్నికైన కార్యవర్గసభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉంది. ఆయనకు మా అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు చెబుతున్నాం అన్నారు. టీఎఫ్ సీసీ సెక్రటరీ కాసం సత్యనారాయణ మాట్లాడుతూ, ఎన్నో బిజీ కార్యక్రమాల్లో ఉండి కూడా మా సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు. 2014లో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పడిందన్నారు. టీ మా ప్రెసిడెంట్ రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ, ముందుగా మా సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు చెబుతున్నాం. మా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావడం మాకెంతో ప్రోత్సాహాన్ని బలాన్నిస్తోంది. ఈ ప్రభుత్వం మా టీఎఫ్ సీసీ సభ్యుల సంక్షేమానికి సపోర్ట్ అందిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. నటి కవిత మాట్లాడుతూ రామకృష్ణ గౌడ్‌తో తోటి వారికి సహాయం చేయాలనే తపన ఉంటుంది అన్నారు.

# 'ధూం ధాం' ఇంటర్వ్యూ

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా ధూం ధాం. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్‌మచ్చ రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ లో మాట్లాడారు. ప్రొడ్యూసర్ రామ్ కుమార్ మాట్లాడుతూ, ధూం ధాం సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. థియేటర్స్‌లోకి వెళ్లిన వాళ్లంతా ఎంటర్ టైన్ అవుతున్నారు. కలెక్షన్స్ బాగున్నాయి. డిఫరెంట్ ఏజ్ గ్రూప్స్ ఆడియెన్స్ థియేటర్స్‌కు వెళ్తున్నారు. ఒక థియేటర్‌లో కామన్ ఆడియెన్స్‌తో కలిసి హీరో చేతన్ సినిమా చూశాడు. వారు మూవీని బాగా ఎంజాయ్ చేయడం గమనించి హ్యాపీగా ఫీలయ్యాడు. సినిమా పూర్తయ్యాక ఆడియెన్స్ చేతన్ ను గుర్తుపట్టి అభినందించారు. ధూం ధాం సినిమాతో చేతన్ కుటుంబ ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. గతంలో తను చేసిన ఫస్ట్‌ర్యాంక్ రాజు, రోజులు మారాయి వంటి మూవీస్ యూత్ ఓరియెంటెడ్‌గా ఉంటాయి. ఫస్ట్ టైమ్ చేతన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమాలో చేశాడు. కమర్షియల్‌గా ప్రయత్నించాడు. సక్సెస్ ఫుల్ హీరోలంతా ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఇంప్రెస్ చేసిన వాళ్లే. చేతన్




కూడా అలాగే పేరు తెచ్చుకున్నాడు. ఎవరైనా ఫిలిమేకర్స్ ఇలాంటి ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ అనుకుంటే చేతన్ బాగా సెట్ అవుతాడని భావిస్తారు. ఈ రోజుల్లో థియేటర్స్ కు జనం పెద్దగా రావడం లేదు. మేము ఆశించినంత కలెక్షన్స్ లేకున్నా సంతృప్తికరంగానే వసూళ్లు ఉన్నాయి. రైటర్ గోపీ మోహన్ మాట్లాడుతూ ధూం ధాం సినిమా ఫస్టాఫ్‌లో మంచి పాటలు, సెకండాఫ్‌లో కామెడీ ఉండాలని ప్లాన్ చేశాం. మేము అనుకున్నట్లే సాంగ్స్‌కు, కామెడీని ఆడియెన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫస్ట్ మూడు రోజులు యూత్ ఎక్కువ వగా మూవీస్ చూస్తుంటారు. ఈరోజు నుంచి ఫ్యామిలీస్ మా మూవీకి బాగా వస్తారని ఆశిస్తున్నాం. అమెరికాలో ఈ మూవీ షూటింగ్ చేయాల్సింది, అయితే వీసాలు రాని కారణంగా పోలెండ్‌లో చిత్రీకరణజరిపాం. సెకండాఫ్‌లో ప్యాడింగ్ ఆర్టిస్టులు ఉంటే బాగుంటుందని క్యారెక్టర్స్‌కు తగినట్లు తీసుకున్నాం. వెన్నెల కిషోర్ దూకుడు ముందు నుంచి పరిచయం. ఆతని పైనే ఈ సినిమా సెకండాఫ్ వెళ్లింది. తన క్యారెక్టర్‌కు ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు.

స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన ఈ సినిమా సకుటుంబంగాప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ గురించి ప్రొడ్యూసర్ రామ్ కుమార్, రైటర్ గోపీ మోహన్ లేటెస్ట్ ఇంటర్వ్యూ

# 15న 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్‌విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ మూవీ కుబేర. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో రష్మిక మందన్న కూడా కీలక పాత్రలో నటిస్తోంది. మూడు పాత్రలు వేర్వేరు వీడియోలు, పోస్టర్ల ద్వారా పరిచయం చేశారు. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న క్యారెక్టర్ బ్యాక్ డ్రాప్స్‌ని క్రియేటివ్‌గా ప్రజెంట్ చేసిన దీపావళి స్పెషల్ పోస్టర్ కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. శేఖర్ కమ్ముల కుబేరలో రష్మిక సరికొత్త స్పార్క్‌ని చూడటానికి గెట్ రెడీ, ఈ కొత్త పోస్టర్ ముంబై మహాసముద్రం బ్యాక్ డ్రాప్‌లో అందమైన చిరునవ్వుతో రష్మిక కనిపించారు. సింపుల్ అండ్ గ్రౌండెడ్ లైఫ్ గడుపుతుందని ఆమె లుక్ సూచిస్తుంది. ప్రతి పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నెల 15న ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ కానుంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు హై బడ్జెట్, అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో నిర్మిస్తు న్నారు.



ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మల్టీలింగ్వల్ ప్రాజెక్ట్ తమిళం,తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో రూపొందిస్తున్నారు.

# 22న 'దేవకి నందన వాసుదేవ' రిలీజ్

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ దేవకి నందన వాసుదేవతో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో



లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ముందుగా ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేయాలని భావించారు. అయితే, విడుదల తేదీని ఒక వారం ముందుకు తీసుకెళ్లారు. దేవకీ నందన వాసుదేవ ఇప్పుడు నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ల కోసం మేకర్స్‌కి ఒక వారం అదనంగా లభిస్తుంది. ఇప్పటికే పాటలు, గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ హై యాంటిసిపేటెడ్ సినిమాలో అశోక్ గల్లా కంప్లీట్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ చూపించినట్లుగా ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో డివైన్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి. అశోక్ గల్లా సరసన వారణాసి మానస కథానాయికగా నటిస్తోంది. హను మాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్ నిర్వహిస్తున్నారు. తమ్మి రాజు ఎడిటర్. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రైట్స్‌ని శంకర్ పిక్చర్స్ సొంతం చేసుకుంది. నటీనటులు: అశోక్ గల్లా, వారణాసి మానస, సాంకేతిక సిబ్బంది: కథ: ప్రశాంత్ వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల, నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్ సమర్పణ: నల్లపనేని యామిని, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీఓపీ: ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్, ఎడిటర్: తమ్మిరాజు, డైలాగ్స్: బుర్రా సాయి మాధవ్, పబ్లిసిటీ డిజైనర్: ధని ఏలే పీఆర్వో: వంశీ శేఖర్.

# 'మట్కా' ప్రీ రిలీజ్ ఈవెంట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వైజాగ్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. గ్రాండ్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇక్కడికి వచ్చి ఇంతగా అద్భుతంగా సపోర్ట్ చేసిన ప్రేక్షకులు, అభిమానులందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. బర్మా నుంచి వైజాగ్‌కి శరణార్థిగా వచ్చిన వాసు అనే కుర్రాడు కథ ఇది. వాసు చిన్నప్పటి క్యారెక్టర్‌లో కార్తికేయ నటించాడు. ఈ సినిమాకి కిరణ్ చాలా పెద్ద ఎసెట్. ఎడిటర్, మా డైరెక్టర్ టీంకి, మా నిర్మాతలకు థాంక్యూ సో మచ్. నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. విజయేందర్ రెడ్డితో కలిసి సినిమా నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. వరుణ్ తేజ్ చాలా కూల్ పర్సన్. పవన్ కళ్యాణ్‌కి తమ్ముడు బాబుకి 100 మ్యాచింగ్ ఉంది. మట్కా తర్వాత వరుణ్ తేజ్ వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ మాస్ హీరో ఇన్ ది తెలుగు ఇండస్ట్రీ అవుతారు. ఈ వేడుకకి విచ్చేసిన లావణ్యకి థాంక్యూ సో మచ్ అన్నారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. గుడ్ ఈవెనింగ్ వైజాగ్. నేను వైజాగ్ అల్లుడిని. దొండపర్తి మా అత్తగారి ఊరు. నా గోత్రాన్ని ప్రత్యక్షంగా చూసిన వాళ్లు ఈ వేడుకలో ఉన్నారు. వాళ్లందరికీ నమస్కారం. నిర్మాతలు నా మీద పెట్టుకున్న నమ్మకానికి కృతజ్ఞతలు. మీడియా మిత్రులు అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ, ముందుగా విజయ్‌కి థాంక్ యూ. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డిఓపి కిషోర్ హీరోని చాలా అద్భుతంగా చూపించారు. టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. నిర్మాత డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ, గుడ్ ఈవెనింగ్ వైజాగ్. మా బ్యానర్‌లో జరిగిన ఫస్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ హాయ్ నాన్నకి వైజాగ్ వచ్చాము. మీరు గొప్పగా ఆదరించారు. మట్కా సినిమా చూశాను. వరుణ్ తేజ్ ఈ సినిమాకి ప్రాణం పోశారు అన్నారు. యాక్టర్ జాన్ విజయ్ మాట్లాడుతూ, నా పర్సన్ అప్రిషియేట్ చేస్తున్న తెలుగు ఆడియన్స్‌కి థాంక్యూ సో మచ్. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కరుణ కుమార్‌కి థాంక్యూ. డైరెక్టర్ ఈ సినిమాలో నాకు చాలా న్యూ లుక్ ఇచ్చారు. నిర్మాతలకు థాంక్యూ. వరుణ్ తేజ్ పర్ఫెక్ట్ జెంటిల్మెన్.








# 'ఉద్వేగం' విడుదలకు రెడీ

కళ సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మహిపాల్ రెడ్డి దర్శకత్వంలో జి శంకర్, ఎల్ మధు నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం ఉద్వేగం. ఈ చిత్రానికి అజయ్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా కార్తిక్ కొడగండ్ల సంగీతాన్ని అందించారు. త్రిగున్ ముఖ్య పాత్రలో నటించినున్న ఈ చిత్రంలో దీప్సిక కథానాయికగా నటించగా శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రం టీజర్ సెన్సేషనల్ డైరెక్టర్ ఆర్జీవి చేతుల మీదగా విడుదల కావడం జరిగింది. చిత్రం టీజర్ చూస్తుంటే ఎంతో కష్టపడి తీశారని, అలాగే యాక్టర్ త్రిగున్‌కు 25వ చిత్రం కావడం విశేషమని ఆర్జీవి అన్నారు. అంతేకాక కోర్టు రూములో వచ్చే చిత్రాలు చాలా తక్కువ అని, ఈ చిత్రం మంచి సక్సెస్ కావాలని తన కోరుకుంటున్నట్లు ఆర్జీవి అన్నారు. కాగా ఇప్పటికే ఈ చిత్రం



టీజర్ ఎంతో ప్రేక్షక ఆదరణ పొందింది. 2021లో పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ తర్వాత కోర్టు నేపథ్యంలో మరో సినిమా ఇదే కావడం విశేషం. ఈ నెల 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది అని చిత్ర బృందం వెల్లడించింది. చిత్రం: ఉద్వేగం, నటీనటులు: త్రిగున్, దీప్సిక, శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివ కృష్ణ, అంజలి తదితరులు, సంగీతం: కార్తిక్ కొడగండ్ల, సినిమాటోగ్రఫీ: అజయ్, ఎడిటర్: జశ్వీన్ ప్రభు, పీఆర్ఓ: హరీష్,దినేష్, నిర్మాతలు:జి శంకర్, ఎల్ మధు, దర్శకుడు: మహిపాల్ రెడ్డి.

# 'కంగువ' రిలీజ్ ట్రైలర్

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ కంగువ. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మి స్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. కంగువ సినిమా ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. కంగువ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. కంగువ రిలీజ్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే వెయ్యేళ్ల కిందట ఐదు తెగల మధ్య సాగే పోరాటం నేపథ్యంగా, ఓటమి ఎరుగని ధీరుడైన నాయకుడు కంగువను ఒకవైపు, ప్రస్తుత కాలంలోని స్టైలిష్ ఎత్తారా?, అతను నిలబెట్టిన గౌరవం ఎలాంటిది? అనే అంశాలతో క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. వెయ్యేళ్ల కిందటి కంగువ ప్రపంచాన్ని ఎలా క్రియేట్ చేశారో, అంతే అల్ట్రా మోడరన్‌గా నేటి కథానాయకుడి ప్రపంచాన్ని ఆవిష్కరించారు. ఈ రెండు పాత్రల్లో సూర్య నటవిశ్వరూపం కనిపించింది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ధీర ధీర వచన విహార...ధీర పాట బీజీఎం కంగువ ట్రైలర్ ఇంటెన్సిటీ పెంచింది. కంగువ సినిమా మీద మరిన్ని




హీరోను మరోవైపు చూపిస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. వెయ్యేళ్ల కిందట కంగువ చేసిన ప్రామిస్ ఏంటి, ఆ మాటను ఈనాటి కథానాయకుడు ఎలా నిలబెట్టాడు అనేది ఆసక్తికరంగా చూపిస్తూ ట్రైలర్ సాగింది. ఒక వీరుడి ప్రతిజ్ఞ ఏంటి?, అతన్ని మోసం చేసిందెవరు?, ఆ వీరుడు పునర్జన్మ అంచనాలు పెంచేలా ఈ రిలీజ్ ట్రైలర్ ఉండి ఆకట్టుకుంటోంది. నటీనటులు సూర్య, దిశాపటాని, యోగి బాబు, బాబీ డియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్-నిశాద్‌యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రిపళనిస్వామి,యాక్షన్: సుప్రీమ్ సుందర్.

# 'త్రిబాణధారి బార్బరిక్'
## ఉదయ భాను క్యారెక్టర్ పోస్టర్

భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ (బార్బరికుడు) పాత్రను ఆధారంగా తీసుకుని త్రిబాణధారి బార్బరిక్ అనే చిత్రం రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిధాల నిర్మించిన ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కించిన ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేయడంతో ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్డేట్ వదిలారు. ఉదయ భాను పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి మరింత హైప్ పెంచేశారు. వాకిలి పద్మ అనే పాత్రను ఉదయ భాను పోషించారు. ఇక ఆమె పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను చూస్తుంటే.. ఆ స్వాగ్, యాటిట్యూడ్, కుర్చీలో కూర్చున్న తీరు అన్నీ కూడా కొత్తగా ఉన్నాయి. చాలా ఏళ్ల తరువాత ఉదయ భానుకి మంచి పాత్ర పడ్డట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఇకపై అలానే సర్ ప్రైజింగ్ అప్డేట్లతో ఆడియెన్స్‌ను చిత్రయూనిట్ అలరించనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేష్, మొట్టా రాజేంద్ర, ఉదయభాను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి సినిమాటోగ్రఫర్‌గా కుశేందర్ రమేష్ రెడ్డి, ఎడిటర్‌గా మార్తాండ్ కె వెంకటేష్, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీనివాస్ వున్న బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



12-11Pg5.qxd:12-11Pg5.qxd 01/01/01 8:28 AM Page 1



# జార్ఖండ్ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం!



## మొత్తం 81లో 43 సీట్లకు రేపు పోలింగ్

**రాంచీ, నవంబరు11:** అసెంబ్లీ ఎన్నికలకు ఆదివాసీ రాష్ట్రం జార్ఖండ్ సిద్ధమైంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మొత్తం సీట్లలో 28 ఎస్టీ, తొమ్మిది ఎస్సీ రిజర్వుడు స్థానాలే ఉన్నాయి. నవంబర్ 13న జరగనున్న తొలిదశ పోలింగ్ కోసం అధికార జెఎంఎం, బిజెపిలు ముమ్మర ప్రచారంనిర్వహించాయి. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నుంచి చొరబాట్ల అంశం ప్రధానంగా నిలువగా అవినీతి, ప్రజాకర్షక హామీలు, కేంద్రం నిధుల విడుదల వంటివి కీలకాంశాలుగా నిలిచాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బంగ్లాదేశ్, రోహింగ్యాల చొరబాట్ల అంశాన్ని కాషాయ పార్టీ ప్రధానంగా ఎంచుకుంది. సంతాల్ పరగణాలు, కొల్హాన్ ప్రాంతాల్లో ఈ సమస్య భారీగా ఉందని రాష్ట్రాన్ని ధర్మసత్రంగా మారుస్తున్నారని మండిపడింది. ఓట్ల కోసమే అక్రమ చొరబాటుదారులకు కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన జెఎంఎం ప్రభుత్వం ఆశ్రయమిస్తోందని ఆరోపించింది. అయితే బిజెపి విమర్శలను తిప్పికొట్టిన జెఎంఎం ఈ అంశాన్ని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేసింది. రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయడం లేదంటూ బిజెపిపై ఆరోపణలు గుప్పించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనపై అక్రమ కేసులు పెట్టిందని సిఎం హేమంత్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలపైన ఇరు పక్షాలు అనేక హామీలు కురిపించాయి. జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2100 ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. దీనికి కౌంటర్‌గా జెఎంఎం మరో ముందడుగు వేసి ఈ మొత్తాన్ని రూ.2500కు పెంచుతామని హామీ ఇవ్వడం గమనార్హం.

ఎల్‌పిజి సిలిండర్ రూ.500లకే అందించడంతో పాటు ఏడాదికి రెండు ఉచితంగా ఇవ్వడం, నిరుద్యోగులకు రెండేళ్ల పాటు నెలకు రూ.2 వేల చొప్పున అందిస్తామని బిజెపి హామీ ఇచ్చింది. అయిదేళ్లలో అయిదు లక్షల ఉద్యోగాలు, రెండున్నర లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం వంటి హామీలు కురిపించింది. హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై అవినీతి కూడా ఈ ఎన్నికల్లో ప్రధా నాంశంగా నిలిచింది. ఓ భూఒప్పందానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులోహేమంత్ అరెస్టుఅంశం ఎన్నికల ప్రచారంగామారింది. జెఎంఎం అవినీతిలో కూరుకుపోయిందని బిజెపి ఆరోపించగా, ఆదివాసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా కాషాయ పార్టీ రాజకీయాలు చేస్తోందని అధికారపార్టీ మండి పడింది. జైలునుంచి విడుదలైన హేమంత్ సోరెన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే చంపాయి నుంచి ప్రమాదం పొంచి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు ముందస్తుగా అంచనా వేశారు. అందుకు తగినట్లుగానే పార్టీని వీడిన ఆయన బిజెపిలో చేరిపోయారు. తాజా ఎన్ని కల్లో పోటీచేస్తున్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో చంపాయికి ఉన్న ప్రజాదరణవల్ల ఆవర్గం ఓట్లు చీలిపోయే అవకాశాలున్నాయని, అది జెఎంఎం కాంగ్రెస్ కూటమిపై ప్రభావంచూపే అవకాశం ఉందని భావిస్తున్నారు



## ట్రంప్ కుటుంబసభ్యుడైన మస్క్!?

### మనవరాళ్లతో కలిసి గోల్ఫ్ ఆడిన ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాకు కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఆదివారం తన మనవరాళ్లతో సరదాగా గడిపారు. ఫ్లోరిడా గోల్ఫ్‌క్లబ్‌లో కై ట్రంప్, ఛోలో ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడారు. అప్పుడు అక్కడ ఒక స్పెషల్ గెస్ట్ కనిపించారు. డొనాల్డ్ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించిన టెస్లా సిఇఒ ఎలాన్ మస్కే ఆ అతిథి. తాను షేర్ చేసిన కై ఆయనకు స్పెషల్ స్టేటస్ ఇచ్చింది. సండేరోజు తాతయ్యతో అంటూ ట్రంప్‌తో ఉన్న ఫొటోలను కై ఇన్‌స్టాలో పోస్టు చేసింది. వాటిలోనే తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి మస్క్ కనిపించారు. ట్రంప్ ఫ్యామిలీలోని చిన్నారులతో అనుబంధం కారణంగా మస్క్‌కు ఆ అమ్మాయి 'అంకుల్ స్టేటస్' ఇచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ నెల 5న జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచారు. ఫలితాల తర్వాత ట్రంప్ ఫ్యామిలీ పిక్‌లో కూడా ఎలాన్ మస్క్ కనిపించారు. దానిపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. వారిద్దరి మధ్య స్నేహానికి మించిన అనుబంధం ఉందని నెటిజన్లు కామెంట్లు పెట్టారు. కుటుంబ సభ్యుడిగా మారిపోయాడన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం వెనక అపర కుబేరుడు ఎలాన్ మస్క్ పాత్ర గణనీయమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ట్రంప్ ప్రచారానికి భారీగా విరాళాలివ్వడమే గాక.. బహిరంగ ర్యాలీల్లోనూ పాల్గొని ఓటర్లను ఉత్సాహపర్చారు. ఈ క్రమంలోనే ట్రంప్ మంత్రివర్గంలో మస్క్‌కు కీలక బాధ్యతలు దక్కే అవకాశాలున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుతుండగా.. ఆ కాల్‌లో మస్క్‌కూడా చేరినట్లు వార్తలు రావడంతో ఆ ప్రచారం నిజమయ్యే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.



## వయనాడ్ ప్రచారంలో సోదరికి సవాల్ విసిరిన రాహుల్

**వయనాడ్, నవంబరు 11:** వయనాడు ఉప ఎన్నికలకు సమయం సమీపిస్తున్నకొద్దీ కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈస్థానంనుంచి బరిలోకి దిగిన పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా గెలుపుకోసం రాహుల్‌గాంధీ ప్రచారం ముమ్మరంచేసారు. తాజాగా తన ప్రచారంలో సోమవారం తన సోదరికి ఒక సవాల్‌కూడా విసిరారు. వయనాడును ఉత్తమ పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఆమెకు రాహుల్ సవాల్‌చేసారు. రాజకీయాలకు అతీతంగా వయనాడ్‌కు నా హృదయంలో గొప్పస్థానం ఉందని, ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈప్రాంత అందాలన్నింటినీప్రపంచానికి చూపించాలని, ఉత్తమ పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రియాంక కృషిచేయాలని ఎవరైనా కేరళ వస్తే మొదట ఈ ప్రాంతమే గుర్తుకురావాలని, కాబోయే ఎంపి ఇది సవాల్‌గా తీసుకోవాలని, ఈప్రాంతానికి మంచి జరిగితే అదినాకెంతో సంతోషం కలిగిస్తుందని రాహుల్ అన్నారు.

# 'మా డిమాండింగ్ బాస్ మోడీ'



## విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

**ముంబయి, నవంబర్ 11:** ప్రధాని నరేంద్రమోడీ గురించి కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన తమ డిమాండింగ్ బాస్ అని అన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధానితో జరిగే సమావేశాలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. నిత్యం ప్రధాని మోడీతో మంత్రులకు సమావేశాలు జరుగుతుంటాయి. ఆయనతో సమావేశం అంటే చర్చించే విషయంపై ఖచ్చితమైన డేటాతో రావాల్సిందే. ఎందుకంటే, ఆ విషయంపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. ప్రతి అంశంపై క్షుణ్ణంగా చర్చిస్తారు. ఆయన నిజాయతీ గల వ్యక్తి. ప్రధాని మా డిమాండింగ్ బాస్. నిజంగా ఆయనతో కలిసి పనిచేయడం నాకు ఎంతోఆనందంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వేల భారతీయ విద్యార్థులను రక్షించేందుకు ఎంతో కృషిచేశారు. అక్కడ ఉన్నవారికి ఎలాంటి హాని కలగకుండా స్వదేశానికి తీసుకురావాలంటూ మమ్మల్ని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది దేశాధినేతలతో భారత్ సత్సంబంధాలు ఏర్పరచుకుంది. ట్రంప్ సహా ఒబామా, జోబైడెన్‌ల హయాంలో అమెరికాతో స్నేహబంధం కొనసాగుతోంది. ఎంతమంది నేతలు మారినా ఆ దేశంలో బంధం స్థిరంగా ఉంది. అందుకు ప్రధాని మోడీనే కారణం అని జైశంకర్ అన్నారు.

మరోవైపు ముంబయిలో నిర్వహించిన ఇండియా, రష్యా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న విదేశాంగమంత్రి ప్రసంగించారు. భారత్, రష్యా పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ప్రతిపాదిత ఇండియా, యురేషియన్ ఎకనామిక్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్, పేమెంట్,రవాణా సవాళ్లు, బీమా, మార్కెట్ ప్రవేశాలు తదితర సమస్యలకు పరిష్కారం కొనుగొనాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ కూడా ఉన్నారు.

## బాణాసంచా శాశ్వతనిషేధంపై చర్యలు ఏవీ?

### ఢిల్లీ పోలీసులపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశరాజధాని ఢిల్లీలో బాణాసంచా నిషేధంపై పోలీసులు తీవ్రంగా పరిగణించలేదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలుచేసింది. బాణాసంచాపై నిషేధం విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సంబంధిత వ్యక్తులకు చేరవేసి ఆ ఆదేశాలను ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఢిల్లీపోలీసులపై ఉందని వెల్లడించింది. సుప్రీం ఆదేశాలను తీవ్రంగా పరిగణించి బాణాసంచా నిషేధం కచ్చితంగా తక్షణమే అమలుచేయాలని ఢిల్లీ పోలీస్‌కమిషనర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది లైసెన్సులు లేని వ్యాపారులు బాణాసంచా అమ్మకుండా తయారు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించింది. వాయుకాలుష్యం అరికట్టేందుకు ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వం బాణాసంచా వినియోగంపై నిషేధం విధించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోపనిచేసే ఢిల్లీపోలీసులకు ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆమేరకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసినా నిషేధం సక్రమంగా అమలుకాలేదు. దీనితో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ ఆదేశాలు ఇచ్చింది. కాలుష్యకారక చర్యలను ఏమంతం కూడా ప్రోత్సహించదని, ఇదే తరహాలో టపాసులు కాలిస్తే ఆరోగ్యంగా పౌరులు జీవించేందుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమికహక్కును ఉల్లంఘించినట్లే అవుతుందని కోర్టు స్పందించింది. 25లోగా వ్యాపారవర్గాలను సంప్రదించి శాశ్వతంగా బాణాసంచా నిషేధించే అంశంపై ఢిల్లీ ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాలని ఆదేశించింది. నిషేధాన్ని పక్కాగా అమలుచేసేందుకు ఒక ప్రత్యేకసెల్‌కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. కాలుష్యాన్ని నివారించేందుకు బాణాసంచా నిషేధంముఖ్యమైన చర్యగా భావించామని ఇప్పటివరకూ మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఢిల్లీపోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. 2025 నాటి దీపావళికైనా ఇలాంటిపరిస్థితులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

# పుతిన్, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకోలేదు: రష్యా



**మాస్కో, నవంబరు 11:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్ తమ అధ్యక్షుడు పుతిన్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని రష్యా వెల్లడించింది. ఆ వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని, అదంతా తప్పుడు ప్రచారమని స్పందించింది. గత గురువారం ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌నుంచి ట్రంప్, పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెలువరించింది. ఉక్రెయిన్ యుద్ధాన్ని విస్తరించవద్దని కోరినట్లు, యుద్ధంపై పరస్పరం చర్చించి ఓ పరిష్కారాన్ని కనుగొందామని రష్యా అధినేతకు సూచించినట్లు తెలిపింది. దీనిని ఉద్దేశించి రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి స్పందన వచ్చింది.

సమాచారం నాణ్యత ఏ స్థాయిలో ఉంటుందో ఈ వార్తలను చూస్తుంటే తెలుస్తుంది. పేరున్న సంస్థలు ఇందుకు మినహాయింపేమీ కాదు. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం. ఇదంతా ఊహాజనిత, తప్పుడు సమాచారం అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడారు. ఈ ఇద్దరు నేతలమధ్య చర్చల కోసం ప్రస్తుతానికి ఎలాంటి ప్రణాళికలు లేవని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే ఒక్కరోజులో ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన తాను యుద్ధాన్ని ప్రారంభించబోనని, దాన్ని ముగించేందుకు సాయం చేస్తానంటూ భరోసానిచ్చారు. ఇదిలా ఉంటే అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు ఇటీవల పుతిన్ అభినందనలు తెలిపారు. ఎన్నికల ఫలితాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చిన రష్యా అధినేత ట్రంప్ ధైర్యవంతుడు. ఆయనతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నా అని అన్నారు. ఉక్రెయిన్ వివాదానికి 24 గంటల్లో ముగింపు పలకగలనన్న ట్రంప్ సూచనను గతంలో క్రెమ్లిన్ స్వాగతించిన సంగతి తెలిసిందే.


## అమెరికా వీసాలకు 500 రోజులు నిరీక్షణ!




**న్యూఢిల్లీ, నవంబరు 11:** అమెరికాకు వెళ్లాలనుకుంటున్న అభ్యర్థులకు వేచి ఉండే కాలం గణనీయంగాపెరుగుతోంది. కోల్‌కత్తానుంచి వీసా పొందాలనుకుంటే బివన్, బిటూ వీసాలకు 500 రోజులు వేచి ఉండాల్సివస్తోంది. ఇక అదే చెన్నై యుఎస్ కాన్సులేట్ కార్యాలయంలో అయితే 486 రోజులుపడుతోంది. ఆతర్వాత ముంబయి యుఎస్ కాన్సులేట్‌కు 427 రోజులు, ఢిల్లీలో 432రోజులు వ్యవధిపడుతోంది. దీనితో అభ్యర్థుల్లో తీవ్ర అసహనం చికాకులు పెరిగిపోతున్నాయి. అమెరికా వీసా పొందేందుకు హైదరాబాద్‌లో అయితే 435 రోజులు వేచి ఉండాల్సి వస్తోంది. ముందు అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న బ్యాక్‌లాగ్‌ను భర్తీచేయడవల్లనే ఈజాప్యం జరుగుతున్నదని అమెరికావిదేశాంగశాఖ, కాన్సులర్ వ్యవహారాల విభాగం చెపుతోంది. అమెరికా దౌత్యకార్యాలయం లేదా కాన్సులేట్‌లలో నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా పొందేందుకు ప్రతివారంకూడా గడువు పెరుగుతూ పోతోంది. వ్యాపార అవసరాలకు జారీచేసే బివన్ వీసా, పర్యాటక రంగం కోసం జారీచేసే బి2 వీసాలు జారీచేస్తారు. మెడికల్‌ట్రీట్‌మెంట్, లేదా సామాజిక కార్యక్రమాలకు హాజరయ్యేవారికి ఎలాంటి చెల్లింపులు లేని పద్ధతిలో వెళ్లేవారికి ఈ వీసాలు అందుతాయి. బి1/బి2 వీసాలు వెనువెంటనే వచ్చేస్తాయి. బిజినెస్, విహార యాత్రలకు వళ్లే వారికి పరిమిత కాలానికి ఈ వీసాలు వస్తాయి. 2023లో యూఎస్ కాన్సులర్ టీమ్ భారత్‌లో 1.4 మిలియన్ల వీసాలను జారీచేసింది. దీనితో వీసా జారీ అపాయింట్‌మెంట్ జాప్యం 75శాతం తగ్గింది. అమెరికాకోసం వీసాలు కోరేవారి సంఖ్య ఇటీవలికాలంలో అన్ని కేటగిరీల్లోను పెరిగింది. 60శాతం దరఖాస్తులు పెరిగినట్లు తేలింది. అయితే పర్యాటక వీసాలకు ఇంటర్వ్యూల్లేకుండా వెళ్లేవారికి మాత్రం కొంతమేర ఊరటనిస్తున్నారు. వారికి స్వల్పవ్యవధిలోనే అపాయింట్‌మెంట్ లభిస్తోంది. ఢిల్లీలో ఈకేటగిరి వెయింటింగ్ 14రోజులే, కోల్‌కత్తాలో 13 రోజులు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్‌మాట్లాడుతూ వచ్చే ఏడాది పదిలక్షల వీసా అపాయింట్‌మెంట్ స్లాట్లు విడుదలచేస్తామని ప్రకటించారు. పెరుగుతున్న పర్యాటక వీసాల డిమాండ్‌ను భర్తీచేసేందుకే ఈ ప్రకటన చేసారని అంచనా. ఫిఫా ప్రపంచకప్ 2026లో జరుగుతున్నది. 2028లో ఒలింపిక్స్ కూడా జరుగుతున్నందున వీసాలు మరింతగా జారీచేయాల్సినఅవసరం ఉందని అందువల్లనే పదిలక్షల వీసాలకు పెంచిందని చెపుతున్నారు.

## గిరిపుత్రికలను పెళ్లాడినా ఇకపై భూములు దక్కవు!

### జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**సరాయికేలా(జార్ఖండ్), నవంబరు 11:** జార్ఖండ్‌లోని చొరబాటుదారులు గిరిజన మహిళలను వివాహమాడినా వారికి ఈప్రాంతంలోని భూములు సొంతంచేసుకునేందుకు వీలుండదని హోం మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఇందుకోసం ఒక ప్రత్యేకకమిటీని కూడా ఏర్పాటుచేసి సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. జార్ఖండ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చొరబాటుదారులందరినీ వెనక్కి పంపిస్తామని, అలాగే వారుచేసిన భూఆక్రమణలను కూడా కట్టడిచేస్తామన్నారు. భూములన్నింటినీ స్వాధీనం చేసుకుంటామన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. గిరిజన మహిళలను పెళ్లాడినంతమాత్రాన గిరిజనభూములు వారికి దక్కకుండా ఈచట్టం అడ్డుకట్టవేస్తుందని ఆయనఅన్నారు. జార్ఖండ్‌లో గిరిజన జనాభాతగ్గిపోతున్నదని, అదే క్రమంలో చొరబాటుదారులు పెరిగిపోతున్నారన్నారు. వారంతా మన గిరిపుత్రికలను పెళ్లాడి భూములను ఆక్రమిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వారికోసమే ప్రత్యేక చట్టం తెస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి చొరబాటుదారులను గుర్తించి వారిని వెనక్కి పంపిస్తామని, అలాగే వారు ఆక్రమించిన భూములను కూడా తిరిగి తీసుకుంటామన్నారు. జెఎంఎం కాంగ్రెస్ ఆర్జేడి నాయకులు కేవలం వారి స్వలాభాలకోసం స్వీయవృద్ధికోసమే పనిచేస్తున్నారన్నారు. జెఎంఎం ఆధ్వర్యంలో ఎంఎన్‌రేగా కుంభకోణం 1000 కోట్లకుపైగా నమోదయిందని, 300 కోట్ల భూకుంభకోణం, 1000 కోట్ల గనులశాఖ కుంభకోణం, వందలకోట్ల మద్యం కుంభకోణంమాత్రమే కాకుండా కేంద్రం పంపించిన 3.90 లక్షలకోట్లను కూడా నొక్కేసిందని వాటి లెక్కలన్నింటినీ బయటకు కక్కిస్తామని హోంమంత్రి చెప్పారు.

# ట్రంప్ అధ్యక్షుడయ్యేదాకా కమలాహారిస్‌కు పగ్గాలివ్వాలి



## హారిస్ మాజీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జమాల్ సూచన


**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ పదవీకాలం ముగియడానికి కొన్ని వారాలే మిగిలి ఉన్న సందర్భంలో ఓకొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేవరకు కమలా హారిస్‌కు పదవి అప్పగించాలని ఆమె మాజీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జమాల్ సిమన్స్ సూచించారు. బైడెన్ అధ్యక్ష పదవికి రాజీనామాచేసి, ఉపాధ్యక్షురాలు హారిస్‌ను అమెరికాకు మొదటి మహిళా అధ్యక్షురాలిని చేయాలని ఆయన ఓ టాక్‌షోలో పేర్కొన్నారు. ఇప్పటివరకు జో బైడెన్ అద్భుతంగా పరిపాలించారు. కానీ, ఆయన చివరి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాబోయే కాలంలో అధ్యక్ష ఎన్నికల పోటీలో మహిళలు నిలవడానికి ఈ ప్రక్రియ దోహదం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికా అధ్యక్షఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోలర్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి తర్వాత ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరి స్వేచ్ఛ, న్యాయం, అవకాశాలు, గౌరవం కోసం పోరాటం కొనసాగిస్తానన్నారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన, సమాన న్యాయం కోసం శ్రమిస్తూనే ఉంటానన్నారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. కానీ, దానర్థం గెలవలేమని కాదని హారిస్ పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## మాతో సిఎం బీరెన్ సమావేశమైన మాట అవాస్తవం

### మణిపూర్ కుకీ ఎమ్మెల్యేల ఆరోపణ

**ఇంఫాల్, నవంబరు 11:** మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి ఎన్ బీరెన్‌సింగ్ ప్రయత్నిస్తున్నారని, కుకీ ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమవుతున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అయితే ఇది అత్యంత అసత్యమని 10 మంది కుకీ–జో ఎమ్మెల్యేలు ఆరోపించారు. సుప్రీంకోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మైతీ, కుకీల మధ్య జాతి ఘర్షణ మొదలైన 2023 మే నెల నుంచి సిఎం బీరెన్‌సింగ్ తమతో ఎప్పుడూ సమావేశం కాలేదని కుకీ–జో ఎమ్మెల్యేలు తెలిపారు. మణిపూర్‌లో హింస కొనసాగడానికి, తమ జాతుల ప్రక్షాళనకు సూత్రధారి అయిన సిఎంను భవిష్యత్తులో కూడా కలిసే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. పది మందికి కుకీ ఎమ్మెల్యేలు ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా, మణిపూర్‌లో మైతి, కుకీ జాతుల మధ్య హింసకు సిఎం పాత్ర ఉన్నట్లుగా కొన్ని ఆడియో క్లిప్‌లు లీకయ్యాయి. హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన విచారణ కమిషన్‌కు ఈ టేపులను కుకీ సంస్థ సమర్పించింది. అలాగే దీనిపై దర్యాప్తు కోసం కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుర చేయాలని సుప్రీంకోర్టును కూడా కోరింది. మరోవైపు ఈ టేపుల ప్రామాణికతను నిర్ధారించడానికి తగిన ఆధారాలు సమర్పించాలని కుకీ సంస్థను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. అయితే రాష్ట్రంలో శాంతి ప్రక్రియను నిర్వీర్యం చేయడానికి ఈ నకిలీ ఆడియో టేప్‌లను సృష్టించారని మణిపూర్ ప్రభుత్వం ఆరోపించింది.



## ఆకట్టుకున్న భారత్, ఇండోనేసియా

# ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు

**జకార్తా, నవంబర్11:** గరుడ్ శక్తి పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబరు 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12 వరకు కొనసాగనున్నాయి.

ఇందులో భాగంగా భారత్ నుంచి 25 మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు బయల్దేరి వెళ్లి అక్కడి సైనికులతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. భారత్ తరఫున పారాచూట్ రెజిమెంట్ నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహిం చింది.




గరుడ్ శక్తి 24లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారం పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక విన్యాసాల రిహార్సల్స్ ద్వారా పరస్పర చర్యలను మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి.

ఈ విన్యాసాలద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, ఉత్తమ అభ్యాసాలను షేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇరుదేశాలకు చెందిన బలగాల జీవనశైలి, సంస్కృతులను తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. రెండు స్నేహపూర్వక దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం బలోపేతమయ్యేందుకు దోహదంచేస్తుంది.

# కుప్పంలో ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం

## - మన పంచాయతీ వద్దకు మన ప్రభుత్వం పేరిట నేరుగా జనంలోకి !!
## - 89 పంచాయతీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యం !!


కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

**కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, యువ ఐఎఎస్ అధికారి వికాస్ మర్మత్ కుప్పంలో ప్రజాదరా ్బర్ కార్యక్రమంకు బుధవారం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మన పంచాయతీ వద్దకే మన ప్రభుత్వం నినాదంతో ఆయన నేరుగా నియోజకవర్గ ప్రజలను వారి గ్రామాల్లోనే కలసి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి కుప్పంలో పేదరికం లేకుండా చూడాలని నిర్ణయించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా ఇదివరకే ఆయన ప్రణాళికలు రూపొందించారు. కుప్పం అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబుల సూచనలతో విజన్ డాక్యుమెంట్ 2029 రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా కుప్పం నియోజకవర్గంలో ముమ్మందు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో కుప్పం ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా కడ పి.డి. వికాస్ మర్మత్ ఈనెల 13వతేది నుంచి ప్రతి బుధవారం ఒక్కో పంచాయతీలో అధికార బృందంతో చేరుకుంటారు. అక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లోనే ఉంటారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ప్రజలనుంచి వినతులు స్వీకరించడ ం, మధా ్యహ్నం 2-5గంటల దాకా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి సాధ్యమైనంత మేర వాటిని అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని నిర్ణయించారు. ప్రభుత్వంలోని 26 శాఖల అధికారులు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రాజెక్ట్ డైరెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమను మొదటగా కుప్పం మండలం కంగుంది పంచాయతీలో ఈనెల 13న నిర్వహించనున్నారు. డిసెంబర్ 2025 నాటికి కుప్పం నియోజకవర్గంలోని 89 గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కొనసాగించనున్నారు.

# బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్

## - రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత



**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ స్టడీళ్ల సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిచనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు. వారితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 520 సీట్లు అదనంగా కేటాయించామన్నారు. 2 నెలల పాటు ఇవ్వనున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో నెలకు 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్ అందజేయనున్నామన్నారు. మెటీరియల్ కోసం అదనంగా మరో రూ.1000లు ఇవ్వనున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఆయా సబ్జెక్టులపై బోధన అందించనున్నామన్నారు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆసక్తి చూపిన వారందరికీ శిక్షణివ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేశామన్నారు. ఈ యాప్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతో ఈ యాప్ లో పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. బీఈడీ అర్హతతో పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకిష్టమైన సమయాల్లో యాప్ ను ఓపెన్ చేసుకుని క్లాసులు వినే అవకాశం ఆన్ లైన్ కోచింగ్ తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్...ఆన్ లైన్...ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ నెల 18న గురు కనకదాస జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన కీర్తనలు, సాహిత్యంతో సమాజ అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు, సంఘ సంస్కర్త గురు కనకదాస అని అన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాస... రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని అన్నారు. ఇటువంటి మహానీయుని జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, పంచాయతీ స్థాయిల్లోనూ కనకదాస జయంతి నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు.

# కార్తిక పూజలకు ఆలయాలకు తరలి వచ్చిన భక్త జనం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ దృశ్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిట లాడింది. సోమవారం వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. సాయంంత్రం ఆలయంలో నిర్వహించే మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 77 మంది టిక్కెట్లు కొనుగోలు చేసారు. ఇందులో సగం మంది విఐపిలు కావటంతో నిర్వహణ కష్టంగా మారింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ బాపిరెడ్డి,డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు సోమవారం ఒక్కరోజే సుమారు ముప్పై వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'.

కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సిఎం చంద్రబాబు ఘన సత్కారం



ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలతో చంద్రబాబు

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ విద్యా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎంతో పాటు మంత్రులు లోకేష్, సూర్యకుమార్, కొల్లు రవీంద్ర ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపక, ఉపాధ్యాయులుగా ఎంపికైన 164 మందిని ముఖ్యమంత్రి.. ప్రభుత్వం తరపున రూ. 20 వేల నగదు, షీల్డ్ తో శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపకులుగా ఎంపిక కావడంపై అవార్డు గ్రహీతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గురువుల గొప్పదనంపై ప్రసంగించారు. తల్లిదండ్రుల తరువాత జీవితాంతం గుర్తుండిపోయేది గురువేనని సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇక్కడ అందరి ఉపన్యాసాలు విన్నాను, వారి ఆలోచనలు తెలుసుకున్నాను. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులది. తల్లిదండ్రులు తరువాత గురువు ఎప్పటికీ గుర్తు ఉంటారు. నాకు విద్య నేర్పిన గురువులు ఇప్పటికీ నాకు గుర్తే. మోలానా అబుల్ కలాం ముందు చూపు వల్లే నేటి యువత ఐటీలో రాణిస్తున్నారు. 1953లో యూజీసీ తీసుకువచ్చి విద్యా వ్యవస్థలో పెను మార్పులు తెచ్చారు.

సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగారు. ఈ రెండూ కలిసిన రోజు ఈ రోజు మీ విద్యాశాఖ మంత్రి మోడల్‌గా ఈ సభ పెట్టారు. ఒక మంచి టీచర్ ఎప్పటికి మంచి టీచరే.. అది మన ప్రవర్తన బట్టి ఉంటుంది. ఈ కార్యక్రమం సెప్టెంబరు ఐదున జరగాల్సి ఉండగా వరదలు వచ్చాయి. వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తెచ్చేలా అందరినీ పరుగులు పెట్టించాం. పది రోజుల్లో ప్రజలు పూర్తిగా వరదల నుంచి బయట 500 కోట్లు సీఎం.రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ వంతు విరాళం ఇచ్చారుక. ఒక మంచి పనికి మంచి స్పందన ఉంటుంది అనేదానికి వరదల ఘటనే ఉదాహరణ అన్నారు.

# రాఘవరెడ్డి, వివేక్‌రెడ్డిలపై సోషల్ మీడియాలో పోస్టులపై కేసు నమోదు

## - 48 గంటల్లోగా అరెస్టు చేసేందుకు ప్రణాళికలు
## - వరుస అరెస్టులపై హైకోర్టులో పిటిషన్ వేయనున్న ఎంపి

పులివెందుల, నవంబరు 11, ప్రభాతవార్త ః కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి, జిల్లా సోషియల్ మీడియా కన్వీనరు వివేకానందరెడ్డిలపై పులివెందుల పోలీసుస్టేషన్ నందు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వీరిని అరెస్టు చేసేందుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలుగా ఏరపడి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. సింహాద్రిపురం మండల కేంద్రంలో నివసించే పుల్లప్పగారి హరిని పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ధూషించారు అన్న ఫిర్యాదు మేరకు వరుసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వర్రా రవీంద్రారెడ్డి, వైఎస్ కుటుంబ సమీప బంధువు అర్జున్‌రెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డిల మీద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే వర్రాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డిని, పులివెందుల నియోజకవర్గం లింగాల మండలానికి చెందిన వివేకానందరెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున ఆనరు. ఇప్పటికే ప్రత్యేక గ్రూపులుగా విడిపోయి దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో జల్లెడ పడుతున్నారని సమాచారం. రాబోయే 48 గంటల్లోగా ఎంపీ పీఏ రాఘవరెడ్డిని, సోషియల్ మీడియా కన్వీనరు వివేకానందరెడ్డిని అరెస్టు చేయాలని, లక్ష్యంగా పెట్టుకుని పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. వీరిపైనే కాకుండా మరికొంతమందిపైన కూడా కేసులు నమోదయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మొత్తం సోషియల్ మీడియా ద్వారా వైఎస్ఆర్‌సీపీ తరపున యాక్టివ్‌గా పనిచేసిన వారందరిపైన కేసులు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీపీకి చెందిన సోషియల్ మీడియా వారిపైన, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపైన కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుగా వరుసగా కేసులు నమోదు చేసి వెంటపడి అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతూ వైకాపా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విజయవాడలోని రాష్ట్ర హైకోర్టులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయనున్నారు. అరెస్టు అయిన వారికి బెయిలు మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ వేసే అవకాశం.

# ఇంద్రకీలాద్రిలో ప్రారంభమైన మండల దీక్షలు


దుర్గమ్మవారి ఉత్సవ మూర్తిని మహామండపానికి పల్లకీలో తీసుకెలుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** జై భవానీ,జైజై భవానీ అంటూ దుర్గమ్మ నామస్మరణతో విజయవాడ పరిసరాల ఆధ్యాత్మిక శోభతో పరిఢవిల్లాయి. సోమవారం ప్రారంభమైన మండల మాలధారణలు స్వీకరించడానికి వచ్చిన భవానీ దీక్షాపరులు చేసిన దుర్గమ్మ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహామండపం 6వ అంతస్తులో ఆచార్య గురుభవానీ యుద్దనపూడి నాగరాజు శాస్త్రి నేతృత్వంలో భవానీ దీక్షాధారణలు ప్రారంభమయ్యాయి. 5 రోజుల పాటు ఈ దీక్షలు కొనసాగనున్నాయి. దీక్ష స్వీకారం సందర్భంగా దుర్గమ్మ ఆలయ ప్రాంగణమంతా ఎటు చూసిన ఎర్రని ఎరుపు రంగుమయవర్ణశోభలీనింది. ఈ సందర్భంగా ఈఓ కెఎస్ రామారావు మీడియాతో మాట్లాడుతూ దీక్షధారణలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేశామని ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. నేటి నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్ధమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 న సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరీ శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 గంటలకు కలశజ్యోతి మహోత్సవం నగరోత్సవంగా ప్రారంభమై శ్రీ అమ్మవారి దేవస్థానంకు చేరుతుందన్నారు. అలాగే డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న అగ్ని ప్రతిష్టాపన, శతచండీయాగము, గిరి ప్రదక్షణ, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. తాగునీరు, క్యూలైన్ల వసతి, గిరి ప్రదక్షణ, ప్రసాదములు తదితర అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు వి మహర్షి, అర్చకులు ఐవి రాజశేఖర్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భవానీ దీక్షల స్వీకరణ సందర్భంగా దుర్గమ్మ ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు సోమవారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన 2వ సోమవారం సందర్భంగా బిల్వార్చన నిర్వహించారు. ఈ బిల్వార్చన సేవను ఈనెల 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు.

# బిసిలకు అనుకూలంగా బడ్జెట్

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 202425 సంవత్సరానికి గానూ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో బీసీ సంక్షేమం కోసం రానున్న ఐదేళ్లలో రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఏడాదికి రూ.15వేల కోట్ల చొప్పున ఖర్చు చేయనున్నట్లు స్పష్టం,చేసిందిన. క్రమంలో ఏపీలో ఎన్ని బీసీ కులాలు ఉన్నాయి. బీసీ జనాభా శాతం ఎంత అనే విషయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్‌లో స్పష్టంగా పేర్కొంది. మొత్తం 138 బీసీ కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, వీరిని ఐదు గ్రూపులుగా వర్గీకరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీసీఏ, బీ, సీ, డి, ఇ వర్గాలుగా విభజించగా బీసీ ఏలో 51 కులాలు, బీసీబీలో 27 కులాలు, బీసీ సీలో ఒక కులం, బీసీడిలో 45 కులాలు, బీసీ ఇలో 14 కులాలు ఉన్నట్లు బడ్జెట్‌లో ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఏ వర్గంలో ఏ సామాజిక వర్గాలు వస్తాయనే విషయాన్ని పేర్కొంది. క్రిస్టియన్లుగా మతం మారిన షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందిన వారు బీసీసీలోకి వస్తారని, ముస్లింలలో సామాజికంగా, విద్యపరంగా వెనుకబడిన వారిని బీసీఈగా గుర్తించినట్లు తెలిపింది.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ కింద గృహ నిర్మాణం కోసం ఒక్కొక్కరికి రూ.లక్షా 80వేల వరకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఒక్కో ఇంటి నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వం రూ.లక్షా 30వేలు, మిగతా జిల్లాల్లో ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ. లక్షా 20వేలు ఇవ్వనున్నట్లు తెలిపింది. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.50వేల వరకు ఇస్తుందని పేర్కొంది. బీసీల్లో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపింది.రూ.75వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ కింద రానున్న ఐదేళ్లలో రూ.75వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 202425 సంవత్సరానికి రూ.15వేల కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొంది. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీ కులాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది. బీసీ కులాల్లో స్వయం ఉపాధి కోసం పథకాలు తీసుకురానున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అగ్రికల్చర్ మార్కెటింగ్ కోపరేషన్ కోసం రూ.కోటి 52 లక్షలు, అగ్రికల్చర్ విభాగం కోసం రూ.514,45.69(లక్షల్లో), బీసీ వెల్ఫేర్ కోసం రూ.19254,93.61 (లక్షల్లో) బడ్జెట్‌లో కేటాయించారు. బీసీ యువత, మహిళా సాధికారిత కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో స్పష్టం చేశారు. నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి రంగంలో బీసీల కోసం కేటాయింపులు చేసింది.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను సాధించాలి

## ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశికుమార్



**గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను సాధించాలని ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ఇన్సాఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న మోలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 136వ జయంతిని దృష్టిలో ఉంచుకుని ఇన్సాఫ్ సమితి, ప్రజా సంఘాలతో కలిసి మోలానా విగ్రహానికి నివాళులర్పించామన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ విద్యా రంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఖిలీఫా ఉద్యమం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పదేళ్ల జైలు శిక్షను అనుభవించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. అలాగే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యనందించేందుకు అనేక ప్రణాళికలను రూపొందించి అమలుచేసిన విద్యాధికుడు, సాహితీవేత్త అన్నారు. యువత మోలానాను ఆదర్శంగా తీసుకుని దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన మోలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాల్సి న బీజేపీ పాలకులు అందుకు భిన్నంగా ఆయన పేరుతో ఉన్న యూనివర్శిటీ పేరును మార్చడం, స్కాలర్ షిప్ లను రద్దు చేయడం దారుణ మన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రను పాంఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పాఠ్యాంశాలలో వాస్తు, చిలకజోశ్యం చేర్చిందన్నారు. భారతదేశ ప్రజలపై బలవంతంగా మనుధర్మ శాస్త్రాన్ని రుద్దేందుకు కృషి చేస్తున్నారని విమర్శించారు. యువత సమాజం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మోలానా ఆశయాలనుముందుకు తీసుకెళ్లాలన్నారు. బీఎస్పీ రాష్ట్ర నాయకులు, విగ్రహ కమిటీ ఛైర్మన్ నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ వేల సంఖ్యలో దేశంలో విద్యా సంస్థలను స్థాపించారన్నారు. అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేశారన్నారు. యూజీసీ గ్రాంట్ ను ప్రారంభించిన ఘనత మోలానాకే దక్కు తుంద న్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనడంతో పాటు కారాగార శిక్ష అనుభవించిన గొప్ప యోధు డు మోలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆనాటి పాలకులు భారతదేశ అత్యు న్నత పురస్కారం భారతరత్నతో మోలానాను సత్కరిం చా రన్నారు. ప్రస్తుత బీజేపీ పాలకులు విద్యా సంస్థలకు పెట్టిన పేరును తొలగించడం,ఉపకార వేతనాలను రద్దు చేయడం దారుణమన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సహా 6,500కోట్ల బకాయిలు పెట్టారు

## -ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్



**మంగళగిరి,నవంబర్ 11,ప్రభాతవార్త :** అన్ని వ్యవస్థల్ని నాశనం చేసినట్లే గత ప్రభుత్వం విద్యావ్యవస్థలను నాశనం చేసింది.రాత్రి ఆత్మలతో మాట్లాడటం,ఉదయాన్నే అడ్డగోలు నిర్ణయాలు అమలుచేశారని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.జాతీయ విద్యా దినోత్స వాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్స వం విజయవాడ ఎ1 ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. జీవో 117తీసుకొచ్చి స్కూల్స్ మూసేశారు.ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు.వెయ్యి స్కూల్స్ లో సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.మేము వచ్చిన తర్వాత టెస్ట్ పెడితే 90శాతం విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.వాళ్ళ భవిష్యత్తు తో గత ప్రభుత్వం ఆటలాడింది.టోఫిల్,ఐబి కూడా అలాంటి నిర్ణయాలే కనీస అవగాహన లేకుం డా ఎటువంటి ప్రిపే ఒషన్ లేకుండా నిర్ణయాలు అమలు చేశారు. విద్యా వ్యవస్థలో ఇతర శాఖల్లో తీసు కున్నట్లు నిర్ణ యాలు తీసుకోలేం, మనం తీసుకునే నిర్ణయం కొన్ని లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది,అందుకే నేను ఏ నిర్ణయం తీసుకున్నా అందరితో చర్చించి అది మనం అమలు చేయగలమా లేదా? విద్యార్థులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారా లేదా తెలుసుకొని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత ్వంలో పబ్లిసిటీ ఎకు ్కవని తక్కువ ఫీజు రీయింబర్స్ మెంట్ వివిధ బిల్లులకు సంబంధించి రూ.6,500కోట్లు బకాయిలు నా నెత్తిన పెట్టి పోయారని విమర్శించారు.గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన ఐదేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4లక్షల మంది విద్యారు ్థలు తగ్గిపోయారు.గత ప్రభుత్వం తీసుకన్న అన్ని నిర్ణయాలపై సమీక్ష చేస్తున్నాం వచే ్చ విద్యా సంవత్సరం నుండి విద్యావ్యవస్థను గాడిన పెడతామన్నారు. ఢిల్లీ మోడల్,కేరళ మోడల్ కాదు ఐదేళ్ళలో అందరూ ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుకునే విధంగా చేస్తానన్నారు.విలువలతో కూడిన విద్య అవసరం,మార్కులు ర్యాంకుల ఎంత ముఖ్యమో అంతకంటే ముఖ్యమైంది అన్నారు.

# ఎంతో బాధ్యతగా వైఎస్సార్సీ పాలన

## - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త** వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి 2019 లో అధికారంలోకి వచ్చిందని తమ ప్రభుత్వం హాయాంలో ఎంతో బాధ్యతగా పరిపాలించిందని ఆ పార్టీ నాయకులు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటికీ 3.01 లక్షల కోట్లు అప్పులు ఉండేవని 2022-23 లో 4.29 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ఆ సమయంలో కోవిడ్ ఉన్నప్పటికీ ఎంతో బాధ్యతగా పరిపాలన సాగిందని ఆయన తెలియజేసారు. టీడీపీ హాయాంలో ప్రజా రుణం 5.6 లక్షల కోట్లకు చేరుకుందని దీని వలన రాష్ట్ర జీఎస్‌డీపీ నిష్పత్తికి 2 శాతం పెంచుతుందని ఆయన తెలిపారు. పెద్ద బడ్జెట్ ఉన్నప్పటికీ చిన్న పరిశ్రమలు,తోపాటు వ్యవస్థాపకత ఉపాధిని కల్పించే రంగాలకు పరిమిత కేటాయింపులు చేసారని వీటి వలన నిరుద్యోగాన్ని ,ఆర్థిక వృద్ధిని అభివృద్ధి కుంటి పడుతుందని తెలిపారు. గ్రామ వాలంటీర్లు వార్డు వాలంటీర్లు , విలేజ్ సెక్రటేరియట్‌లు, వార్డు సెక్రటేరియట్స్ కమిషనరేట్‌ల కోసం మొత్తం కేటాయింపులు 4877 కోట్లు అయితే 2024-25 ప్రస్తుత బీఈ 3085 కోట్లుగా ఎందుకు ఉందని ఎందుకు తగ్గించవలసివచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇంధన శాఖ కింద విద్యుత్‌కు కేటాయింపులు రూ14.653 కోట్లు నుంచి తగ్గించారని ఆర్ఈ 2023-24 లో కేవలం రూ. 7,245 కోట్లు బీఈ 2024-25 లో వినియోగదారుల లోటును టీడీపీ ప్రభుత్వం తీరుస్తోందన్న నమ్మకం తనకుందని అన్నారు. ఏపీఈఆర్‌సీ ద్వారా వినియోగదారుల నుండి రూ 6,072.86 కోట్లు ఇంధనం , విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు ని రికవరీ చేస్తోందని విద్యుత్‌ను వివియోగించుకుంటున్న ప్రజలపై చంద్రబాబుకు కనీసం కనికారం లేదని ఆయన దుయ్యబట్టారు.

# నవంబర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సదస్సులు

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో పలాస, విశాఖపట్నం జోన్-2, రంపచోడవరం , జంగారెడ్డిగూడెం డివిజన్ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ లో సదస్సులు నిర్వహించ నున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) చైర్‌పర్సన్ , విశ్రాంతి జడ్జి బి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలాస డివిజన్ (ఇచ్ఛాపురం, సెక్షన్ , తేది నవంబర్ 13 తేదీల, విశాఖపట్నం జోన్-2, డివిజన్ (మల్కాపురం సబ్ డివిజన్ జోన్-2, డివిజన్ (మల్కాపురం సబ్ డివిజన్ తేదీ నవంబర్ 19న రంపచోడవరం డివిజన్ (అడ్డతీగల సెక్షన్ , తేదీ ఈనెల 28 జంగారెడ్డిగూడెం డివిజన్ (కొయ్యలగూడెం సబ్ డివిజన్ , తేదీ నవంబర్ 29వ తేదీ న కార్యాలయంల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నాం 1.30వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు హెచ్చు తగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం పేరుమార్పిడి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం ట్రాన్స్ ఫార్మర్ల , మార్పిడి, తదితర విద్యుత్ సంబందిత సమస్యలపై ఫిర్యాదులను చైర్ పర్సన్ సిజిఆర్‌ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చున్నారు. అదేవిధంగా విశాఖ సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ ఎఫ్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈసదస్సుల్లో చైర్‌పర్సన్ బి సత్యనారాయణ తో పాటు సీజీఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ మసలిలమణి, షేక్ బాబర్ పాల్గొంటారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్యమంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను జరిగిన ఘటనపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకుని పాఠశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం మంత్రి దామోదర నిమ్స్ ఆస్పత్రిలోని పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చికిత్స కోసం వచ్చిన రోగులను పరామర్శించారు. నిమ్స్ ఆసుపత్రిని బలోపేతం చేస్తున్నామనీ, పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కృషి చేస్తున్నామన్నారు. మంత్రి వెంట నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప, డా.సత్యనారాయణ,డా,గంగాధర్ ఉన్నారు.

## దేశాన్ని విడగొట్టేవారు కులగణనను వ్యతిరేకిస్తారు

### మీడియా సమావేశంలో ప్రొఫెసర్లు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశాన్ని విడగొట్టేవారు మాత్రమే కులగణనను వ్యతిరేకిస్తారని వాళ్లంతా దేశసమగ్రతను దెబ్బతీసే దేశద్రోహులని ప్రొఫెసర్లు మురళీమనోహర్, సింహాద్రి, విశ్వేశ్వరరావు, నరేంద్రబాబు, సమ్మయ్య సంయుక్తంగా విమర్శించారు. గాంధీభవన్‌లో ప్రొఫెసర్లు మాట్లాడుతూ 2025లో జనగణనతోపాటు కులగణన కేంద్రప్రభుత్వం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ మరుళీమనోహర్ మాట్లాడుతూ కులగణ విజయవంతం అయితే తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణనపై పీపుల్స్ కమిటీ, కాస్ట్ సెన్సెస్ ఆధ్వర్యంలో అనేక సమావేశాలు నిర్వహించామని కులగణన ఏవిధంగా జరగాలి అనే అంశం పై అనేకసార్లు చర్చించామని ఆయన తెలిపారు. బీజేపీ పది సంవత్సరాల నుండి అనేక వృత్తులపై జీవించేవారి జీవనోపాధులపై అధ్యయనం చేయడం లేదు ఇబిసి రిజర్వేషన్ ఏ గణాంకాల ఆధారంగా చట్టంగా రూపొందించారో మోదీ ప్రభుత్వం చెప్పలేదు అని ఆయన విమర్శించారు. తెలంగాణాలో జరుగుతున్న కులగణనను బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తుంది. ప్రజలు అందరూ స్వచ్ఛందంగా కులగణనకు సపోర్ట్ చేయాలి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కొన్ని కులాలకు మాత్రమే అందుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ బిజెపికి బలహీన వర్గాల ప్రజలు చదువుకొని అభివృద్ధి చెందాలని లేదని, ఇది 75 యేళ్ల కల అని దీనిని అడ్డుకోవద్దని ప్రజాస్వామ్యాన్ని ఇది బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. కులగణపై బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని విద్యాకమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు అన్నారు. కులగణన బిల్లును రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో పెట్టాలని ఆయన కోరారు.

## ఓయోరూమ్‌లో ప్రైవేటుబ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

### ప్రియురాలితో గొడవే కారణం



కె.ఓంకార్ (ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), నవంబరు 11, ప్రభాతవార్త :** ప్రియురాలితో కలిసి ఓయో రూమ్‌లో బస చేసిన ఒక ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగి ఆమెతో గొడవపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని బోర బండలో నివసించే కె.లక్ష్మణ్ కుమారుడు కె.ఓంకార్ (29) బేగంపేటలోని ఐడిఎఫ్‌సి బ్యాంక్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతనికి జనగామకు చెందిన ఒక యువతి (22) ఉప్పల్‌లో హాస్టల్‌లో ఉంటూ ఇండస్ ఇండ్ బ్యాంక్‌లో ఉద్యోగిగా పనిచేసే యువతితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి గత కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారని, తరుచూ కలిసే వారని తెలిపారు. ఇదే క్రమంలో గత ఆదివారం సాయంత్రం రామంతాపూర్ ప్రగతినగర్‌లోని ఓయో రూమ్ అద్దెకు తీసుకున్నారు. సోమవారం తెల్లవారుజామున ఇద్దరి మధ్య ఒక పెళ్లికి వెళ్లే విషయంపై గొడవ జరిగినట్లు పోలీసులు తెలిపారు. యువతి స్నేహితురాలి పెళ్లికి వెళుతానని చెప్పడంతో అతను నిరాకరించినట్లు తెలిపారు. దీంతో ఇద్దరు గొడవ పడినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. కాగా యువతి బాత్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో ఓంకార్ చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యయత్నం చేసినట్లు తెలిపారు. యువతి గమనించి వెంటనే ఓయో సిబ్బందికి సమాచారం అందించినట్లు తెలిపారు. వెంటనే అతనిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రేమికులిద్దరూ రాత్రి మద్యం సేవించినట్లు సమాచారం. గదిలో ఖాళీ మద్యం బాటిల్స్ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఓంకార్ పరిస్థితి విషయంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి: ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల రీయింబర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన కార్య క్రమాలు చేపడ తారని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య చెప్పారు. 16న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు కళాశాలలను బహిష్కరించి రాష్ట్ర సచివాలయం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్, ఆర్‌డిఓ, ఎంఆర్‌ఓ కారా ్యలయాలను ముట్టడిస్తారని ఆయన హెచ్చరించారు.
నసోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజుల బకాయిలు 4 వేల కోట్లు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు 5,500 నుంచి 20 వేలకు పెంచుతూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికి ఇంతవరకు స్కాలర్‌షిప్‌లకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. 11 నెలల్లో బడ్జెట్ రూపంలో, అప్పుల రూపంలో తెచ్చారు, ఏయే పద్దుల కింద ఎంత బడ్జెట్ ఖర్చు పెట్టారో ఆర్థిక శాఖాధికారులు శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# అన్నివర్గాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం



షాద్‌నగర్ సదర్‌లో జ్ఞాపికలు అందజేస్తున్న ఎంపి డి.కె.అరుణ

**పాలమూరు ఎంపి డి.కె.అరుణ**
**మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**యాదవ భవనానికి ఐదు లక్షలిస్తా: ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**
**షాద్‌నగర్‌లో ధూంధామ్‌గా సదర్ సందడి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11:** సమాజంలో అన్నివర్గాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పాలమూరు ఎంపి డి.కె.అరుణ అన్నారు. అదేవిధంగా సదర్ పండగను అధికారికంగా ప్రభుత్వం నిర్వ హించి మాటల్లో కాకుండా చేతల్లో చూపించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అలాగే షాద్‌నగర్‌లో యాదవ కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తే ఐదు లక్షల విరాళం ఇస్తానంటూ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రకటించారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా యాదవ సోదరులు పెద్దఎత్తున తరలివచ్చారు. అదే విధంగా సదర్ వేడుకల్లో సినీనటి కరాటే కళ్యాణి సందడి చేశారు. ఈ సందర్భంగా దున్న పోతులతో యాదవ సోదరులు ఆటలు ఆడించి రంజింపచేశారు. వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులు ఎంపి డి.కె.అరుణ, ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, స్థానిక నేతలు శ్యాంసుందర్‌రెడ్డి, విశాల, తదితరులు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సదర్ కమిటీ అధ్యక్షుడు నడికుడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సదర్ వేడుకలకు హాజరై యాదవులను ఉద్దేశించి ప్రసంగించారు.

**సదర్ వేడుకల్లో ఘర్షణ**

సదర్ వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. ఇద్దరు యువకుల మధ్యన జరిగిన వాగ్వివాదం ఘర్షణకు దారితీసింది. దీంతో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ సంఘటనతో కార్యక్రమం రసాభసగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులు వచ్చి వెళ్లిపోయిన అనంతరం వేదికపై యువకులు నృత్యాలు చేస్తూ ఉన్న సమయంలో ఈ ఘర్షణ జరి గింది. పోలీసుల జోక్యంతో సదర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. పోలీసులు లాఠీ ఝులిపించడంతో సదర్ వేడుక నిలిచి పోయింది. ఘర్షణలో కొంతమందికి స్వల్పగాయాలయ్యాయి.

# రేపు గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటితో ముఖాముఖి

### భారీ సంఖ్యలో భూసమస్యల పరిష్కారానికి ప్రజలు హాజరయ్యేఅవకాశం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** గాంధీ భవన్‌లో బుధవారం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన బోతున్నారని టిపిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11గంటల నుంచి ఇందిరాభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం మొదలవుతుంది. ప్రజలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ సూచనమేరకు ప్రతి బుధవారం, శుక్రవారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమంలో అత్యధికంగా భూసమస్యలపై మంత్రులకు విన్నపాలు ఇచ్చారు. రెవెన్యూ మంత్రి సాక్షాత్తు గాంధీభవన్‌కు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో వస్తుండటతో రాష్ట్రం నలు మూలల నుంచి పెద్ద ఎత్తున భూ వివాదాలకు సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఫిర్యాదు చేయడానికి వస్తారని కేంద్ర ఇంటిలిజెన్స్ సంస్థ కూడా అంచనా వేస్తున్నది. ధరణి సమస్యలు వంటివి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెప్పుకొంటే త్వరగా పరిష్కారం అవుతాయని భావించే తెలంగాణలోని మారుమూల గ్రామాల ప్రజలు రైతులు గాంధీభవన్‌కు వినతులతో క్యూగట్టే అవకాశం ఉంది.

# తెలంగాణ వారికే 'చిత్రపురి'లో ప్రాధాన్యత

**ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు 800 గజాల స్థలానికి యత్నం**
**రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, నవంబరు 11,ప్రభాతవార్త:** చిత్రపురిలో కొత్తగా నిర్మించే ప్లాట్లలో తెలంగాణ వారికే ప్రాధాన్యత ఇస్తామని చిత్రపరిశ్రమపై నాలుగైదు కుటుంబాల ఆధిపత్యం తొలగించేందుకు చిన్న సినిమా వారికి థియేటర్లు ఇప్పించే బాధ్యత తీసుకొంటానని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌గా రామకృష్ణగౌడ్ ఆరవసారి ఎన్నికైన సందర్భంగా ఆయన కార్యవర్గం ప్రమాణస్వీకారానికి సినిమాటోగ్రఫి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రపరిశ్ర కేవలం ఐదారుగురు పెద్దల గుప్పిట్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వాళ్ళు ఎన్నో గొప్పసినమాలు తీశారని "మాభూమి" నుంచి బలగం వరకు ఎన్నో గొప్ప చిత్రాలు తీశారని,హైదరాబాద్ కు చెందిన ఎంతో మంది బాలివుడ్‌లో దర్శకలుగా,సంగీతదర్శకలుగా పేరు తెచ్చుకొన్నారని ఆయన చరిత్రను మననం చేసుకున్నారు. రాష్ట్రంలో సిని పరిశ్రమ ఆ రంగంపై ఆధారపడే అందరికి జీవనోపాధులు కల్పించేలా బాగా వృద్ధి చెందాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పమని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. పెద్దపెద్ద సినిమా కుటుంబాలు మాత్రమే కాకుండా చిన్న సినిమాలను కూడా ప్రోత్సహించడానికి నేను నావంతు సహకారం ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు. చిన్నసినిమా వారు థియేటర్లు దొరకపోతే నావద్దకు వచ్చి చెబితే నేను వారికి థియేటర్లు ఇప్పించేలా సహకారం అందిస్తానని అన్నారు. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌కు 800 గజాల స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతానని ఆయన హామి ఇచ్చారు. రామకృష్ణగౌడ్ కూడా తెలంగాణ గడ్డను నమ్ముకొని వచ్చిన ప్రతి ఒక్కరికి జీవనోపాధులు న్యాయంగా అందడానికి తగిన సహకారం అందించారని ఇక ముందు కూడా అందిస్తారని మంత్రి అన్నారు. చిత్ర పరిశ్రమ నాలుగుకోట్ల తెలంగాణీయులదిగా అభివృద్ధి చెందేలా చూడాలని ఆయన తెలుగు చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలకు పిలుపునిచ్చారు.

# దేశాన్ని హిందూ, ముస్లింగా విడగొడుతోన్న బిజెపి

### మహారాష్ట్రలోని తెలుగువారి ఇలాకాలో ప్రచారం చేస్తా: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు



**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిజెపి దేశంలోని హిందూ ముస్లింగా భావోద్వేగాలతో విడగొట్టి అధికారంలో నిలబెట్టుకొంటున్నదని ముస్లింలు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని కోరుతున్నా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో విహెచ్ మాట్లాడుతూ కులగణనతో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పిస్తానని రాహుల్‌గాంధీ అంటుంటే మోడీ విభజన అంటున్నాడని ఎద్దేవా చేశారు. ఇబిసి రిజర్వేషన్ 10శాతం తీసుకువస్తే మేము అడ్డుకోలేదు అని ఆయన అన్నారు. మొన్నటివరకు మతాల పేరిట విడదీస్తే, ఇప్పుడు కులాల పేరిట చిచ్చు పెట్టారు అంతే కాదు కుటుంబాలలో కూడా బిజెపి చిచ్చు పెడుతూ రాజకీయాలు మోడీ చేస్తున్నాడు అని ఆరోపించారు. పదేళ్లలో మోడీ ఏం చేశాడో చెప్పకుండా, కాంగ్రెస్ ఏం చేయలేదు అంటూ ప్రచారం చేస్తున్నారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన వాళ్ళు కూడా కుల గణన సర్వే ను వ్యతిరేకిస్తున్నారు అని బిఆర్‌ఎస్‌ను కూడా ఆయన తప్పుపట్టారు. మీరు చేసిన సర్వే రిపోర్ట్ బయటపెట్టండి అని బిఆర్‌ఎస్‌ను నిలదీశారు. మోడీ దేశంలో పేదరికం నుంచి 25 కోట్ల మందిని పైకితీసుకువచ్చామని అంటున్నారు కదా ఆ వివరాలు బయటపెట్టండని ఆయన సవాల్ చేశారు. సృజనాచౌదరి, సిఎం రమేష్‌పై అవినీతి ఆరోపణలు ఉన్న బీజేపీలోకి ఎందుకు తీసుకున్నారని హనుమంతరావు మోడీని ప్రశ్నించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రెండు రోజులు పాల్గొంటానని విహెచ్ తెలిపారు. బిజెపి ప్రజాప్రతినిధులు, నేతలు ఎన్నికల సభలలో మాట్లాడుతూ మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ప్రజలకు ఏం చేసిందో చెప్పడం లేదు. తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక నుంచి ఎన్నికలకు డబ్బులు వస్తున్నాయని మోడీ అంటున్నారు. గాంధీ కుటుంబానిది రాజరిక పాలన అంటున్నారు. తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్న ప్రాంతాల్లో ప్రచారం చేస్తాను. ఇందిరాగాంధీ కుటుంబం మీద మోడీ కి ఎందుకంత కోపమో అర్థం అవడంలేదని ఆయన ఆవేదన చెందారు.

## కేంద్రియ విద్యాలయాలు భిన్నత్వంలో ఏకత్వానికి నిలువుటద్దం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



తిరుమలగిరి కేంద్రియ విద్యాసంఘటన్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి ఈటల తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 11, ప్రభాతవార్త:** భిన్నత్వంలో ఏకత్వానికి దేశ సంస్కృతికి ప్రతీకలుగా, మినీ భారత్‌గా కేంద్రియ విద్యాలయాలు కొనసాగుతున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ జయంతి ఉత్ ్సవాలను పురస్కరించుకొని సోమవారం సికిందరాబాద్ తిరుమలగిరి కేంద్రియ విద్యాలయంలో మూడు రోజుల పాటు జరగనున్న రాష్ట్రీయ ఏకత పర్వ్‌న్‌ను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వివిధ మాతృబాషల విద్యార్థులు చదువుకుం టారని కేంద్రియ విద్యాలయాలు కేవలం పాఠశాలలే కాదని జ్ఞానాన్ని ప్రసాదించే ఓ దేవాలయం, ఓ సంఘం లాంటిదని తెలిపారు. విలువలతో కూడిన విద్యను బోధించడంతో పాటు వారి ప్రతిభ అధారంగా విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో కేంద్రియ విద్యాలయాలు దేశంలో అత్యుత్తమైనవని కొనియాడారు. వచ్ ్చే పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలన్నారు.విద్యా ్యర్థులకు బోధనకు పరిమితం కాకుండా అన్నికోణాల్ ్లో మనో వికాసానికి దోహదం

## మాతృభాష రానివాడు మేధావి కాలేడు

### తెలుగు రాష్ట్రాల్లో అంతర్జాతీయ మహిళా వర్సిటీ ఏర్పాటు కావాలి: మహారాష్ట్ర పూర్వగవర్నర్ విద్యాసాగరరావు

### సుద్దాల అశోక్‌తేజకు 'సినారె-ఆళ్ల స్వర్ణకంకణ' ప్రదానం



డాక్టర్ సుద్దాల అశోక్‌తేజకు 'సినారె-ఆళ్ల స్వర్ణకంకణ' ప్రదానం చేసిన దృశ్యం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 11, ప్రభాతవార్త:** తెలుగు భాష అంతరించి పోకుండా ఉండడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతంలోనైనా అంతర్జాతీయ స్థాయిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహారాష్ట్ర పూర్వగవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా డిగ్రీలు తీసుకోవడానికి ఇక్కడికి రావడం మూలంగా వారిపై ఒక బాధ్యత, ప్రాంతంపై అభిమానం కలుగుతుందన్నారు. సోమవారం రాత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆళ్ల(అమెరికా) నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ గీత రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజకు 'సినారె-ఆళ్ళ స్వర్ణకంకణ' ప్రదాన మహోత్సవ సభ వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్‌రావు పాల్గొని పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. తెలుగు భాషకు సినారె వంటి వారితో పాటు నేడు సుద్దాల అశోక్‌తేజ తరం వారు పట్టం కడుతున్నారని అన్నారు. మాతృభాషరాని వాడు మేధావవి కాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు వీడిపోయినా భాష పరిరక్షణకు ఒకే మడికట్టులో కలవాలని అన్నారు. సుద్దాల అశోక్‌తేజకు అడవి తల్లి దీవెన ఉందని, కొమరంభీమ్ సినిమాలో ఆయన రాసిన పాట గొప్ప స్ఫూర్తినిస్తుందన్నారు. కె.వి.రమణాచారి మాట్లాడుతూ చెట్టుపై అశోక్‌తేజ రాసిన అమ్మనురా నన్ను అమ్ముకురా కొడుకువురా నన్ను కొట్టకురా ప్రబోధ గీతంతో మొలక నుంచి మొక్కగా ఎదిగి గీతకర్తగా మహావృక్షంగా జాతీయ అవార్డుస్థాయికి ఎదిగారన్నారు. ఆకలి అన్నం విలువ తెలిసిన మనస్సున్న కవి అశోక్‌తేజ అని అన్నారు. పురస్కారప్రదాత డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వికసించిన విర బూసిన పారిజాతం సినారె అని అన్నారు. 'నా రణం మరణం'పై ప్రకటించిన ధీరకవి అని అన్నారు. కార్యక్రమంలో ప్రఖ్యాత దర్శకులు బి.గోపాల్, కోదండరామిరెడ్డి, వంశీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ శివార్లలో గంజాయి రవాణా, విక్రయముఠా గుట్టురట్టు

### రూ.72.81 లక్షల సొత్తు స్వాధీనం

**హైదరాబాద్ (సరూర్‌నగర్), నవంబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని విఎన్ఆర్ ఎయిరోసిటీ ప్రాంతంలో కరుడు గట్టిన గంజాయి రవాణా విక్రయ ముఠాలో ముగ్గురు సభ్యులను బాలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు నిందితుల వద్ద నుండి మొత్తం రూ.72.81 లక్షల విలువ చేసే 9 కిలోల డ్రై గంజాయి, 170 గ్రాముల విలువైన ఓషియన్ గంజాయి (ఓజి గాంజా), రూ.2.04 లక్షల నగదుతో పాటు రెండు కార్లు, నాలుగు మోటార్ సైకిళ్లు, వెయింగ్ మిషన్, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేశారు. బాలాపూర్ పోలీసులు డ్రగ్స్ రాకెట్ ముఠా గుట్టు రట్టు చేసిన ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలను మహేశ్వరం జోన్ డిసిపి డి.సునీతారెడ్డి సోమవారం పహాడీషరీఫ్ పిఎస్‌లో మహేశ్వరం ఎసిపి పి.లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ ఎం.సుధాకర్, ఎస్ఐ ఎ.శ్రీకాంత్‌రెడ్డి, క్రైం పార్టీ పోలీసులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం బాలాపూర్ పోలీసులు విశ్వసనీయ సమాచారంతో ఆదివారం సాయంత్రం పిఎస్ పరిధిలోని విఎన్ఆర్ ఎయిరో సిటీ వద్ద గంజాయిని రవాణా చేస్తున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గజిలాపూర్ చైతన్య నగర్‌కు చెందిన రాజేంద్రనగర్ హ్యాపీ హోమ్ ్స కాలనీలో నివాసం ఉంటున్న కారు డ్రైవర్ బండారి సునీల్ అలియాస్ సులేమాన్ అలియాస్ చిన్న (30), నాంపల్లి దారు స్సలాం ఆగాపూరా చార్‌కందికి చెందిన లేబర్ పని చేసే మహ్మద్ అస్లాం (32), అదే ప్రాంతానికి చెంది మెహదీపట్నం నానల్ నగర్‌లో నివాసం ఉంటున్న వెడ్డింగ్ ఈవెంట్స్ వెయిటర్ పని చేసే మహ్మద్ అక్రం (30)లను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణలో ముగ్గురు నిందితుల నుండి పోలీసులు డ్రగ్స్, గంజాయికి సంబంధించిన విలువైన సమాచారాన్ని రాబట్టారు. పోలీసుల విచారణలో టోలిచౌకి సాలార్‌జంగ్ కాలనీకి చెందిన మహ్మద్ ఇద్రిస్ ఖలీం అలియాస్ ఫర్హాన్ తన కజిన్ సోదరుడైన మహ్మద్ అబ్బాస్‌తో కలిసి గంజాయి వ్యాపారం చేసే వాడని తేలింది. సేకరించిన ఓషియన్ గంజాయిని 3, 5 గ్రాముల ప్యాకె ట్లుగా, డ్రై గంజాయిని 100 గ్రాముల ప్యాకెట్లుగా తయారుచేసి బంజారా హిల్స్, జూబ్లీహిల్ ్స, ఫిల్మ్‌నగర్, మియాపూర్, ఉప్పల్, బాలాపూర్, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో విక్ర యించే వాడని పోలీసుల విచారణలో నిరా ్ధరణ అయింది. ముగ్గురు నింది తులు గంజాయి రవాణా చేసే వారని పోలీసులు నిర్ధారించారు. నిందితు లను సోమవారం రిమాండ్ చేశారు.

12-11pg10.qxd:12-11pg10.qxd 01/01/01 8:33 AM Page 1



### మహిళల హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో..

# భారత్ గెలుపు

## 4-0తో మలేషియా ఓటమి



**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 ప్రచారాన్ని భారత మహిళల జాతీయ హాకీ జట్టు విజయంతో ప్రారంభించింది. బీహార్‌లోని రాజ్‌గిర్ స్పోర్ట్స్ స్టేడియంలో సోమవారం సాయంత్రం ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో మలేషియా జట్టును 4-0తో భారత జట్టు ఓడించింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన భారత్ ఈ ఏడాది హాకీ ప్రొ లీగ్‌లో 16 మ్యాచ్‌ల్లో 13 ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బరిలో దిగిన కెప్టెన్ సలీమా టెటె నేతృత్వంలోని బృందం తొలి విజయాన్ని నమోదు చేసింది. భారత్ మహిళల హాకీ జట్టు సోమవారం టైటిల్ డిఫెన్స్‌ను ప్రారంభించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌లు 6వ నిముషంలో సంగీతా కుమారి భారత్‌కు అతి సమీపం నుండి ఒక గోల్ ద్వారా మంచి విజయం అందించారు. మ్యాచ్ మొదటి అర్ధ భాగం అంతా భారత్ పైనే గురి ఉండగా, వారి ధృఢమైన డిఫెన్స్‌తో మలేషియాను గోల్ చేయకుండా దూరంగా ఉంచగలిగింది. విమెన్ ఇన్ బ్లూ మొదటి అర్ధ భాగంలో అనేక పెనాల్టీ కార్నర్‌లను పొందింది. అంతేకాకుండా ప్రత్యర్థి యొక్క పెనాల్టీ ప్రాంతంలోనే ఎక్కు సమయం గడిపేలా చేసింది. సెకండాఫ్‌లో గోల్స్ కోసం మలేషియా, భారత్ జట్లు తీవ్రంగా ప్రయత్నించడంతో ఆతిథ్య జట్టు మళ్లీ స్కోరు బోర్డుకు మరో 2 గోల్స్ జోడించగలిగింది. దీపిక, ఉదిత పెనాల్టీ కార్నర్‌లో ఈ గోల్స్ చేసి భారత్ ఆధిక్యాన్ని పెంచారు. ప్రీతి దూబే 2-0తో ఒక పిసి గోల్‌లోకి పంపగా, మరొక పెనాల్టీ కార్నర్ నుండి గోల్స్ చేయడంతో భారత్ ఆధిక్యతం 3-0కు చేరింది. ఇక సంగీత కుమారి ద్వారా ఒక గోల్‌ను సాధించడంతో భారత్ 4-0తో తొలి విజయం సాధించింది.



# వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## టి20 సిరీస్‌లో 2-0తో ఆధిక్యం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన టీ20 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో రోజు ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. బ్రిడ్జిటౌన్ వేదికగా జరిగిన 2వ రోజు మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లీస్ జట్టు గెలుపొందింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు సాధించింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, షెఫార్డ్ 22 పరుగులతో రాణించాడు. ఇంగ్లర్ బౌలర్లలో లివింగ్ స్టోన్ 2 వికెట్లు మౌస్లీ 2 వికెట్లు, మహ్మద్ 2 వికెట్లు సాధించారు. వీరితో పాటు, అర్చర్, రషీద్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 159 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ 14.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. 45 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 83 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అతడితో పాటు, విల్ జాక్స్ 38 పరుగులు చేసి రాణించాడు. విండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్ ఒక వికెట్ సాధించాడు. ఇక ఇరు జట్ల మధ్య మూడో టీ20 ఈ నెల 14వ సెయింట్ లూసియా వేదికగా జరగనుంది.

# పాక్ రాకుంటే ఇండియాతో ఆడం

### చాంపియన్ ట్రోఫీపై బెదరించిన పాకిస్థాన్

### రెండు దేశాల మధ్య సమస్య మరింత జటిలం



**ఢిల్లీ:**పాకిస్థాన్ ఆతిథ్యంగానిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ-2025 వివాదం ముదురుతోంది. హైబ్రీడ్ పద్ధతిన టీమిండియా మ్యాచ్‌లు నిర్వహించేందుకు సిద్ధపడిన పాకిస్థాన్ తాజాగా అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని, అందుకు తాము సిద్ధంగా లేమని తేల్చేసింది. అంతే కాకుండా చాంపియన్స్ ట్రోఫీకి పాక్‌కు రాకుంటే ఇకపై టీమిండియాతో ఏ మ్యాచ్‌లూ ఆడేది లేదని బెదిరింపులకు దిగింది. దీంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు మరింత జఠిలంగా తయారవుతున్నాయి. గత కొన్నేళ్లుగా రెండు జట్లూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఈవెంట్లలో మాత్రమే ఆడుతున్నాయి. ఇప్పుడు ఈ పరిస్థితి కూడా రాబోయే కాలంలో మారుతున్నట్లు కన్పిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఏర్పడి వివాదం ఇప్పుడు ప్రతిష్టంభనకు చేరుకుంది. దీనికి సంబంధించిన పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ ఈవెంట్లలో కూడా రెండు జట్ల మధ్య పోటీ ఉండదు. ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం టీమిండియాను పాక్‌కు పంపేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిరాకరించిన నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా మొండి వైఖరి అవలంబిస్తోంది. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది. అయితే అందులో టీమిండియా పాల్గొన డంపై మొదటి నుండి సందేహం ఉంది. రెండు దేశాల మధ్య సరి హద్దువివాదం నెలకొన్నిఉద్రిక్త పరిస్థి తులు చోటు చేసుకున్న నేపథ్యంలో భారత్ జట్టు గత 17 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. పాకిస్థాన్‌లో భద్రతా కారణాల దృష్ట్యా చాంవియన్స్ ట్రోఫీకి టీమిండియాను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించిన నేపథ్యంలో అదే విషయాన్ని బిసిసిఐ ఇటీవల మెయిల్ ద్వారా ఐసీసీకి తెలియచేసింది. భారత్ క్రికెట్ బోర్డు నిర్ణయంపై ఐసీసీ నుండి తమకు సమాచారం అందిందని పీసీబీ ఈ నెల 10వ తేదీన తెలిపింది. ఛాంపియన్స్ ట్రోఫీ పై భారత్ తెలియచేసిన స్పందనను పాకిస్థాన్ ప్రభుత్వానికి ఈ మెయిల్ పంపామని, తమ ప్రభుత్వం నుండి దానిపై సలహా కోరామని పాక్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇంతకు మించి పాక్ బోర్డు ఏమీ చెప్పలేదు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పాక్ జర్నలిస్ట్ లఖానీ ఎక్స్ వేదికగా భారత్ జట్టును పాకిస్తాన్‌కు పంపేంత వరకూ రాబోయే ఏ టోర్నమెంట్‌లోనూ టీమిండయాకు ప్రాతినిధ్యం వహించని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ టోర్నీలోని నాకౌట్ మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడితే, ఆ మ్యాచ్‌ను కూడా పాక్ జట్టు ఆడేందుకు నిరాకరిస్తుందని తెలుస్తోంది. దీంతో ఛాంపియన్స్ టోఫ్రీ వివాదం మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.

# చెస్ టోర్నమెంట్‌లో అర్జున్ తొలి ఓటమి

## 2 నుండి 4కు పడిపోయిన ప్రపంచ ర్యాంక్

**ఢిల్లీ:** చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ నంబర్‌వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్‌కు తొలి ఓటమి ఎదురైంది. చైన్నైలో జరుగుతన్న ఈ టోర్నీలో ఆరో రౌండ్ గేమ్‌లో అర్జున్ 48 ఎత్తుల్లో భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం చేతిలో అనూహ్యంగా ఓడిపోయాడు. అరవింద్ చేతిలో ఓటమితో అర్జున్ లైవ్ ర్యాంకింగ్స్‌లో 2801.8 పాయింట్లతో ప్రపంచ రెండో ర్యాంక్ నుండి నాలుగో ర్యాంక్‌కు పడిపోవడం గమనార్హం. ఇరాన్‌కు చెందిన అమీన్-పర్హామ్ మధ్య గేమ్ 37 ఎత్తుల్లో ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి వాచిర్ లాగ్రెవ్-సెర్బియాకు చెందిన అలెక్సీ సరానా మధ్య గేమ్ 31 ఎత్తుల్లోను, అమెరికాకు చెందిన అరోనియన్-భారత్‌కు చెందిన విదిత్ మధ్య గేమ్ 64 ఎత్తుల్లోనూ డ్రాగా ముగిశాయి. ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య ఏడు రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత అర్జున్, అరోనియన్ 4 పాయింట్లతో సంయుక్తంగా అగ్ర స్థానంలో ఉన్నారు. అరవింద్, అమీన్ 3.5 పాయింట్లతో సంయుక్తంగా 2వ స్థానంలో నిలిచారు.

# బ్యాడ్మింటన్‌లో రుత్విక-రోహన్ జోడీకి టైటిల్



**హైదరాబాద్:** ఎన్ఎండిసి ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత్ జట్టు టైటిల్ సాధించింది. ఈ విభాగంలో భారత్ జట్టు మాజీ సభ్యురాలు, తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-మరో భారత్ ఆటగాడు రోహన్ కపూర్ ద్వయం ఈ టైటిల్‌ను దక్కించుకుంది. గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో ముగిసిన ఈ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు దక్కడం విశేషం. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-17, 21-19తో హరిహరన్-తనీషా క్రాస్టో జోడీని ఓడించింది. మహిళల సింగిల్స్ టైటిల్ ఇషారాణి బారువాకు లభించింది. ఫైనల్లో ఇషారాణి 21-15, 9-21, 21-17తో రక్షిత శ్రీపై గెలిచింది. పురుషుల సింగిల్స్ విభాగంలో తెలంగాణ ప్లేయర్ కాటం తరుణ్‌రెడ్డి రన్నరప్‌గా నిలిచాడు. ఫైనల్లో తరుణ్ 11-21, 14-21తో భారత్‌కే చెందిన రిత్విక్ సంజీవి చేతిలో ఓడిపోయాడు. కాగా పురుషుల డబుల్స్ ఫైనల్లో పంజాల విష్ణువర్ధన్‌గౌడ్-ఎంఆర్ అర్జున్ జోడీ 19-21, 17-21తో పృథ్వీ కృష్ణమూర్తి-సాయిప్రతీక్ జంట చేతిఓ ఓటమి పాలైంది. మహిళల డబుల్స్ ఫైనల్లో ప్రియా కొంజెంగ్‌బమ్-శ్రుతి మిశ్రా ద్వయం 21-18,21-13తో ఆరతి సారా సునీల్-వర్షిణి జోడీపై గెలిచింది.

# ఇపిఎఫ్ఓ వేతన పరిమితి పెంపు!




**న్యూఢిల్లీ, నవంబరు 11:** వేతన జీవులకు కేంద్రం త్వరలోనే గుడ్‌న్యూస్ చెప్పే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కింద ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతన పరిమితిని పెంచాలని కేంద్రం భావిస్తోంది. త్వరలోనే నిర్ణయం తీసుకోవలసిన సమాచారం. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితి రూ.15 వేలు ఉండగా, దాన్ని రూ.21 వేలకు పెంచుతున్నారు. ఇక, దీనితోపాటుఈపీఎఫ్‌లో ఉద్యోగుల సంఖ్యను బట్టి కంపెనీల నమోదు తప్పనిసరిగా ఉంటుంది. ఇప్పుడు ఆ ఉద్యోగుల సంఖ్యపై పరిమితిని కూడా తగ్గించింది. ప్రస్తుతం 20 అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు తప్పనిసరిగా ఈపీఎఫ్ఈలో చేరాల్సి ఉండగా, ఈ సంఖ్యను 1015కు తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాద నను చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. వేతన పరిమితిని పెంచడం వల్ల ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగంపైనా ఆ భారం పడుతుంది. దీనివల్ల ఉద్యోగులకు మాత్రం మేలు జరుగుతుంది. ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ.6,500గా ఉన్న రూ.15వేలకు పెంచారు. వేతన పరిమితిని పెంచితే దానివల్ల ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాకు జమ అయ్యే మొత్తం ఆ మేరకు పెరుగుతుంది. సాధారణంగా ఉద్యోగివాటాగా వేతనంపై 12శాతం, యజమాని వాటా 12శాతం చెల్లిస్తారు. ఉద్యోగి వాటా పూర్తిగా ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. యజమాని వాటా నుంచి 8.33శాతం పింఛను పథకంలో మిగిలిన మొత్తం ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. గరిష్ఠ వేతన పరిమితిని పెంచితే ఆ మేరకు ఉద్యోగి, యజమాని చెల్లించాల్సి న వాటా పెరుగుతుంది. దీనివల్ల ఈపీఎఫ్, ఈపీఎస్ ఖాతాలో జమయ్యే మొత్తం పెరుగుతుంది. దీనితో రిటైర్మెంట్ సమయానికి ఉద్యోగి తన భవిష్యనిధి నిల్వలను పెంచుకోవడానికి వీలు పడుతుంది.

# సౌత్ ఇండియన్ బ్యాంకుపై ఆర్‌బిఐ రూ.59.20 లక్షల ఫైన్

**ముంబై, నవంబరు 11:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకుల నియంత్రణ, బ్యాంకుల్లో ఏవైనా అక్రమాలు జరిగినా వాటిపై చర్యలు తీసుకుంటూనే ఉంటుంది. చాలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంటున్నట్లు ఎప్పటికప్పుడు వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో పెద్ద బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టి లక్షల రూపాయల జరిమానా విధించింది. సౌత్ ఇండియన్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ రూ.59.20 లక్షల జరిమానా భారతీయ రిజర్వ్ బ్యాంక్ బ్యాంకుల్లో డిపాజిట్లు, కస్టమర్ సేవలపై వడ్డీ రేట్లు కొన్ని సూచనలను పాటించడంలో తప్పులు చేసినందుకు సౌత్ ఇండి




యన్ బ్యాంక్‌పై రూ.59.20 లక్షల జరిమానా విధించింది. ఈ మేరకు బ్యాంకు సమాచారం ఇచ్చింది. మార్చి 31, 2023 వరకు బ్యాంక్ ఆర్థిక స్థితికి సంబంధించి, బ్యాంక్ ఆడిట్ విలువ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పరీక్షను నిర్వహించింది. ఆర్బీఐ సూచనలను పాటించకపోవడం, సంబంధిత కరస్పాండెన్స్ ఆధారంగా సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌కి నోటీసు జారీ చేసింది. నోటీసుకు బ్యాంక్ ప్రతిస్పందనను, వ్యక్తిగత విచారణ సందర్భంగా చేసిన మౌఖిక ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఆర్‌బిఐ బ్యాంక్‌పై చేసిన ఆరోపణలు నిజమని గుర్తించి, ద్రవ్య పెనాల్టీ విధించాలని కోరింది. కొంత మంది కస్టమర్లకు ఎస్ఎంఎస్ లేదా ఇ-మెయిల్ లేదా లేఖ ద్వారా తెలియజేయకుండా కనీస బ్యాలెన్స్/సగటు మినిమమ్ బ్యాలెన్స్ మొత్తాన్ని నిర్వహించనందుకు సౌత్ ఇండియన్ బ్యాంక్ జరిమానాలు, ఛార్జీలు విధించిందని ఆర్బీఐ తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆర్బీఐ బ్యాంకుపై ఈ చర్య తీసుకుంది. చట్టబద్ధమైన, నియంత్రణ సమ్మతి లోపాలపై ఈ పెనాల్టీ ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. బ్యాంక్ తన కస్టమర్లతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రభావితం చేయడం దీని ఉద్దేశ్యం కాదు.

# ఫండ్స్‌లో 7 కొత్త పథకాలు




**ముంబై, నవంబరు 11:** కొత్తగా 7 మ్యూచువల్ ఫండ్ పథకాలు లాంచ్ అవుతున్నాయి. అందులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది టాటా ఇండియా ఇన్నోవేషన్ ఫండ్. ఆ తర్వాత సామ్కో అర్బిట్రేజ్ ఫండ్, యూటీఐ నిఫ్టీ ఆల్ఫాలో వొలాటిలిటీ 30 ఇండెక్స్ ఫండ్, యూటీఐ నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ఓపెన్ అయింది. నిప్పాన్ ఇండియా నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్, నిప్పాన్ ఇండియా నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఫండ్, ఆదిత్య బిర్లా ఎస్ఎల్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈ వారం లోనే మొదలు కానుంది. టాటా ఇన్నోవేషన్ ఫండ్.. టాటా ఇండియా ఇన్నోవేషన్ ఫండ్ అనేది ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ ఇన్నోవేషన్ థీమ్ స్కీమ్. ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత డిసెంబర్ 5వ తేదీ నుంచి రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి వస్తుంది. సామ్కో ఆర్బిట్రేజ్ ఫండ్ అనేది ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఆర్బిట్రేజ్ ఆపర్చ్యూనిటీస్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 20 వరకు అందుబాటులో ఉంటుంది. ఇక యూటీఐ నిఫ్టీ ఆల్ఫా లో వొలాటిలిటీ 30 ఇండెక్స్ ఫండ్ అనేది సైతం ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25 వరకు అందుబాటులో ఉంటుంది. ఇక యూటీఐ నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25 వరకు ఉంటుంది. నిప్పాన్ ఇండియా నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్ ఒక ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ కొత్త స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 14న మొదలై నవంబర్ 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.1000, సిప్ అయితే రూ.100గా నిర్ణయించారు. ఇక నిప్పాన్‌ఇండియా నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఫండ్ ఒక ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 14న మొదలై నవంబర్ 28తో ముగుస్తుంది.


# ఎక్కడి సూచీలు అక్కడే..




**ముంబై, నవంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఇంట్రాడేలో రాణించిన సూచీలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ 80 వేలు, నిఫ్టీ 24,150 దిగువన ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 79,298.46 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,486.32) నష్టాల్లో సూచి ఇంట్రాడే కనిష్టాల నుంచి దాదాపు 900 పాయింట్లు పైకెగసిన సెన్సెక్స్, 80,102.14 వద్ద గరిష్మాన్ని తాకింది. చివరికి 9.83 పాయింట్ల లాభంతో 79,496.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 6.90 పాయింట్ల నష్టంతో 24,141.30 వద్ద స్థిరపడింది. దాలరుతో రూపాయి మారకం విలువ రూ.84.39 సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్ డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2678 డాలర్ల వద్ద కొనసాగింది.

# ఐపిఒకు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్

**ముంబై, నవంబరు 11:** స్టాక్ మార్కెట్లలో ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్‌కు (ఐపిఒ) మంచి డిమాండ్ ఉంటుంది. చాలా మంది ఇన్వెస్టర్లు.. ఐపీఓల్లో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత ఆసక్తి చూపిస్తుంటారు. వీటిల్లో లిస్టింగ్ గెయిన్స్ ఎక్కువగా ఉంటాయని చెప్పొచ్చు. గ్రే మార్కెట్లో ముందుగానే ప్రీమియం ఎంత రావొచ్చనేది ఒక అంచనాకు రావొచ్చు. అయితే ఇండియన్ మార్కెట్లో గతేడాది అక్టోబర్ నుంచి సరిగ్గా ఏడాది ఐపీఓలు మంచి లాభాల్ని అందించాయి. కొద్ది రోజులుగా ఒడుదొడుకుల నడుమ మాత్రం అంతగా రాణించట్లేదు. అయితే.. అతిపెద్ద ఐపీఓలకు మాత్రం డిమాండ్ ఎప్పటికీ ఉంటుంది. ఇక పలు అంతర్జాతీయ కంపెనీలు.. భారత్‌లో తమ సబ్సిడరీల్ని ప్రారంభించి ఇక్కడ స్టాక్ మార్కెట్లో లిస్టయినవి చాలానే ఉన్నాయి. వీటిల్లో జపాన్‌కు చెందిన మారుతీ సుజుకీ, బ్రిటన్ నుంచి హిందుస్థాన్ యూనీలివర్, స్విట్జర్లాండ్ నుంచి నెస్లే వంటివి ఇప్పటికే భారత్‌లో పేరుప్రఖ్యాతులు సంపాదించి స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. ఇక కొద్దిరోజుల కిందట దక్షిణకొరియా నుంచిహ్యుందాయ్ మోటార్ కూడా ఐపీఓగా వచ్చింది. ఇక భారత మార్కెట్లో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద ఐపీఓ. దాదాపు రూ.1.60 లక్షల కోట్ల విలువైన ఈ కంపెనీ ఐపీఓ ద్వారా రూ. 27 వేల కోట్లకుపైగా సమీకరించింది.ఇప్పుడు ఐపీఓ ఇన్వెస్టర్లకు మరో జోష్ ఇచ్చే ప్రకటన వచ్చింది. అదే దక్షిణ కొరియా నుంచి మరో కంపెనీ భారత స్టాక్ మార్కెట్లో లిస్టయ్యేందుకు సన్నాహాలు చేస్తోంది. అదే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్. దీనికి కూడా భారత్‌లో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అనుబంధ సంస్థ ఉంది. ఇది ఐపీఐ కోసం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది.




ఐపీఓ కోసం విలువ లెక్కగట్టేందుకు ప్రముఖ బ్యాంకర్లను నియమించుకుంటోంది. తాజాగా భారత్‌లో యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్‌ను నియమించుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ బ్యాంక్ ఆఫ్ అమెరికా కార్పొరేషన్, సిటీగ్రూప్, జేపీ మోర్గాన్ ఛేజ్ అండ్ కో, మోర్గాన్‌స్టాన్లీ వంటి వాటిని కూడా నియమించుకుంది. ఇక వచ్చేయేడాది ఆరంభంలోనే ఈ ఐపీఓ గ్రాండ్ ఎంట్రీ ఉండొచ్చని తెలిపింది. ఐపీఓలో షేర్లవిక్రయం ద్వారా 1-1.5 బిలియన్ డాలర్ల వరకు నిధుల్ని సమీకరించాలని చూస్తోంది. భారత కరెన్సీలో గరిష్టంగా 12 వేల కోట్ల రూపాయలకుపైనే ఉంటుంది.

# వాణిజ్యం

## మారుతి డిజైర్ విడుదల

**ముంబై, నవంబరు 11:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ సరికొత్త డిజైర్ 2024ను (మారుతి సుజుకి డిజైర్) లాంచ్ చేసింది. డిజైన్‌తో పాటు ఫీచర్లు, ఇంజిన్‌లోనూ పలు మార్పులతో నాలుగోతరం డిజైర్‌ను తీసుకొచ్చింది. దీని ధర రూ.6.79 లక్షల నుంచి జరిగింది. ఇటీవలే గ్లోబల్ ఎన్క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ కూడా పొందింది. ఈ రేటింగ్ అందుకున్నతొలి మారుతీ కారు కూడా ఇదే కావడం లేదు. ఇప్పటికే ఈ కారుకు సంబంధించిన బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఇంతకీ కొత్త డిజైర్ విశేషాలు చూసేద్దామా. కొత్త డిజైర్లో స్లీక్ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంపులను ఇచ్చారు. డీఆర్ఎల్, టర్న్ ఇండికేటర్ల ఇంటిగ్రేషన్‌తో వస్తున్నాయి. ఫాగ్ లైన్‌ను కూడా సరికొత్త డిజైన్‌లో తీసుకొచ్చారు. డైమండ్ కట్ అలాయ్ వీల్స్, వై ఆకారంలో ఎస్ఈడీతో కూడిన టెయిల్ ల్యాంపును ఆధునిక లుక్‌లో తీసుకొచ్చారు. ఇక ఇంటీరియర్‌పరంగా చూసుకుంటే. 9 ఇన్ఫోటైన్మెంట్



స్క్రీన్ ఇచ్చారు. ఇది ఆపిల్ కార్లీ, ఆండ్రాయిడ్ ఆటోకు సపోర్ట్ చేస్తుంది. ఆర్కామిస్ సౌండ్ సిస్టమ్, ఆటో ఫోల్డింగ్ ఒఆర్‌విఎంలు ఇందులో ఉన్నాయి. క్రూయిజ్ కంట్రోల్, రియర్‌డీఫాగర్, టైప్‌సి చార్జింగ్ పోర్ట్స్ ఇచ్చారు. ఫ్యాక్ట్ ఫిటెడ్ సన్రూఫ్, క్రూయిజ్ కంట్రోల్, రియర్ ఏసీ వెంట్స్ వంటి ఫీచర్లను తొలిసారిగా డిజైర్‌లో అందించారు. హాయ్ ఎండ్ మోడల్‌లో 360 డిగ్రీ కెమెరా కూడా ఇచ్చాం. ఇక కొత్త డిజైర్ ఇంజిన్ విష యానికొస్తే.. ఇందులో మారుతీ జెడ్ సిరీస్ 1.2 లీటర్ త్రీ సిలిండర్ ఇంజిన్ పెట్రోల్ ఇచ్చారు. ఆ మధ్య విడుదల చేసిన స్విఫ్ట్‌లోనూ ఇదేఇంజిన్‌ని అమర్చారు. పెట్రోల్, సీఎన్ ఆప్షన్లతో వస్తున్న కొత్త డిజైర్.. 5 స్పీడ్ మాన్యువల్ లేదా 5 స్పీడ్ ఏంటి గేర్బాక్స్ ఆప్షన్లతో వస్తోంది. ఇక మైలేజీ విషయానికొస్తే మాన్యువల్ వేరియంట్‌లో లీటరు 24.79 కి.. ఏఎంటీ వేరియంట్ లీటరో 25.71 కి మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఆరు ఎయిర్ బ్యాగులు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్‌అసిస్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, త్రీ పాయింట్ సీట్ బెల్ట్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. హోండాఅమేజ్, హ్యుందాయ్‌ఆరా, టాటాటిగోర్ వంటి కార్లకు కొత్త డిజైర్ గట్టి పోటీనిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14